ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
ADVERTISING HERE
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com
సుఫల అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
ఆదివారం 8 డిసెంబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా
పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 251 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ
CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## వరంగల్ మిర్చికి అరుదైన ఘనత..



# నడ్డా.. అడ్డగోలు మాటలొద్దు

**నడ్డా.. అడ్డగోలు మాటలొద్దు**
**కేసీఆర్ తరహాలో మీరూ నోరు జారొద్దు**
**బీజేపీ అధ్యక్షుడికి సీఎం రేవంత్ హితవు బీజేపీ రాష్ట్రాల్లో ఏడాదిలో 55,413 ఉద్యోగాలిస్తే ఢిల్లీలో క్షమాపణ చెబుతా**
**ప్రధాని మోదీకి ఇదే నా సవాల్**
**బీఆర్ఎస్, కేసీఆర్‌ని నకలు కొడుతున్న ఈటల, కిషన్‌రెడ్డి**
**దొంగల సోపతితో దొంగల బండి ఎక్కొద్దు**
**కేసీఆర్.. అధికారం ఉంటే ఉప్పొంగడం లేకుంటే కుంగిపోవడం తగదు**
**మేం మీలా కాదు.. విపక్షంగా పోరాడాం**
**దుష్ప్రచారాన్ని కార్యకర్తలు తిప్పికొట్టాలి**
**నల్లగొండ బహిరంగ సభలో సీఎం రేవంత్**
**మూసీని ప్రక్షాళన చేయకపోతే నల్లగొండలో ఎవరూ బతకరని వ్యాఖ్య**



నల్లగొండ, డిసెంబరు 7 (అక్షరం న్యూస్):
"అడ్డగోలుగా మాట్లాడొద్దు నడ్డా.." అంటూ సీఎం రేవంత్‌రెడ్డి బీజేపీ జాతీయ అధ్యక్షుడిని హెచ్చరించారు. కేసీఆర్ తరహాలో మాట్లాడొద్దంటూ హితవు పలికారు. "నడ్డా తెలంగాణ గడ్డ మీద అడ్డగోలుగా మాట్లాడవద్దు. ఆయనన్నే కాదు.. ప్రధాని మోదీనీ సవాల్ చేస్తున్నా. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యంలో ఏడాదిలో 55,143 ఉద్యోగాలు ఇచ్చాం. మీ పార్టీ 23 ఏళ్లుగా అధికారంలో ఉన్న, మీరే స్వయంగా 13 ఏళ్ల పాటు సీఎంగా ఉన్న గుజరాత్‌లో ఇలా ఇచ్చారా? మీ పార్టీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడైనా ఒక్క ఏడాదిలో ఇన్ని ఉద్యోగాలిచ్చినట్లు నిరూపించగలరా? అలా నిరూపిస్తే, నేను ఢిల్లీ నడిబొడ్డున నిలబడి మీకు క్షమాపణ చెబుతా" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రధానికి సవాల్ చేశారు. శనివారం నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లిలో బ్రాహ్మణవెల్లంల-ఉదయసముద్రం ఎత్తిపోతల పథకాన్ని, దామరచర్ల మండలం వీర్లపాలెంలో నిర్మితమవుతున్న యాదాద్రి థర్మల్ పవర్‌స్టేషన్ యూనిట్-2లో విద్యుత్తు ఉత్పత్తిని రేవంత్ ప్రారంభించారు. నల్లగొండలో వైద్య కళాశాల భవనాన్ని ప్రారంభించారు. అనంతరం నల్లగొండలో రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన భారీ బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. బీజేపీ నేతలు కిషన్‌రెడ్డి, ఈటల.. కేసీఆర్, బీఆర్ఎస్‌ని నకలు కొడుతున్నారని ఎద్దేవా చేశారు. "ఈటల, కిషన్‌రెడ్డీ.. మీరు మారండి. దొంగల సోపతి పట్టి దొంగల బండి ఎక్కకండి.. మీకున్న గౌరవం పోగొట్టుకోకండి" అని రేవంత్ పేర్కొన్నారు.

# తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణకు రండి

**మాజీ సీఎం కేసీఆర్‌కు ఆహ్వాన పత్రిక అందజేసిన పొన్నం**
**ఎర్రవెల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్లి పిలుపు.. గంటపాటు అక్కడే**

హైదరాబాద్, డిసెంబరు 7:
తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమం కోసం బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావుకు రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానం పలికింది. సోమవారం జరిగే విగ్రహావిష్కరణ కార్యక్రమానికి విచ్చేయాలంటూ కేసీఆర్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆహ్వానించారు. ఇందుకు ఆయన శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫాంహౌసకు వచ్చారు. ఈ సందర్భంగా కేసీఆర్‌ను కలిసి పుష్పగుచ్ఛం



## మున్సిపాలిటీల్లో 51గ్రామ పంచాయతీలు

# విలీనం

, హైదరాబాద్, డిసెంబర్ 7
తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజ్‌గిరి, సంగారెడ్డి జిల్లాల్లోని 51 గ్రామ పంచాయతీలను సమీప మున్సిపాలిటీల్లో విలీనమయ్యాయి. ఈ మేరకు ప్రభుత్వం గెజిట్‌ను విడుదల చేసింది. గ్రామ పంచాయతీల విలీనాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను హైకోర్టు కొట్టివేసింది. హైకోర్టు తీర్పుతో పంచాయతీల

మిగతా 2లో..




## చెరువులోకి దూసుకెళ్లిన కారు..

# ఐదుగురి మృతి




యాదాద్రి హైదరాబాద్, డిసెంబర్ 7
తెలంగాణలోని యాదాద్రి భువనగిరి జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. భూదాన్ పోచంపల్లి మండలం జలాల్‌పూర్ వద్ద కారు అదుపుతప్పి చెరువులోకి దూసుకెళ్లింది. శనివారం తెల్లవారుజామున 4.30 గంటలకు ఈ ఘటన జరిగింది. కారు చెరువులో మునిగిపోవడంతో ఐదుగురు యువకులు మృతిచెందారు. పోలీసులు వారి మృతదేహాలను వెలికితీశారు.

## మోదీని చంపుతామంటూ ముంబై పోలీసులకు

# బెదిరింపు మెసేజ్

**ముంబై డిసెంబర్ 7**
ప్రధానమంత్రి నరేంద్ర మోదీని చంపుతా మంటూ ముంబై పోలీసులకు శనివారంనాడు బాంబు బెదిరింపు మెయిల్ వచ్చింది. రాజస్థాన్‌లోని అజ్మీర్ నుంచి ఫోన్ కాల్ వచ్చినట్టు గుర్తించామని, నిందితుడిని పట్టుకునేందుకు పోలీసు బృందాన్ని వెంటనే అక్కడికి పంపామని అధికారులు తెలిపారు. అధికారుల కథనం ప్రకారం, ముంబై ట్రాఫిక్ పోలీసు హెల్ప్‌లైన్‌కు శనివారం ఉదయం వాట్సాప్ మెసేజ్ వచ్చింది. ప్రధాని మోదీని టార్గెట్‌గా చేసుకుని ఇద్దరు ఐఎస్ఐ ఏజెంట్లు బాంబు పేలుడుకు పథకం వేసినట్టు ఆ మెసేజ్‌లో ఉంది.





# మహబూబ్‌నగర్ జిల్లాలో భూ ప్రకంపనలు

# గ్రూప్-2కి పటిష్ట ఏర్పాట్లు..

**1,368 కేంద్రాల్లో పరీక్షలు !**



హైదరాబాద్, డిసెంబర్ 7
గ్రూప్ 2 పరీక్షలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. తెలంగాణలో డిసెంబర్ 15, 16 తేదీల్లో గ్రూప్-2 పరీక్షలు జరగనుండగా.. ఈ పరీక్షలు రెండు సెషన్లలో నిర్వహించనున్నారు. కాగా, తాజాగా ఈ పరీక్షలను రాష్ట్ర వ్యాప్తంగా

# నడ్డా.. అడ్డగోలు మాటలొద్దు

ఇచ్చిన మాటకు కట్టుబడి ఒక్క ఏడాదిలో రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశామని, బీజేపీ పాలిత ఏ రాష్ట్రంలోనైనా ఇలాంటి పథకం ఒక్కటి అమలు చేసినట్లు నిరూపిస్తే, తనతోపాటు తన మంత్రివర్గ సహచరులందరితో కలిసి ఢిల్లీ వెళ్లి క్షమాపణ చెబుతామని సవాల్ చేశారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని దివాలా తీయించారని, వారి హయాంలో చేసిన అప్పులను క్రమపద్ధతిలో తీర్చు తూ, ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నామని చెప్పారు. అధికారంలో ఉంటే ఉప్పొంగడం, లేకపోతే కుంగిపోవడం తగదని కేసీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. అధికారంలో ఉన్నా, లేకపోయినా.. తాము జనంలోనే ఉన్నామని, ప్రజల తరఫున పోరాడామని.. కేసీఆర్‌లా ఫాంహౌసలో విశ్రాంతి తీసుకోలేదని చెప్పారు. ప్రధాన ప్రతిపక్ష నేతగా కేసీఆర్ తన పాత్ర పోషించాలని, ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇవ్వాలని అన్నారు. పాలనలో లోపాలుంటే విమర్శించాలని సీఎం ఆహ్వానించారు. కాంగ్రెస్ నేతలు ఎవరూ ఇలా సభకు రాకుండా పోలేదన్నారు. నాడు ప్రతిపక్ష నాయకుడిగా జానారెడ్డి సభలో బీఆర్ఎస్ ప్రభుత్వానికి సూచనలు, సలహాలిచ్చారని.. దారితప్పిన రోజు నిలదీసి పోరాడారని గుర్తుచేశారు. మా ఎమ్మెల్యేలను గుంజుకున్నా మల్లు భట్టి విక్రమార్క సీఎల్పీ నేతగా కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహా పంచపాండవులను వెంటబెట్టుకొని మీపై ధైర్యంగా పోరాడారని, నిలదీశారని, సలహాలిచ్చారని రేవంత్ చెప్పారు.

### గాలి బ్యాచ్‌ని తయారు చేసి వదిలారు

'మీరు మీ పాత్రని పోషించకపోగా, గాలి బ్యాచ్‌ని తయారు చేసి వదిలారు. వారేం మాట్లాడుతున్నారో మీరు వింటున్నారా?' అని కేసీఆర్‌ని సీఎం ప్రశ్నించారు. ప్రభుత్వం ఏం చేసినా వాళ్లు వద్దంటున్నారని, ప్రాజెక్టులకు భూసేకరణ వద్దంటున్నారని, కంపెనీలు వద్దంటున్నారని, పెట్టుబడులు వద్దంటున్నారని, గ్రూప్-4, గ్రూప్-1 వేస్తామంటే వ ద్దంటున్నారని.. వద్దనడం తప్ప వాళ్లకేమీ తెలియడం లేదన్నారు. వారి తీరు సరైందో కాదో తెలంగాణ సమాజం ఆలోచించాలని పిలుపునిచ్చారు. అసలు తెలంగాణ ఉద్యమం జరిగిందే ఉద్యోగాల కోసం కాదా? అని రేవంత్ నిలదీశారు. 1200 మంది ఆత్మబలిదానాలు చేసుకున్నది భవిష్యత్ తరాల బాగు కోసమే కానీ, ఆ కుటుంబంలో నలుగురి కోసం కాదు కదా? అని ప్రశ్నించారు. ఇదే నల్లగొండ గడ్డకు చెందిన శ్రీకాంతాచారి బలిదానం చేసుకున్నది, ఇషాన్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, పోలీస్ కిష్టయ్యలు ఆత్మార్పణలు చేసుకున్నది భవిష్యత్ తరాల కోసం కాదా? అని నిలదీశారు.

### యాసంగిలోనూ సన్నాలే వేయండి

యాసంగిలోనూ రైతులు సన్న ధాన్యమే సాగు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఎంత సన్న ధాన్యం పండించినా ప్రభుత్వమే కొంటుందని, అంతేకాకుండా క్వింటాకు రూ.500 బోనస్ కూడా ఇస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ హయాంలో వరి వేస్తే ఉరేనని చెప్పి రైతులను ఇబ్బంది పెట్టారని, కానీ తాము వరి వేయాలని, సన్న వడ్లే పండించాలని చెబుతున్నామని రేవంత్ అన్నారు. రాష్ట్రంలో వచ్చే ఏడాది నుంచి హాస్టళ్లలో, గురుకులాల్లో పిల్లలకు సన్న బియ్యమే పెడతామని చెప్పారు. ఇక్కడ పండిన సన్న బియ్యమే మన పిల్లలకు పెడదామని అన్నారు.

### సంక్రాంతి తర్వాత రైతుభరోసా

సంక్రాంతి తర్వాత నుంచి రైతు భరోసా ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు పడుతుంటే బీఆర్ఎస్ నేతల గుండెలు గుభేలుమంటాయని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఉచిత విద్యుత్తును కొనసాగించడమేగాక, 50 లక్షల కుటుంబాలకు 200 యూ నిట్ల వరకు విద్యుత్తును ఉచితంగా ఇస్తున్నామని తెలిపారు. ఆడబిడ్డలపై భారం తగ్గించేందుకు రూ.1200 గ్యాస్ సిలిండర్‌ను రూ.500కే ఇస్తున్నామని వెల్లడించారు. ఆరోగ్యశ్రీని గత కాంగ్రెస్ ప్రభుత్వం రూ.2లక్షల పరిమితితో అమలు చేస్తే, కే సీఆర్ ప్రభుత్వం దాన్ని నిర్వీర్యం చేసిందని, తమ ప్రభుత్వం వచ్చాక రూ.10 లక్షలకు పెంచామన్నారు. హామీల అమలు, రాష్ట్ర ప్రగతి కోసం తాము 18 గంటలు పనిచేస్తుంటే, గాలిబ్యాచ్ గాలి ప్రచారం చేస్తోందని దుయ్యబట్టారు. ఈ గాలి బ్యాచ్ సోషల్ మీడియాలో విషప్రచారం చేస్తోందని, కాంగ్రెస్ సైనికులంతా దీన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేసిన పనులను ఊరూరా చాటిచెప్పాలన్నారు.

### ఇక్కడి గాలి పీలిస్తేనే పోరాట స్ఫూర్తి..

నల్లగొండ గడ్డమీద గాలి పీలిస్తేనే సాయుధ పోరాట స్ఫూర్తి రగులుతుందని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. తెలంగాణ తొలిదశ ఉద్యమంలో తన పదవికి రాజీనామా చేసి రాష్ట్రం వచ్చాకే మళ్లీ పదవులని ప్రతిన బూనిన కొండా లక్ష్మణ్ బాపూజీ నడయాడిన నేల ఇదని అన్నారు. మలిదశ ఉద్యమంలో మంత్రి పదవిని తృణప్రాయంగా త్యజించి, తెలంగాణ ఏర్పడి, ఇందిరమ్మ రాజ్యం వచ్చాకే మంత్రిగా బాధ్యతలు తీసుకున్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రాతినిధ్యం వహించిన గడ్డ ఇదని ప్రశంసించారు. సాయుధ పోరాటం లో నిజాం, రజాకార్లను తరిమికొట్టిన మల్లు స్వరాజ్యం, బీఎన్ రెడ్డి, ఆరుట్ల కమలాదేవి, రాంచంద్రారెడ్డి, ధర్మభిక్షం వంటి నేతలను ఆదరించిన గడ్డ ఇదని చెప్పారు. ఎందరో యోధులున్న గడ్డపై ప్రజాప్రభుత్వం ఏడాది ఉత్సవాలను జరుపుకోవడం తనకెంతో సంతోషంగా ఉందని చెప్పారు. జూన్ 2, 2014కి ఎంత ప్రాధాన్యం ఉందో, డిసెంబరు 7, 2023, 2024కి కూడా అంతే ప్రాధాన్యం ఉందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల విషయంలో నల్లగొండ జిల్లా ఎంత వివక్షకు గురైందో, స్వరాష్ట్రంలో పదేళ్ల బీఆర్ఎస్ పాలనలోనూ అంతే వివక్షకు గురైందని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలో ఈ వివక్షను సరిచేసేందుకే ఈ జిల్లాకు చెందిన ఉత్తమ్‌కుమార్ రెడ్డికే నీటిపారుదల శాఖ మంత్రి పదవి ఇచ్చినట్లు చెప్పారు. ఈ జిల్లా ప్రాజెక్టులకు ఎవరినీ అడగాల్సిన అవసరం లేకుండా, కావాల్సినన్ని నిధులు వాడుకోవచ్చుని, జిల్లా ప్రాజెక్టులన్నింటినీ పూర్తిచేస్తామని తెలిపారు. వైఎస్ సీఎంగా, జానారెడ్డి, కోమటిరెడ్డి మంత్రులుగా ఉన్న సమయంలో నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్యను పరిష్కరించేందుకు, సాగు నీరిచ్చేందుకు గాను ఎస్ఎల్‌బీసీ సొరంగ మార్గాన్ని చేపట్టారని గుర్తుచేశారు. ఈ పనులను పూర్తిచేస్తే జిల్లాలో 3.50 లక్షల ఎకరాలు సస్యశ్యామలమవుతాయని చెప్పారు. కానీ, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఈ ప్రాజెక్టుని పడావు పెట్టారని సీఎం రేవంత్ రెడ్డి దుయ్యబట్టారు.

### మూసీ ప్రక్షాళన చేసి తీరతాం

నల్లగొండ జిల్లా ప్రజల కష్టాలకు కారణమైన మూసీ నదిని ప్రక్షాళన చేసి తీరతామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. మూసీని ప్రక్షాళన చేయకపోతే నల్లగొండలో భవిష్యత్‌లో ఎవరూ బతకరని అన్నారు. 'ప్రజలు వెళ్లి ఈ జిల్లాలో ఉన్న ఏకలింగాన్ని నిలదీయండి, మూసీ ప్రక్షాళన కావాలో వద్దో అడగండి. వద్దంటే ఈ నీళ్లలోనే ముంచండి' అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిని ఉద్దేశించి మాట్లాడారు. మూసీని ప్రక్షాళన చేసే బాధ్యత తనదని, అడ్డుకునే వారి సంగతి జిల్లా ప్రజలు చూసుకోవాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి జరగాలంటే, ప్రాజెక్టులు రావాలంటే భూసేకరణ అవసరమని, కొందరు త్యాగాలు చేయాల్సి ఉంటుందని చెప్పారు. గోల్కొండను కుతుబ్‌షాహీలు కడితే, చార్మినార్‌ని అసఫ్ జాహీలు కట్టారని, అ లాగే ఫ్యూచర్ సిటీని తాము కడతున్నామని వివరించారు. యువతకు పెద్ద ఎత్తున ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.

### సభ విజయవంతం.. కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా నల్లగొండలో నిర్వహించిన భారీ బహిరంగసభ విజయవంతం అయ్యింది. దీంతో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా ఉన్నాయి. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చొరవ వల్లే సభ విజయవంతం అయ్యిందని పేర్కొంటున్నాయి. సుమారు లక్ష మంది సభకు రావడంతో నల్లగొండలో పండుగ వాతావరణం నెలకొంది. కాగా, నల్లగొండ జిల్లా పర్యటనకు వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి నాలుగు గంటల 15 నిమిషాల పాటు ఉండి వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు రాత్రి 7.25కు రోడ్డు మార్గాన హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమయ్యారు.

### ఎస్ఎల్‌బీసీని గడువులోగా పూర్తి చేస్తాం : భట్టి

నల్లగొండ, డిసెంబరు7 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): శ్రీశైలం ఎడమ కాలువ(ఎసఎల్‌బీసీ) పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి నల్లగొండ జిల్లాను సస్యశ్యామలం చేస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. నల్లగొండ రాజీవ్ ప్రాంగణంలో శనివారం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం సాగు నీటి ప్రాజెక్టులను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. ఒక్క ప్రాజెక్టుపై కూడా సమీక్ష నిర్వహించలేదని తెలిపారు. పదేళ్ల కాలంలో ఏడాదికి కిలోమీటరు చొప్పున తవ్వినా.. ఎస్ఎల్‌బీసీ సొరంగం పూర్తయి ఉండేదన్నారు. ఎస్ఎల్‌బీసీ సొరంగమార్గం, డిండి, నక్కలగండి, బ్రాహ్మణవెల్లంల ప్రాజెక్టు మాత్రమే కాక ఇతర సాగునీటి ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేస్తామని ప్రకటించారు. రూ.5వేల కోట్లలో రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రారంభిస్తున్నామని భట్టి వివరించారు.

### ఉమ్మడి జిల్లాను సస్యశ్యామలం చేస్తాం : ఉత్తమ్

పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల పనులన్నింటినీ పూర్తి చేసి ఉమ్మడి నల్లగొండ జిల్లాను సస్యశ్యామలం చేసి తీరుతామని నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ప్రకటించారు. ఎస్ఎల్‌బీసీ సొరంగ మార్గం పనులు పూర్తి చేయించేందుకు విదేశాల నుంచి అత్యాధునిక యంత్రాలు తెప్పిస్తున్నామన్నారు. ఆ యంత్రాల కోసం మంత్రి వెంకట్‌రెడ్డి అమెరికా వెళ్లారని చెప్పారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఏ ప్రాజెక్టు పనులు పూర్తి కాలేదని విమర్శించారు.

### ఎస్ఎల్‌బీసీని రేవంత్ ప్రారంభించడం ఖాయం : కోమటిరెడ్డి

వైఎస్ రాజశేఖర్ రెడ్డి శంకుస్థాపన చేసిన ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు సీఎం రేవంత్ రెడ్డి చేతులమీదుగా ప్రారంభం కావడం ఖాయమని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఎస్ఎల్‌బీసీ తాను డబుల్ ఆర్(రాజశేఖర్ రెడ్డి, రేవంత్ రెడ్డి) అని పిలుస్తానని తెలిపారు. తన మీద కక్షతో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును పక్కనపెట్టిందని, ప్రజాప్రభుత్వం ఏర్పాటయ్యాక తిరిగి ప్రాజెక్టు పనులు ప్రారంభించామని హర్షం వ్యక్తం చేశారు. నిర్ణీత గడువులోగా ఎస్ఎల్‌బీసీని పూర్తి చేస్తామన్నారు. లక్షల ఎకరాలకు సాగు నీరు అందించే బ్రాహ్మణవెల్లంల ప్రాజెక్టును ప్రారంభించుకోవడంపై ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రంలో మరో దఫా కూడా కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడుతుందని, మాజీ సీఎం కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు కోసం మాట్లాడడం సమయం వృథా అని పేర్కొన్నారు. 30 మంది ఎమ్మెల్యేలు ఉన్నా కేసీఆర్ సభకు రావడం లేదని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పక్షాన నిలిచి అభివృద్ధికి సహకరించాలని ప్రజలను కోరారు. మూసీ ప్రక్షాళన చేపట్టి తీరుతామని స్పష్టం చేశారు. తన ప్రాణమున్నంత వరకు నల్లగొండ గడ్డకు సేవ చేస్తానని మంత్రి వెంకట్‌రెడ్డి భావోద్వేగానికి లోనయ్యారు.

## తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణకు రండి

ఇచ్చి ఆహ్వాన పత్రికను అందజేశారు. మంత్రి వెంట ప్రభుత్వ ప్రొటోకాల్ ప్రజా సంబంధాల సలహాదారు హర్కర వేణుగోపాల్, ఇతర అధికారులు ఉన్నారు. మంత్రి, అధికారులు గంటపాటు ఫామ్‌హౌసలోనే ఉన్నారు.

అనంతరం పొన్నం విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ, ప్రజాపాలన విజయోత్సవాల కార్యక్రమాలకు రావాలంటూ ప్రభుత్వం తరఫున విపక్షనేత కేసీఆర్‌ను ఆహ్వానించినట్లు చెప్పారు. తెలంగాణ సమాజంలోని పరస్పర గౌరవం అనే భావనకు పెద్దపీట వేస్తూ, అలాగే తెలంగాణ సమాజాన్నంతా వేడుకలో భాగస్వామ్యం చేయాలన్న ఉద్దేశంతో కేసీఆర్‌కు ఆహ్వానం పలికామని వివరించారు. కేసీఆర్ తమతో చాలా ఆప్యాయంగా మాట్లాడారని చెప్పారు. భోజనం సమయానికి ఫామ్‌హౌసకు వెళ్లామని.. తప్పకుండా భోజనం చేయాలని తమను ఆయన కోరడంతో భోజనం చేశామని వెల్లడించారు. తెలంగాణ తల్లి విగ్రహంపై బీఆర్ఎస్ నాయకులు పలు విమర్శలు చేస్తున్నారంటూ విలేకరులు ప్రశ్నించగా.. పొన్నం సమాధానం ఇస్తూ రాజకీయంగా ఇలాంటివి బయట మాట్లాడుకోవడం సహజం అని, కేసీఆర్‌తో భేటీ సందర్భంగా ఈ విషయం తమ మధ్య చర్చకు రాలేదని చెప్పారు.

### గవర్నర్, కేంద్రమంత్రిని ఆహ్వానించిన పొన్నం

ప్రజా విజయోత్సవాలు కార్యక్రమంలో పాల్గొనాలంటూ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను ప్రభుత్వం ఆహ్వానించింది. మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రొటోకాల్ ప్రజా సంబంధాల సలహాదారు హర్కర వేణుగోపాల్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురశెట్టి శనివారం రాజ్‌భవన్లో గవర్నర్‌ను కలిసి ఆహ్వాన పత్రిక అందించారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని పొన్నం ప్రభాకర్ రాజ్‌భవన్ దిల్ కుశా అతిథి గృహంలో కలుసుకున్నారు. ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమంలో పాల్గొనాలని, తెలంగాణ తల్లి విగ్రహ అవిష్కరణకు రావాలని కిషన్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందించారు.

## వరంగల్ మిర్చికి అరుదైన ఘనత..

ఉమ్మడి వరంగల్ జిల్లాలో సాగు చేసే చపాట మిర్చికి అరుదైన ఘనత లభించింది. దీని జీయో ట్యాగ్ గుర్తింపునకు ఇండియన్ పే-టె-ంట్ ఆఫీస్ ఆమోదం తెలిపింది. ఈ రకం మిరపకాయలు టమాటాలా ఉంటాయి. అధిక ఎరుపు రంగులో ఉన్నప్పటికీ ఇందులో కారం తక్కువ మోతాదులో ఉంటు-ంది. రెండేళ్ల క్రితం ఈ మిర్చికి వరంగల్ మార్కెట్‌లో లక్ష ధర పలకడం గమనార్హం.



### మోదీని చంపుతామంటూ ముంబై పోలీసులకు

## బెదిరింపు మెసేజ్

దీంతో అప్రమత్తమైన అధికారులు నిందితుడిని పట్టుకునేందుకు ప్రత్యేక పోలీసు బృందాన్ని అజ్మీర్‌కు పంపారు. మెసేజ్ పంపిన వ్యక్తి మానసిక స్థిమితం కోల్పోవడం కానీ, మద్యం తాగిన మైకంలో కానీ ఉండవచ్చని అనుమానిస్తున్నారు. భారతీయ న్యాయసంహితలోని సంబధిత సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేసి పోలీసులు విచారణ చేపట్టారు. ముంబై పోలీస్ హెల్ప్‌లైన్‌కు బాంబు బెదిరింపు మెసేజ్‌లు రావడం ఇదే మొదటిసారి కాదు. గతంలోనూ ఇలాంటి బెదిరింపు మెసేజ్‌లు రావడం, అవి ఉత్తవేనని తేలడం జరిగింది.

సల్మాన్‌కు బెదిరింపులు

కాగా, బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్‌ను చంపుతామంటూ 10 రోజుల క్రితం ముంబై ట్రాఫిక్ పోలీసులకు రెండు బెదిరింపు మెసేజ్‌లు వచ్చాయి. సల్మాన్ బతికుండాలంటే ఆయన రాజస్థాన్‌లోని బిష్ణోయ్ టెంపుల్‌కు వెళ్లి బిష్ణోయ్ కమ్యూనిటీకి క్షమాపణ చెప్పడం కానీ, రూ.5 కోట్లు చెల్లించడం కానీ చేయాలనే హెచ్చరిక సందేశం అందులో ఉంది. సల్మాన్ ఆ పని చేయకుంటే ఆయనను అంతమొందిస్తామని, బిష్ణోయ్ గ్యాంగ్ ఇప్పటికీ సజీవంగానే ఉందని కూడా తెలిపింది.

### ప్రజల జీవితాలతో రేవంత్

## ఆటలాడుతున్నాడు

ప్రశ్నించారు.తెలంగాణ రాష్ట్రాన్ని పీకల్లోతు అప్పుల్లోకి నెట్టారని, చేసిన అప్పులతో తెలంగాణను అథోగతి పాలు చేసేందుకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. రేవంత్ పాలనలో అన్ని వర్గాలు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని , వారందరికీ బీజేపీ అండగా ఉంటుందన్నారు.
తెలంగాణ రాష్ట్రానికి ప్రధాని నరేంద్ర మోదీ అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని, పన్నుల కింద తెలంగాణకు లక్షా 60వేల కోట్లను విడుదల చేశారని గుర్తు చేశారు. తెలంగాణకు మూడు వందేభారత్ రైళ్లను మంజూరు చేశారని, జాతీయ రహదారుల కింద 5 భారత్ మాల ప్రాజెక్టులను రాష్ట్రానికి ఇచ్చారని ఆయన చెప్పారు.
ప్రాంతీయ పార్టీల సహకారంతోనే కాంగ్రెస్ గెలుస్తూ ఉంటుందని, చివరకు ఆపార్టీలనే భస్మం చేస్తుందని హెచ్చరించారు. రానున్న రోజుల్లో ప్రజా సమస్యలపై పోరాటాలు చేసి తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాబోతోందన్నారు. బీజేపీ ఫ్యూచర్ ఆఫ్ ది తెలంగాణ అని అభివర్ణించారు. తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా అధికారం బీజేపీదేనని స్పష్టం చేశారు.

## మున్సిపాల్టీల్లో 51గ్రామ పంచాయతీలు విలీనం

విలీనానికి ఆమోదం తెలుపుతూ గవర్నర్ గెజిట్ విడుదల చేశారు.రంగారెడ్డి జిల్లా పరిధిలో 12 గ్రామాలను 4 మున్సిపాలిటీల్లో కలపగా అత్యధికంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలోని 28 గ్రామాలను 7 మున్సిపాలిటీల్లో విలీనం చేశారు. సంగారెడ్డి జిల్లా పరిధిలో 11 గ్రామాలను అక్కడి రెండు మున్సిపాలిటీల్లో విలీనం చేశారు. గ్రామ పంచాయతీల విలీనంతో ఔటర్ రింగు రోడ్డు పరిధి మొత్తం పూర్తి పట్టణ ప్రాంతంగా మారనుంది.

## కృష్ణా జలాలతో నల్గొండ సస్యశ్యామలం..

కేసీఆర్ ఎప్పుడైనా ప్రతిపక్ష పాత్ర పోషించారా..? అని ప్రశ్నించారు. కేసీఆర్ ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. కేసీఆర్ నిర్లక్ష్యం కారణంగా నల్గొండ జిల్లా అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ఎస్ఎల్బీసీ టన్నెల్ పూర్తి చేసి ఉంటే.. నల్గొండ జిల్లా ఫ్లోరైడ్ సమస్య పరిష్కారమయ్యేది అన్నారు. కానీ, కేసీఆర్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల నల్గొండ వాసులకు ఎక్కువ నష్టం జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ జిల్లాలో కృష్ణా జలాలు ప్రవహించేలా చేసి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసి దేశానికే మోడల్‌గా తీర్చిదిద్దుతామన్నారు. వరి పండిస్తే ఉరే అని ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు.. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.500 బోనస్ ఇచ్చి ధాన్యం కొనుగోలు చేస్తున్నాం అని తెలిపారు.
2.70లక్షల ఎకరాల్లో సన్న వడ్లను నల్గొండ జిల్లా రైతులు పండించారని.. వరి పంటలో నల్గొండ జిల్లా నెంబర్ వన్ అని తెలిపారు. వ్యవసాయం అంటే పండుగ అనేలా తమ ప్రభుత్వం చేస్తోంది" అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

## గ్రూప్-2కి పటిష్ట ఏర్పాట్లు..

1,368 కేంద్రాల్లో నిర్వహించనున్నట్టు టీజీఎస్పీఎస్సీ తెలిపింది.ఈ నెల 9 (సోమవారం) నుంచి టీజీపీఎస్సీ వెబ్‌సైట్లో హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ప్రకటించారు. పరీక్షలను రెండు సెషన్లలో నిర్వహిస్తుండగా, అభ్యర్థులను ఉదయం 8.30 నుంచి 9.30 గంటల వరకు, మధ్యాహ్నం పరీక్షకు 1.30 నుంచి 2.30గంటల మాత్రమే పరీక్షా కేంద్రంలోకి అనుమతించనున్నారు.

### చెరువులోకి దూసుకెళ్లిన కారు..

## ఐదుగురి మృతి

మద్యం మత్తులోనే..
మృతులు హైదరాబాద్ హయత్‌నగర్‌లోని ఆర్టీసీ కాలనీకి చెందిన హర్ష, దినేశ్, వంశీ, బాలు, వినయ్‌గా గుర్తించారు. మృత దేహాలను భువనగిరి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రమాద సమయంలో కారులో ఆరుగురు యువకులున్నారు. మణికంఠ యాదవ్ అనే వ్యక్తి కారు అద్దాలు పగులగొట్టి సురక్షితంగా ప్రాణాలతో బయటపడ్డారు.కాగా, వీరు హైదరాబాద్ నుంచి భూదాన్ పోచంపల్లికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మృతులంతా 20 నుంచి 21 ఏళ్ల వయసులోపు వారే. శుక్రవారం రాత్రి ఇంట్లో నుంచి వీరంతా బయలుదేరినట్లు సమాచారం. మద్యం మత్తులోనే ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై భూదాన్ పోచంపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### మహబూబ్‌నగర్ జిల్లాలో

## భూ ప్రకంపనలు

**, మహబూబ్‌నగర్, డిసెంబర్ 7**

తెలంగాణను మరోసారి భూప్రకంపనలు వణికించాయి. మహబూబ్‌నగర్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో శనివారం మధ్యాహ్నం కొద్ది సెకండ్ల పాటు భూమి కంపించింది. రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 3.0గా నమోదైనట్లు అధికారులు తెలిపారు. కౌకుంట్ల మండలం దాసరిపల్లి సమీపంలో భూకంప కేంద్రాన్ని గుర్తించారు.మూడు రోజుల కిందట కూడా తెలుగు రాష్ట్రాల్లో భూప్రకంనపలు సంచలనం సృష్టించాయి. రిక్టర్ స్కేలుపై 5.3 తీవ్రతతో వచ్చిన ఈ భూకంపం కారణంగా తెలంగాణలోని హైదరాబాద్, హనుమకొండ, వరంగల్, కరీంనగర్, సిద్దిపేట, నల్గొండ, కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో ఏడు సెకండ్ల దాకా భూ ప్రకంపనలు వచ్చాయి.

## యాదాద్రి పవర్ ప్లాంట్‌ను జాతికి అంకితం చేసిన సీఎం రేవంత్

**హైదరాబాద్, డిసెంబర్ 7**

యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ దేశంలోనే ప్రభుత్వ రంగంలోనే అతిపెద్ద థర్మల్ పవర్ స్టేషన్‌గా అవతరించింది. దీంతో విద్యుత్ సరఫరాలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నంబర్ వన్ స్థానంలో నిలుస్తుంది. తెలంగాణ రాష్ట్ర విద్యుత్ అవసరాలు తీర్చడానికి కీలకమైన యాదాద్రి విద్యుత్ కేంద్రం రెండో యూనిట్‌ను సీఎం రేవంత్‌రెడ్డి జాతికి అంకితం చేశారు.అనంతరం వైటీపీఎస్ పనులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం కృష్ణా నదికి సమీపంలో వద్ద సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో ఒక్కోటి 800 మెగావాట్ల స్థాపిత ఉత్పత్తి సామర్థ్యంతో మొత్తం ఐదు యూనిట్లను ఈ కేంద్రంలో నిర్మిస్తున్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్టను ఆపాలని హైకోర్టులో పిటిషన్

**హైదరాబాద్, డిసెంబర్ 7**

తెలంగాణ తల్లి విగ్రహ వివాదం ముదురుతూనే ఉంది. బతుకమ్మ లేకుండా తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించిన కాంగ్రెస్ ప్రభుత్వంపై మేధావులు గళం విప్పుతున్నారు. రేవంత్ రెడ్డి చర్యను తీవ్రంగా ఖండిస్తున్నారు. నూతన తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుపై ప్రముఖ రచయిత జూలూరి గౌరీ శంకర్ హైకోర్టును ఆశ్రయించారు.
డిసెంబర్ 9న సచివాలయం వద్ద తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్టను ఆపాలని పిటిషన్ దాఖలు చేశారు. తెలంగాణ తల్లి విగ్రహంలో మార్పులను తెలంగాణ ప్రజలు, మేధావులు, రచయితలు,కవులు, కళాకారులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. విగ్రహంలో మార్పులు అంటే తెలంగాణ అస్తిత్వం జరుగుతున్న దాడిగా తెలంగాణ సమాజం భావిస్తుంది.

## రాష్ట్ర వ్యాప్త ఆటో జేఏసీ బంద్ లో పాల్గొన్న18 అడ్డాల నాయకులు కార్మికులు



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ డిసెంబర్ 7/ అక్షరం న్యూస్ :
జై తెలంగాణ జై జై తెలంగాణ.. ఈరోజు తెలంగాణ రాష్ట్ర వ్యాప్త ఆటో జేఏసీ బంద్ పిలుపుమేరకు భద్రాచలం ఆటో జేఏసీ ఆధ్వర్యంలో 18 అడ్డాల నాయకులు కార్మికులు పాల్గొనడం జరిగింది.. బంద్ పిలుపుమేరకు ఇచ్చిన నాయకులు మన తోటి కార్మికులు . అందరికీ భద్రాచలం ఆటో జేఏసీ తరఫున ప్రత్యేకమైన ధన్యవాదాలు..ముఖ్యంగా ఈ బంద్ కి మద్దతుగా వచ్చిన ప్రజా పార్టీలు నాయకులు అందరికీ కూడా మన 18 అడ్డాల ప్రెసిడెంట్లు కార్మికులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నా ము.. ఈ బంద్ విషయంలో కొన్ని అసత్య కరమైన వీడియోలు వచ్చిన వాటన్నిటిని లెక్కచేయకుండా ఈరోజు బంద్ ని ప్రశాంతంగా నిర్వహించిన భద్రాచలం ఆటో జేఏసీ 18 ఆటో యూనియన్ వారికి భద్రాచలం ఆటో కార్మికులు అందరం కూడా సంపూర్ణ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలుతెలుపుకుంటున్నా ము..

## ఉచిత నేత్ర వైద్య శిబిరము




భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 7/ అక్షరం న్యూస్ :
పట్టణం లోని పాత ఎల్ఐసి ఆఫీస్ ఎదురుగా గల ఆల్ పెన్స్ నర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కార్యాలయము నందు వరంగల్ (హనుమకొండ) శరత్ మాక్సివిజన్ ఐ ఆసుపత్రి వారిచే ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహిస్తారు.. ఈ పరీక్షలలో క్యాటరాక్టు కలిగిన వారిని ఉచితంగా వారి సొంత వాహనాలలో వరంగల్లు తీసుకువెళ్లి ఆపరేషన్ చేసి ఉచితంగా మందులు భోజన వసతి సౌకర్యము కల్పించి ఆపరేషన్ అనంతరం తిరిగి భద్రాచలంలోని మన కార్యాలయమునకు తీసుకువచ్చి దింపుతారు. ఈ శిబిరమునకు వచ్చు రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు. ఉద్యోగులు ఉపాధ్యాయులు పోలీసు డిపార్ట్మెంట్ వారు. తదితర హెల్త్ కార్డు కలిగిన వారు అర్హులు. వీరు శిబిరమునకు వచ్చు నప్పుడు తప్పనిసరిగా హెల్త్ కార్డు తీసుకు రావలసినదిగా అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్ ఒక ప్రకటనలో తెలియపరిచారు.

## పారదర్శకతతో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయింపులు చేయాలి

**డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులను గ్రామసభలో ఎంపిక చేయాలి**
**ప్రజలకు తెలియకుండా, ప్రచారం లేకుండా, గ్రామసభ నిర్వహించడం అప్రజా స్వామికం**
**అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లుకేటాయించాలి**
**లబ్ధిదారుల ఎంపికలో రాజకీయ జోక్యం నివారించాలి**
**సిపిఎం పట్టణ కమిటీ డిమాండ్**




భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 7/ అక్షరం న్యూస్ :
పారదర్శకతతో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయింపులు చేయాలనీ, డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులను గ్రామసభలో ఎంపిక చేయాలనీ,అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లుకేటాయించాలనీ,లబ్ధిదారుల ఎంపికలో రాజకీయ జోక్యం నివారించాలనీ
సిపిఎం పట్టణ కమిటీ డిమాండ్ చేసింది. ఈరోజు ప్రజలకు తెలియకుండా, ప్రచారం లేకుండా అధికారులు హడావిడిగా గ్రామసభ నిర్వహించి లబ్ధిదారుల ఎంపిక చేపట్టడం అప్రజా స్వామీక చర్య అని సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అన్నారు. లబ్ధిదారుల ఎంపికలో ఎమ్మెల్యే పేరుతో, అధికార పార్టీ నాయకుల పేరుతో కేటాయింపులు చేయడం సరైనది కాదని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారులను రాజకీయ జోక్యం లేకుండా అర్హులైన పేదలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రచారం లేకుండా హడావిడిగా కొద్దిమంది ఎంపిక చేసిన వారితో గ్రామసభ జరపటంతో అధికార పార్టీ నాయకులతోపాటు అధికారులు సైతం లబ్ధిదారుల ఎంపికలో చేతివాటం చూపించారని ప్రచారం జరుగుతోందని అటువంటి వాటికి తావు లేకుండా చిత్తశుద్ధితో, పారదర్శకంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారుల కేటాయింపు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఇందిరా మహిళా శక్తి" సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తెల్లం

**చర్ల మండల మహిళా సమాఖ్య సంఘాలకు 2బికోట్ల ఋణాలు అందజేత**
**జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ-భద్రాద్రి కొత్తగూడెం జిల్లావారి సమన్వయంతో**
**ప్రజాప్రభుత్వం-ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా**

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 7/ అక్షరం న్యూస్ : భద్రాచలం నియోజకవర్గము, భద్రాచలం మండలంలోని స్వయం సహాయక సంఘాలకు స్వయం ఉపాధి, వారి సామాజిక ఎదుగుదల ఆర్థికంగా నిలబడాలనే ఆత్మసంకల్పంతో తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజావిజయోత్సవాలలో భాగంగా జరుగుతున్న ఇందిరా మహిళా శక్తి సంబరాలకు ముఖ్యఅతిథిగా హాజరై ఆయా మహిళా సంఘాల సభ్యులకు సుమారు 2బికోట్లరూపాయల నిధులను, మహిళా మండల సమాఖ్య వారి నేతృత్వంలో లబ్ధిదారులకు అందజేసిన నియోజకవర్గ శాసనసభ్యులు ప్రజాసేవకులు డా?? తెల్లం వెంకటరావు ఈ కార్యక్రమంలో సంబధిత మండల అధికారులు స్థానిక మండల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు, మహిళా నాయకురాళ్ళు, మండల సమాఖ్య సభ్యులు, పార్టీ సోషల్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# ఆధ్యాత్మిక అమోఘం... సుబ్రహ్మణ్యేశ్వరుడి కళ్యాణ మహోత్సవం.

**వేకువ జాము నుండే సుబ్రహ్మణ్యేశ్వరుడి ఆలయంలో మహిళా భక్తుల కోలాహలం.**
**భక్తులకు సేవలందించిన "మాగంటి" కుటుంబం.**
**శివనామ స్మరణంతో మార్మోగిన ఆలయ పరిసర ప్రాంతం.**





భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 7 /అక్షరం న్యూస్ : ఆధ్యాత్మిక అమోఘం అనిపించేలా శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వరుడి కళ్యాణ మహోత్సవం కన్నుల పండగల కమనీయంగా సాగింది. శనివారం భద్రాచలం పట్టణంలోని సాయిబాబా గుడి ఎదురుగా కొలువై ఉన్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం శతభి నక్షత్రం కన్య లగ్న ముందు శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించగా వందలాదిమంది భక్తులు స్వామివారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ఆధ్యాత్మిక చింతతో భక్తిశ్రద్ధలతో కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. ఉదయం 5 గంటలకే మేలుకొలుపు సేవ అనంతరం స్వామివారికి భక్తుల సమక్షంలో రుద్రాభిషేకం నిర్వహించిన అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులందరికీ అష్టోత్తర నామార్చన పూజలు ఆలయ అర్చకులు నిర్వహించి నాగదేవతల వద్ద ప్రత్యేక పూజలు జరిపించారు. మధ్యాహ్నం నుండే కళ్యాణ మహోత్సవ ఏర్పాట్లను ప్రారంభించి స్వామివారిని ఊరేగింపుగా కళ్యాణ వేదిక వద్దకు తీసుకువచ్చి సాయంత్రం 5:30 నిమిషాలకు బ్రాహ్మణ సంప్రదాయ బద్దంగా మంత్రనామ జపాలతో సుబ్రహ్మణ్యేశ్వర షష్టి కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు భైరవ బొట్ల వెంకటరత్నం ఆచార్యులు జరిపించారు. నాలుగు పడగల ఈశ్వర రూపంలో కొలువై ఉన్న సుబ్రహ్మణ్యేశ్వర కళ్యాణ మహోత్సవం అంటే ఈ ప్రాంత భక్తులకు అత్యంత ప్రీతికరమైన ఉత్సవంగా భావిస్తారు. ఈ తరుణంలో గతం కంటే సంవత్సరం సంవత్సరానికి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించే భక్తుల సంఖ్య నానాటికి పెరుగుకుంటూ వస్తుంది. పెరుగుతున్న భక్తుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులు కావలసిన సౌకర్యాలను కల్పిస్తున్నారు.

భక్తులకు సేవలందించిన మాగంటి కుటుంబం.

శ్రీ వల్లి దేవ సేన సుబ్రహ్మణ్యేశ్వర ఆలయాన్ని పునర్మించిన నాటి నుండి ప్రతి సంవత్సరం జరిగే సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని దగ్గరుండి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను చేపించడం మాగంటి కుటుంబానికి ఆనవాయితీగా వస్తున్న విషయం తెలిసిందే. లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఈ కళ్యాణ మహోత్సవానికి కావలసిన ఏర్పాట్లను మాగంటి సూర్యం కుటుంబ సభ్యులే ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో ఈ సంవత్సరం కూడా మాగంటి సూర్యం కుమారులైన మాగంటి శ్రీనివాస వరప్రసాద్ దంపతులు మాగంటి రమేష్ బాబు దంపతులు ఉదయం నుండి ఆలయం వద్దకు చేరుకునే భక్తులకి కావలసిన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయడమే కాకుండా కళ్యాణ మహోత్సవానికి వచ్చిన భక్తులందరికీ స్వామివారి తీర్థప్రసాదాలు అందే విధంగా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. కళ్యాణ మహోత్సవం తిలకించేందుకు భద్రాచలం పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుండి వందలాది మంది భక్తులు ఆలయ వద్దకు చేరుకోగా వచ్చిన ప్రతి భక్తుడికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లను చేపట్టారు. మాగంటి సూర్యం మనవడైన మాగంటి సాయి సూర్య సైతం ఉదయం నుండే ఆలయ పరిస ప్రాంతాలలో భక్తులకు కావలసిన ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు. కళ్యాణ మహోత్సవాన్ని దృష్టిలో పెట్టుకుని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ పరిసర ప్రాంతాలలో వాహనాలు రాకుండా ట్రాఫిక్ పోలీసు వాళ్ళు ఆంక్షలు విధించారు.

తులసి దాస్ ని పరామర్శించిన ఎమ్మెల్యేలి

సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ 7 / అక్షరం న్యూస్
ఇటీవల అనారోగ్యంతో బాధపడుతు కోలుకొని ఆసుపత్రి నుండి ఇంటికి వచ్చిన ఉద్యమకారుడు సీనియర్ నాయకులు తులసి దాస్ ని పరామర్శించిన శాసనసభ్యులు శ్రీ కోనింటి మాణిక్ రావు జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి ,మాజి కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయ చైర్మన్ నీల వెంకటేశం,పాక్స్ చైర్మన్ మచ్చేందర్ , సీనియర్ నాయకులు ఉద్యమకారులు నామా రవికిరణ్ ,మాజి పట్టణ అధ్యక్షులు యాకూబ్ ,మాజి కౌన్సిలర్ అబ్దుల్లా , యువ నాయకులు చిన్న రెడ్డి,రాథోడ్ భీమ్ రావ్ నాయక్ ,నరేష్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు .

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్ పోరాటాలు ఉద్బృతం చేస్తాం ..

**11న జరుగు సిపిఐ(ఎం) వైరా డివిజన్ మహాసభను జయప్రదం చేయండి...**
**.సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ సమావేశంలో భూక్యా వీరభద్రం.**



ఖమ్మం/ వైరా డిసెంబర్ 7 (అక్షరంన్యూస్)
ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా భవిష్యత్తు పోరాటాలకు పార్టీ వైరా డివిజన్ మహాసభలో రూపకల్పన చేస్తామని, డిసెంబర్ 11వ తేదీన కొణిజర్ల మండలం సింగరాయపాలెం గ్రామంలో జరుగు పార్టీ వైరా డివిజన్ మూడో మహాసభను విజయవంతం చేయాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్యా వీరభద్రం విజ్ఞప్తి చేశారు. శనివారం సిపిఐ(ఎం) పార్టీ వైరా పట్టణ కమిటీ సమావేశం జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్ అధ్యక్షతన స్థానిక బోడెపూడి వేంకటేశ్వరరావు భవనంలో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, వైరా నియోజకవర్గం ఇన్చార్జి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ సిపిఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో వైరా ప్రాంతంలో రైతుల కోసం రెండు పంటలకు సకాలంలో సాగు నీరు విడుదల చేయాలని, గిట్టుబాటు ధరలు కల్పించాలని, సరిపోను విత్తనాలు, ఎరువులు అందించాలని, రైతుల బ్యాంకు రుణాలు మాఫీ చేయాలని, రైతులకు పెట్టుబడి సాయం ఇవ్వాలని, కొనిజర్ల, ఏన్కూర్, కారేపల్లి, కామేపల్లి ప్రాంతంలో ప్రజా సమస్యలతో పాటు ప్రత్యేకంగా పోడు భూముల సమస్య పరిష్కారానికి అనేక పోరాటాలకు సిపిఎం నాయకత్వం వచ్చిందని గుర్తు చేశారు. రాబోయే కాలంలో ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు అమలు కోసం మహాసభలో చర్చించి భవిష్యత్ పోరాటాల రూపకల్పన చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. అనంతరం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు మాట్లాడుతూ కమ్యూనిస్టు బలపడితేనే ప్రజా సమస్యలు పరిష్కారమవుతాయని, నియోజకవర్గం వ్యాప్తంగా రైతులు, కార్మికులు, మహిళలు, పేద, మధ్యతరగతి ప్రజలకు సంబంధించిన ప్రధానమైన సమస్యలను పార్టీ ఆధ్వర్యంలో గుర్తించామని తెలిపారు. మండల మహాసభలు విజయవంతంగా జరిగాయని, డివిజన్ మహాసభ అనంతరం ప్రణాళిక బద్ధంగా పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పైన పోరాడుతామని తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ వైరా పట్టణ కార్యదర్శి చింత నిప్పు చలపతిరావు, పట్టణ కమిటీ సభ్యులు మచ్చా మణి, బొంతు సమత,గుడిమెట్ల రజిత, హరి వేంకటేశ్వరరావు, పైడిపల్లి సాంబశివరావు, కొంగర సుధాకర్, అనుమోలు రామారావు, గుడిమెట్ల మోహన్ రావు, సంక్రాంతి నర్సయ్య, గుమ్మా నరసింహారావు, షేక్ నాగుల్ పాషా, తోట కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ వైపు శాంతి యుతం గా వస్తున్న రైతుల పై శంభు సరిహద్దులో టియర్ గ్యాస్, రబ్బర్ బుల్లెట్లు తో దాడి ని ఖండించాలి ...

**రాయితీలు, ప్రోత్సాహకాలు, సబ్సిడీ, సహకారం పొందడం రైతు హక్కు..**
**దొడ్డు రకాల ధాన్యం కొనుగోలు కేంద్రాలు పెంపుదలను స్వాగతిస్తున్నాము..**
**తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**



ఖమ్మం/ వైరా డిసెంబర్ 7 (అక్షరంన్యూస్)

వైరా:-ఢిల్లీ వైపు చట్టబద్ధమైన గిట్టుబాటు ధరలు డిమాండ్ చేస్తూ శాంతియుతంగా వస్తున్న రైతులను శంభు సరిహద్దు వద్ద రైతులపై టియర్ గ్యాస్ రబ్బర్ బుల్లెట్లు తో పోలీసులు దాడి దుర్మార్గపు చర్యని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు.రైతులు ప్రభుత్వం నుంచి సాగుకు, రాయితీలు, సబ్సిడీ, ప్రోత్సకాలు, సహాయం పొందడం హక్కు తప్ప బిక్షాటన కాదు అని బొంతు రాంబాబు అన్నారు.
శనివారం వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్ లో జరిగిన తెలంగాణ రైతు సంఘం సమావేశం లో రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ, రైతు భరోసా సకాలంలో రైతులకు అందించకుండా రైతులు ప్రభుత్వం సహాయం కోసం బిక్షాటన చేయడం సరికాదని వ్యవసాయ మంత్రి తుమ్మల వ్యాఖ్యానం చేయడం సరికాదని, కంపెనీల కు రైతులు దగ్గర నుంచి బలవంతంగా భూములు గుంజుకుని ఉచితంగా వారికి ఇవ్వటం విద్యుత్ సబ్సిడీ బ్యాంకుల్లో రాయితీలు కల్పించడం ఏ విధమైన చర్య అన్నారు. ఐదు సంవత్సరాలు ప్రజాప్రతినిధిగా పనిచేస్తే చనిపోయే వరకు ప్రభుత్వం నుంచి వేలాది రూపాయలు పెన్షన్లు పొందడం జరుగుతున్న సమయంలో రైతులు ప్రభుత్వ సహాయం కోసం ఎదురు చూస్తున్నారు అని బిక్షాటన అని రైతులను అగౌరవ పర్చడం మంత్రి తుమ్మల వ్యాఖ్యానం సరికాదు స్వయం గా సాగు దారుడు,రైతు బిడ్డ, వ్యవసాయం పై అత్యంత శ్రద్ధ ఉన్న వ్యవసాయ శాఖ మంత్రి నోటి నుంచి ఈ మాటలు రావడం బాధాకరం అన్నారు, వైరా మండలం లో దొడ్డు రకాల ధాన్యం కొనుగోలు కేంద్రాలు రెండు నుంచి మరో మూడు పెంచడం ను రైతు సంఘం స్వాగతిస్తూ పెంపుదల కు కృషి చేసిన శాసన సభ్యులు మాలోతు రాందాస్ నాయక్ కు కృతజ్ఞతలు తెలిపారు. మరో మూడు కేంద్రాలు పెంచాలని అందుకు శాసనసభ్యులు చోరవ తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు గోపవరం సోసైటి డెరైక్టర్ సంక్రాంతి నర్సయ్య, వడ్లమూడి మధు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు మధ్యలో గుంత పట్టించుకోలేని అధికారులు




సంగారెడ్డి / జహీరాబాద్ / ఝరాసంగం / డిసెంబర్ 7 /అక్షరం న్యూస్
ఝరాసంగం మండలంలోని కొల్లూరు గ్రామంలో, గత ప్రభుత్వం మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రజలందరికీ మంజీర నదిలోని నీటిని, కుళాయిల ద్వారా, ఇంటింటికి మంచినీరు అందించాలనే సదుద్దేశంతో, గ్రామములోని విధులలో, మరియు రోడ్ల మధ్యలో నుండి, కాలువలు త్రావి, పైపులైన్లను వేసి, ఇంటింటికి నల్లాలను కూడా బిగించడం జరిగింది. నీటిని మళ్లించుటకు దాదాపు ఒక మీటరు పొడవు, వెడల్పు, లోతు గుంతలు త్రావి, అందులో గేట్ వాల్వులను కూడా బిగించారు . కానీ ఇప్పటి వరకు ఈ గ్రామానికి మిషన్ భగీరథ పథకం ద్వారా మంజీరా నధిలోని నీటిని గ్రామ ప్రజలకు గత ప్రభూత్వం కాని, ప్రస్తుత ప్రభూత్వం కానిఇప్పటికి అందించలేదు. ఆ గుంతలపై
ఇప్పటివరకు పైకప్పు కూడా వేయలేదు. ఇట్టి విషయమై ఎన్నోసార్లు గ్రామ సభలలో అధికారుల దృష్టికి తెచ్చినప్పటికీని అధికారులు స్పందించలేదని, ద్విచక్ర వాహనదారులు, ఎడ్ల బండ్లు, ఆటోలు, వీటిపై నుండే తిరుగుతాయని, వర్షాకాలంలో వర్షం నీటితో ఈ గుంతలు నిండి, నీళ్లు కూడా కలుషితమవుతున్నాయని, సంబంధిత అధికారులు స్పందించి, ఈ గుంతలపై పైకప్పులు ఏర్పాటుచేసి, ప్రమాదాలను నివారించాలని, గ్రామ ప్రజలు కోరుచున్నారు.

## వైరా మండల ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో 21వేల ఆర్థిక చేయూత...



ఖమ్మం/వైరా డిసెంబర్ 7 (అక్షరంన్యూస్)

వైరా మండల ఆర్య వైశ్య మహాసభ మరియు తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య నాయకులు వనమా విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో కొణతాలపల్లి సుబ్బారావు , వనమా మల్లిఖార్జున రావు అభ్యర్థన మేరకు దాతల సహకారంతో
21,000/- నగదు మరియు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు.
వనమా విశ్వేశ్వరరావు , వనమా మల్లిఖార్జున రావు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణ మూర్తి మిట్టపల్లి సత్యం బాబు మిట్టపల్లి నాగేశ్వరరావు గోల్డ్ గజ్జల కృష్ణమూర్తి ఖమ్మం జిల్లా ఆర్య వైశ్య మహాసభ ఉపాధ్యక్షులు నూకల శ్రీనివాసరావు
కొణతాలపల్లి వెంకట సుబ్బారావు, రాయపూడి వెంకటేష్ మిట్టపల్లి రమణ, కొమిరిశెట్టి శ్రీధర్, కొణతాలపల్లి నగేష్ ,కొప్పు రావూరి శబరి నాథ్ , కొత్తూరు రమణ, వజినేపల్లి వెంకట కోటేశ్వరరావు మిట్టపల్లి జగన్, రాయపూడి నారాయణ రావు దాతలుగా వ్యవహరించి సమిష్టిగా సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మండల,పట్టణ అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్ ,దారా వెంకట కృష్ణ ,
వైరా మండల ఆర్య వైశ్య మహాసభ కోశాధికారి సముద్రాల మురళీ కృష్ణ ,గజ్జల నాగేశ్వరరావు ,యంద్రపుడి శివ శంకర్ , దాతలు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసినజహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు



సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ 7 / అక్షరం న్యూస్

జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, పాక్స్ చైర్మన్ మచ్చేందర్ బిఆర్ఎస్ పార్టీ జహీరాబాద్ నియోజకవర్గంలోని జహీరాబాద్ మండల పరిధిలోని హగ్గెల్లి గ్రామానికి చెందిన లక్ష్మమ్మ కి 39,000/- రూపాయలలి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును లబ్ధిదారినికి అందజేశారు.ఈ కార్యక్రమంలో హగ్గెల్లి గ్రామ మాజి ఎంపీటీసీ రాములు , రాథోడ్ భీమ్ రావు నాయక్ ,దత్తు రెడ్డి ,జలీల్, ముఖిమ్,తదితరులు పాల్గొన్నారు.బి

## జనరల్ సెక్రటరీ ఈసీగా చింతలగట్టు శివరాజ్



సంగారెడ్డి /జహీరాబాద్ /ఝరాసంగం / డిసెంబర్ 7 /అక్షరం న్యూస్

యూత్ కాంగ్రెస్ ఎన్నికల అంతరం బుధవారం ఫలితాలు వెలువడ్డాయి "ఝరాసంగం మండల యూత్ కాంగ్రెస్ ఎన్నికల కమిషన్ ప్రధాన కార్యదర్శి యూత్ కాంగ్రెస్ ఝరాసంగం మండల్ జనరల్ సెక్రటరీ ఈసీ గా చింతలగట్టు శివరాజ్ అను ఎన్నికయినా సందర్భంగా శుభకాంక్షలు తెలియచేస్తూ మీ మంచి మనసుతో నన్ను ఆశీర్వదిస్థూ శుభకాంక్షలు తెలియచేసిన నా యొక్క గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు,మా ఆత్మీయులు, శ్రేయోభిలాషులు, మిత్రులు,ప్రజాప్రతినిధులు, అధికారులు, అనాధికారులు,మీడియా మిత్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,వివిధ పార్టీ నాయకులు,సంఘనాయకులు,పేరు పేరు నా యొక్క హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. మీ అందరి ఆధారన ఆప్యాయత,ప్రేమ ఆశీర్వాదాలు మా పైనా యెల్లవేళలా ఇలాగే వుంచగలరని కోరారు.

## సీఎం కప్ పోటీలు ప్రారంభం



సంగారెడ్డి /జహీరాబాద్ /ఝరాసంగం / డిసెంబర్ 7 /అక్షరం న్యూస్

ప్రజా పరిపాలన విజయోత్సవాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం కప్ క్రీడలు గ్రామీణ యువకులకు ఓ వరం అని మండల ప్రత్యేక అధికారినీ లలిత కుమారి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ ఆవరణంలో సీఎం కప్ ఆట పోటీలను ఎంపీడీవో సుధాకర్ తో కలిసి ప్రారంభించారు. యువకులు ఝరాసంగం మండలం నుంచి రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో రాణించాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ అంజమ్మ, సూపర్వైజర్ అనిత కుమారి, ఏపీఓ రాజ్ కుమార్, ఏపిఎం టిక్య నాయక్, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తేనావతి, దామోదర్, ప్రెస్సిలా విద్యార్థులు పాల్గొన్నారు.



## గ్రూప్-2 పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### పరీక్షల నిర్వహణకు జిల్లాలో 85 పరీక్షా కేంద్రాల ఏర్పాటు.. కలెక్టర్..

ఈ నెల 9 నుండి హాల్ టికెట్ల డౌన్లోడ్ చేసుకోవాలి.. కలెక్టర్

ఈ నెల 15, 16 తేదీల్లో పరీక్షలు.. కలెక్టర్

ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 7 (అక్షరంన్యూస్)

ఈ నెల 15, 16 తేదీల్లో జరగబోయే తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-2 పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షల నిర్వహణకు జిల్లాలో 85 కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన అన్నారు. పరీక్షలు ఈ నెల 15, 16 తేదీల్లో ఉదయం 8.30 గంటలకు, మధ్యాహ్నం 1.30 గంటలకు రెండు సెషన్లుగా వుంటాయని ఆయన తెలిపారు.

అభ్యర్థులు పరీక్షల హాల్ టికెట్లు ఈ నెల 9 నుండి డౌన్లోడ్ కు అందుబాటులో ఉంటాయన్నారు. ఉదయం సెషన్ పరీక్షకు, పరీక్షా కేంద్రం గేట్ ను ఉదయం 9.30 గంటలకు, మధ్యాహ్నం సెషన్ కు మధ్యాహ్నం 2.30 గంటలకు మూసివేస్తారని, గేటు మూసిన తర్వాత అభ్యర్థులను లోనికి అనుమతించరని కలెక్టర్ అన్నారు. అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ కోరారు.

పరీక్షా కేంద్రాలను అభ్యర్థులు ఒకరోజు ముందు వెళ్లి లొకేషన్ చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు క్యాలిక్యులేటర్, సెల్ఫోన్, పెన్ డ్రైవ్ ,బ్లూ టూత్ డివైజెస్, జువెలరీ, ఎలక్ట్రానిక్ గాడ్జెట్ మొదలగు సామాగ్రి తీసుకుని రావడానికి వీల్లేదని , చెప్పులు మాత్రమే వేసుకుని రావాలని, షూస్ వేసుకోవద్దని కలెక్టర్ అన్నారు.

డౌన్లోడ్ చేసుకున్న హాల్ టికెట్ లో ఫోటో స్పష్టంగా లేకున్న, సరిగా కన్పించకున్న అభ్యర్థులు, 3 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు గెజిటెడ్ అధికారి లేదా చివరిసారి చదివిన కళాశాల ప్రిన్సిపాల్ తో అటెస్ట్ చేయించి, పరీక్షా కేంద్ర ఇన్విజిలేటర్ కి అందజేయాలన్నారు.

దివ్యా%శీ%గ అభ్యర్థులు అర్హత గల స్క్రైబ్ ను/ కాంపెంసేటరి సమయాన్ని సదరం ధ్రువీకరణ/అపెండిక్స్-3 తో పరీక్షా కేంద్ర చీఫ్ సూపరింటెండెంట్ కు సుమర్పించాలన్నారు.



అభ్యర్థులు హాల్ టికెట్ లో సూచించిన సూచనలను విధిగా పాటించాలని కలెక్టర్ ఆ ప్రకటన లో పేర్కొన్నారు.

## ప్రభు హై స్కూల్ చట్టాలపై అవగాహన సదస్సు

**చట్టాలను గౌరవిస్తూ, సమాజానికి ఆదర్శవంతంగా ఉండాలి**
**-సూరి కృష్ణ సీనియర్ సివిల్ జడ్జిలి**

సంగారెడ్డి /జహీరాబాద్ /డిసెంబర్ 7 /అక్షరం న్యూస్
మండల లీగల్ సర్వీసెస్ కమిటీ జహీరాబాద్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని స్థానిక మాణిక్ ప్రభు హై స్కూల్ చట్టాలపై అవగాహన సదస్సును సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ సూరి కృష్ణ నిర్వహించి విద్యార్థులకు పలు చట్టాలపై అవగాహన కల్పించారు. న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి చదువుతోపాటు సాధారణ చట్టాలపై అవగాహన కలిగి ఉండడం ఎంతయినా అవసరమని అన్నారు. విద్యార్థులు నిత్యజీవితంలో చిన్న చిన్న సమస్యలు ఎదురుకాకుండా ఉండడానికి, ఒకవేళ సమస్యలువస్తే వాటిని అధిగమించడానికి చట్టాలు తొడ్పాడుతాయని సూచించారు. కార్యక్రమంలో పోక్సో చట్టం, సమాచార హక్కు చట్టం, మోటారు వాహనాల చట్టం, బాలకార్మిక నిర్మూలన చట్టం, బాల్య వివాహ నిరోధక చట్టం, జువైనెల్ జస్టిస్ యాక్ట్, ఉచిత న్యాయసేవా సహాయంపై విద్యార్థులకు తెలియజేసారు. విద్యార్థులందరూ చక్కగా చదువుకొని, ఉన్నత శిఖరాలను అధిరోహించి, చట్టాలను



గౌరవిస్తూ, అవసరమైతే తోటివారికి తెలియజేస్తూ సమాజానికి ఆదర్శవంతంగా ఉండాలని సూచించారు. మీ చుట్టు బాల్య వివాహ బాధితులు, బాల కార్మికులు ఎక్కడైనా ఉన్నట్లు గుర్తిస్తే స్థానిక తహసీల్దార్ లేదా స్థానిక పోలీస్ అధికారికి లేదా మండల లీగల్ సర్వీసెస్ కార్యాలయంలో గాని లేదా 1098 కి ఫోన్ ద్వారా తెలుపవచ్చని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేసారు. ఏ సమాచారం గురించి తెలుసుకోవాలనుకున్న మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కార్యాలయంను సంప్రదించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్ గోపాల్, ప్యానెల్ అడ్వకేట్ రుద్రయ్య స్వామి, రాఘవేందర్ నాయక్, లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్లు, కరెస్పాండంట్ ఎం. వెంకటయ్య, ప్రిన్సిపాల్ ఎం. మధుసూదన్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే





సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ 7 /అక్షరం న్యూస్

మోహన్ రెడ్డి స్వామి గారి ఆహ్వానం మేరకు అయ్యప్ప స్వామి వారి పడి పూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన జహీరాబాద్ శాసనసభ్యులు కోనింటి మాణిక్ రావు ఉమ్మడి మెదక్ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ,ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం,న్యాల్కల్ మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ , మోగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి ,పాక్స్ చైర్మన్ మచ్చేందర్, మాజి కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయ చైర్మన్ నర్సింహ గౌడ్, రాజ్ కుమార్ ,ప్రవీణ్ పాటిల్ ,రాథోడ్ భీమ్ రావు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో రైతు మృతి

సంగారెడ్డి / జహీరాబాద్ / న్యాలకల్ /డిసెంబర్ 7 /అక్షరం న్యూస్

ఉలిగడ్డ పంటకు చెరువు ద్వారా నీరంధించేందుకు వెళ్లిన ఓ రైతు విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన సంఘటన మండలంలోని చినిగెపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. కుటుంబీకులు, హద్నూర్ ఎస్సై చల్లా రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని చినిగెపల్లి గ్రామానికి చెందిన రైతు చల్ల రామ్ రెడ్డి (49) శనివారం ఉదయం గ్రామ శివారులోని తన వ్యవసాయ పొలంలో సాగులో ఉన్న ఉల్లి పంటకు నీరు అందించేందుకు మోర్టర్ ను స్టార్ట్ చేసే ప్రయత్నంలో మోర్టర్ పనిచేయకపోవడంతో చెరువు సమీపంలో ఉన్న విద్యుత్ నియంత్రిక వద్ద మోటార్ అనుసంధానించిన సంబంధించిన విద్యుత్ తీగలను సరిచేస్తుండగా ఒక్కసారిగా విద్యుత్ ప్రమాదానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి ముగ్గురి సంతానం. మృతుడి భార్య చల్ల లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. విద్యుత్ ప్రమాదంలో రైతు మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న మండల విద్యుత్ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. విద్యుత్ ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. మృతి చెందిన రైతు కుటుంబానికి విద్యుత్ శాఖ వారి నుండి ఆర్థిక సహాయం అందించేందుకు తమ వంతుగా కృషి చేస్తామన్నారు. ఈ మేరకు జిల్లా విద్యుత్ శాఖకు రైతు మృతి చెందిన వివరాలను పంపనున్నట్లు తెలిపారు.



## విద్యపై దృష్టి పెట్టండి.. ఇష్టపడి చదవండి..

**ఉన్నత శిఖరాలు అధిరోహించండి..**
**డ్రగ్స్ పట్ల అప్రమత్తంగా ఉండండి..**
**విద్యార్థులపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి**
**ఏఎస్ఆర్ కళాశాల ప్రిన్సిపల్ గోవిందరావు..**



ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 7 (అక్షరంన్యూస్)

విద్యార్థులు విద్యనభ్యసించడంలో విద్య
పట్ల ఇష్టపడి మనసు ఏకాగ్రతతో విద్యను అభ్యసించాలని అల్లూరి సీతారామరాజు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఆర్ గోవిందరావు అన్నారు. స్థానిక ఏ ఎస్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు కళాశాల ప్రిన్సిపాల్ గోవిందరావు అధ్యక్షతన ఆదివారం తల్లిదండ్రులు అధ్యాపకులతో సమావేశం నిర్వహించారు.
ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాల తరగతులకు హాజరయ్యేలా తల్లితండ్రులు శ్రద్ధ వహించాలని అన్నారు. విద్యార్థులు ఇష్టపడి, కష్టపడి చదివినట్లయితే తప్పకుండా విజయం సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని అన్నారు. తద్వారా కళాశాలకు తల్లితండ్రులకు మంచి పేరు తీసుకు వస్తారని తెలిపారు. ఇంటి వద్ద విద్యార్థుల ప్రవర్తన గమనిస్తూ, వారు సెల్ ఫోన్ లకు దూరంగా ఉండేలా చూసుకోవాలి అని అన్నారు పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో కళాశాలలో నిర్వహిస్తున్న స్టడీ అవర్స్ గురించి , ప్రత్యేక తరగతులు గురించి , పరీక్షల్లో వారు సాధించిన మార్కుల గురించి తెలిపారు. సమాజంలో యువత డ్రగ్స్ కు బానిసలు అవుతున్న నేపథ్యంలో విద్యార్థులను కనిపెట్టుకుని వారి ప్రవర్తన పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. కళాశాలలో చదువుతో పాటుగా సాంస్కృతిక , క్రీడా పోటీల నందు కూడా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా , జాతీయ స్థాయిలో కళాశాల విద్యార్థుల సాధించిన విజయాలను ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గుర్తు చేశారు. గత సంవత్సరం టాపర్స్ వివరాలు , ఈ విద్యా సంవత్సరం జరగబోయే పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయుటకు రూపొందించిన 90 రోజుల యాక్షన్ ప్లాన్ వివరాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లితండ్రులు మాట్లాడుతూ ఈ కళాశాల నందు మా బిడ్డలను చదివిస్తున్నందుకు గర్వపడుతున్నామని అన్నారు కళాశాల నిర్వహణ పట్ల పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ నాయకులకు ఘన సన్మానం

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /డిసెంబర్ -08(అక్షరం న్యూస్ )

యువజన కాంగ్రెస్ విభాగంలో ఎన్నికైన నాయకులను ముస్తాబాద్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి శాలువాలతో సన్మానించి అభినందించారు యువజన జిల్లా ప్రధాన కార్యదర్శిగా గూడెం గ్రామానికి చెందిన బొప్ప దామోదర్, ముస్తాబాద్ పట్టణానికి చెందిన తాళ్ల విజయ్ రెడ్డి, యువజన కాంగ్రెస్ ముస్తాబాద్ మండల అధ్యక్షులుగా రంజాన్ నరేష్ అత్యధిక మెజారిటీలతో గెలవడం చాలా సంతోషకరమన్నారు
యువజన కాంగ్రెస్ విభాగంలో మరింత కష్టపడుతూ ప్రభుత్వ అమలు చేసే పథకాలను ప్రజల్లో తీసుకెళ్లి ప్రతిపక్షాన్ని అడ్డుకోవాలి అని అన్నారుఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మా విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు నాయకులకు ధన్యవాదాలు ఇకపై మరింత కష్టపడి పార్టీ బలోపేతాని కృషి చేస్తాం అన్నారు
ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గజ్జెల రాజు. మాజీ జడ్పీటీసీ గుండం నర్సయ్య, అంజన్ రావు. ఉచ్చిడి బాల్ రెడ్డి.భాను తదితరులు పాల్గొన్నారు



# ఆయిల్ ఫామ్ సాగు ద్వారా అధిక లాభాలు

..., తొలి నాలుగేళ్లలో అంతర్ పంటల సాగు ... పామాయిల్ సాగు ప్రభుత్వం ప్రోత్సాహకాలు ... పెద్దపల్లి డివిజన్ అర్టికల్చర్ ఆఫీసర్ మహేష్







**పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 7 అక్షరం న్యూస్**

ఆయిల్ ఫామ్ సాగు ద్వారా అధిక లాభాలు ప్రార్ధించవచ్చని రైతులు ఆయిల్ ఫామ్ సాగుపై ప్రత్యేక దృష్టి సారించాలని పెద్దపల్లి డివిజన్ హార్టికల్చర్ అధికారి మహేష్ సూచించారు. ఆయిల్ ఫామ్ సాగుచేసిన నాలుగో సంవత్సరం నుండి పంటల లాభాలను రైతులు పొందవచ్చని ఈ మధ్యకాలంలో అంతర పంటల ద్వారా ప్రత్యామ్నాయ మార్గాలు ఉంటాయని ఆయన తెలిపారు. అమ్మాయిలు పంటలు సాగు చేసే రైతులకు ప్రభుత్వం అనేక ప్రోత్సాహాలు అందిస్తున్నాయని ఆయన తెలిపారు. పామాయిల్ పంటల సాగు విషయంపై అక్షరం ప్రతినిధితో మహేష్ వివరాలు వెల్లడించారు. ఆయన మాటల్లోనే..... పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలోని దాదాపుగా 7 మండలాలు పెద్దపల్లి గ్రామీణ%శీ% శ్రీరాంపూర్,ఓదెల, సుల్తానాబాద్, జూలపల్లి, ఎలిగేడు,మరియు ధర్మారం మండలాలలో దాదాపుగా 1500 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు చేపడుతున్నారు ప్రస్తుతం పామాయిల్ గెలల ధర గణనీయంగా పెరిగింది. టన్ను గెలల ధర 20,413/- రూపాయలు పామాయిల్ సాగు చేసి మూడు సంవత్సరాల వరకు నిర్వహణ చేపట్టి 25 నుండి 30 సంవత్సరాల వరకు లాభాలను అందించే పంట. ఉద్యాన శాఖ ద్వారా ఎకరాకు రూ.4200/- చొప్పున నాలుగు సంవత్సరాల వరకు సంవత్సరానికి ఒకసారి పామాయిల్ పంట నిర్వాహణ రూ.2100/- మరియు అంతర పంటల సాగు రూ.2100/- మొత్తం రూ.4200/- రాయితీ ఇచ్చి ప్రోత్సహిస్తుంది అదేవిధంగా మొక్కలను సబ్సిడీపై అందజేస్తుంది పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని 7 మండలాలలోని వివిధ గ్రామాల రైతులు పామాయిల్ సాగు చేస్తూ అంతర పంటగ టమాట,వంగ మిరప పసుపు కాలీఫ్లవర్ మల్చింగ్ విధానం కూడా అనుసరించి మంచి లాభాలను పొందుతున్నారు.

## కమీషనరేట్ ఆర్మడ్ హెడ్ క్వార్టర్స్ ని తనిఖీ చేసిన అడిషనల్ డీసీపీ అడ్మిన్ .

క్రమశిక్షణ తో కష్టపడితేనే జీవితంలో ఉన్నత స్థానంలో ఉంటారు ఏమైనా సమస్యలుంటే నేరుగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావచ్చు: అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి ఆదేశాల మేరకు ఈ రోజు అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు రామగుండం పోలీస్ కమీషనరేట్ అర్మడ్ హెడ్ క్వార్టర్స్ లో వార్షిక తనిఖీ లలో భాగంగా సాయుధ ధళ పోలీసుల సమీకరణ కవాతు కి ముఖ్య అతిథి గా హాజరై గౌరవ వదనం స్వీకరించి తరువాత ఆర్మ్ డ్ రిజర్వ్/ సాయుధ దళాల సిబ్బంది టర్న్ అవుట్ పరిశీలించి కొంతమంది సిబ్బంది కి రివార్డ్ ప్రకటించడం జరిగింది. అనంతరం సెర్మోనల్ డ్రిల్ సిబ్బంది ప్రదర్శించిన పరేడ్ పరిశీలించారు. తరువాత సిబ్బంది తో మాట్లాడి సిబ్బంది యొక్క సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. సిబ్బంది చెప్పిన సమస్యలను మరియు పోలీస్ వెల్ఫేర్ లను కూడా త్వరలో పరిష్కారించడం జరుగుతుంది అని తెలిపారు. ఏఆర్ సిబ్బంది ఒక్క ఏఆర్ డ్యూటీనే కాకుండా సివిల్ సిబ్బంది కి సహాయం గా విధులు చేస్తున్నారన్నారు. క్రమశిక్షణతో పనిచేస్తూ ఆ రంగాలకు మంచి పేరు తెస్తున్నారన్నారు. లా అండ్ ఆర్డర్ పోలీసులతో సమానంగా పని చేస్తున్నారన్నారు. ఏమైనా సమస్యలుంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావలన్నారు. క్రమశిక్షణ తో కష్టపడితేనే జీవితంలో ఉన్నత స్థానం లో ఉంటారన్నారు. అనంతరం ఆర్మడ్ హెడ్ క్వార్టర్స్, ఆర్ఐ ఆఫీస్, రికార్డ్స్, బెల్లఫ్ ఆర్మ్స్, బీడీ టీమ్, డాగ్ స్క్వాడ్ లను తనిఖీ చేశారు. సిబ్బంది డ్యూటీ ల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ ఏసిపి ప్రతాప్ , ఆర్ఐ లు దామోదర్, శ్రీనివాస్, మల్లేశం, సంపత్, ఆర్ ఎస్ఐ లు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమానికి ప్రభుత్వం చేయూత

### -రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇచ్చింది మా ప్రభుత్వమే... శాసనసభ్యులు వైద్యులు భూక్య మురళి నాయక్.

**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ డిసెంబర్ 7.**

రాష్ట్రంలో రైతు సంక్షేమానికి చేయూతను అందించింది తమ ప్రభుత్వమేనని శాసనసభ్యులు వైద్యులు భూక్య మురళి నాయక్ అన్నారు. ప్రజా పరిపాలన విజయోత్సవంలో భాగంగా నియోజకవర్గంలోని కేసముద్రం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో ఇందిర శనివారం మహిళా శక్తి క్యాంటీన్ ని శాసనసభ్యులు వైద్యులు భూక్య మురళి నాయక్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ రైతును రాజుగా చేయడమే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతు సంక్షేమ కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. ఏకకాలంలో రైతులకు రూ.. రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత తమ ప్రభుత్వాన్ని వినని తెలిపారు. గత ప్రభుత్వాలు రైతులను ఆదుకోవడంలో విఫలమయ్యాని విమర్శించారు. రైతు రుణమాఫీని చేస్తామని చెప్పి ఏ విధంగా వ్యవహరించిందో ప్రజలందరికీ తెలిసిన విషయమేనని అన్నారు. తమ ప్రభుత్వం ఆ విధంగా కాకుండా ఎన్నికల హామీల్లో చెప్పిన విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ రాష్ట్రాన్ని పురోగతిలో పైనిస్తుందని అన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి అయిన సందర్భంగా విజయోత్సవాలు భాగంగా మహిళలకు, రైతులకు మరెన్నో పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ వసంతరావు, మండల



కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అన్నం నాగేశ్వరరావు, డిసిసి ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, బండారు వెంకన్న, బండారు దయాకర్, దస్రు నాయక్, కదిర సురేందర్, వేముల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అన్నం గణేష్, బానోత్ చిన్న వెంకన్న, ఎంపీడీవో క్రాంతి కుమారి, మార్కెట్ కార్యదర్శి, అధికారులు సిబ్బంది జిల్లా, మండల పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ క్రేజ్ వీల్స్ వినియోగిస్తే వాహనాల సీజ్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

మొదటి సారి పట్టుపడితే వేయి రూపాయల జరిమానా, రెండవసారి వాహనం సీజ్ క్రేజ్ వీల్స్ వినియోగం వల్ల రోడ్లకు నష్టం వాటిల్లుతుంది



**పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ -07 అక్షరం న్యూస్**

ట్రాక్టర్ క్రేజ్ వీల్స్ వినియోగిస్తే వాహనాల సీజ్ చేయడం జరుగు తుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వరి నాట్లు వేసే సీజన్ నేపథ్యంలో ట్రాక్టర్ వాహనాలను రోడ్ల పై క్రేజ్ వీల్స్ తో నడుపడం వల్ల రోడ్లు నష్టానికి గురవుతున్నాయని , రోడ్ల పై క్రేజ్ వీల్స్ తో ట్రాక్టర్ నడపడం మొదటిసారి గమనిస్తే 1000 రూపాయల జరిమానా, రెండవసారి గమనిస్తే వాహనం సీజ్ చేయడం జరుగుతుందని, క్రేజ్ వీల్స్ తో ట్రాక్టర్ రోడ్ల పై నడుపవద్దని కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## కార్మికులకు అధికారులకు మధ్య 942 సంవత్సరాల వేతన వ్యత్యాసం ఉంది

ఈ వ్యత్యాసాలు తగ్గించాలి... హెచ్ఎంఎస్ నేత సుదర్శన్ రావు




**జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ప్రస్తుతం భారతదేశంలో ఒక అత్యున్నత అధికారికి ఒక సగటు కార్మికునికి మధ్య వేతనం వ్యత్యాసం 942 సంవత్సరాలు ఉందని హెచ్ఎంఎస్ జాతీయ కార్యదర్శి ఎస్ సుదర్శన్ రావు అన్నారు. ఎన్టిపిసి శ్రీమయి గ్రాండ్ హొటల్లో శనివారం హెచ్ఎంఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ ఉపేందర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా సుదర్శన్ రావు పాల్గొన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ సగటు కార్మికుల వేతనం కనీసం 85వేల రూపాయలు ఉండాలని కోరారు అప్పుడే ఈ వ్యత్యాసం తగ్గుతుందని తెలిపారు వేతనం తక్కువ వచ్చిన వారికి ఎక్కువ వచ్చిన వారికి బయట సరుకుల ధరలు ఒకేలా ఉన్నాయని ఆయన గుర్తు చేశారు దేశంలోని 140 కోట్ల జనాభాలో 54 కోట్ల మంది కార్మికులు ఉన్నారని అన్నారు కేంద్ర ప్రభుత్వం నాలుగు కోడ్లను అమలు చేస్తూ ఏకపక్షంగా కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. బి ఎం ఎస్ మినహా అన్ని కార్మిక సంఘాలు కలిసి కోడులకు వ్యతిరేకంగా పోరాడుతున్నాయని అన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ కేంద్రంలో బిజెపి కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని అన్నారు పని గంటలు పెంచాలని ప్రయత్నిస్తున్నారని చెప్పారు. నిత్యవసర వస్తువులు ఇల్లు వైద్యం ఇతర వస్తువుల ధరలను దృష్టిలో ఉంచుకొని వేతనాలు పెంచాలని అప్పుడే అందరూ సమాన స్థాయిలో ఉంటారని అన్నారు నెలకు పదివేల రూపాయలతో కూడా పేద కార్మికులు బతుకుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అధ్యక్షత వహించిన సిహెచ్ ఉపేందర్ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడు నాయన నరసింహారెడ్డి అస్తమించిన తర్వాత మళ్ళీ హెచ్ఎంఎస్ ను అన్ని జిల్లాల్లో విస్తరించడానికి రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు జిల్లా సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్మికుల్లో హెచ్ఎంఎస్ పట్ల ఎంతో ఆదరణ ఉందని నిజాయితీగా పనిచేసే ఏకైక కార్మిక సంఘం హెచ్ఎంఎస్ మాత్రమేనని అన్నారు ఈ సమావేశంలో ఒక నరసయ్య కుమారస్వామి రామారావు ఈశ్వర ప్రసాద్ గొల్లపల్లి శ్రీనివాస్

## క్షయ వ్యాధి లక్షణాలపై విస్తృతమైన అవగాహన కల్పించాలి

..... జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి




**పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ -07 అక్షరం న్యూస్**

క్షయ వ్యాధి లక్షణాల పై విస్తృతమైన అవగాహన కల్పించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి అన్నారు.శనివారం గర్రెపల్లి పి.హెచ్.సి లో సమావేశ మందిరంలో నిక్షయ్ శిబిరం కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి ప్రారంభించి నిక్షయ శిబిరం వాహనం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా లిజిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి మాట్లాడుతూ,లి క్షయ వ్యాధి లక్షణాల గురించి అవగాహన పెంచుకొవాలని అన్నారు . తెమడ తో కూడిన దగ్గు, తెమడలో రక్తం పడడం, ఛాతిలో నొప్పి, జ్వరం, బరువు తగ్గడం, ఏదైనా శరీర భాగంలో గుల్లలు అనగా వాపు ఏర్పడడం, రాత్రిపూట చెమటలు, అలసట లేదా నీరసం, గతంలో ఏమైనా ఆరోగ్య సమస్యలు వచ్చినచో, శరీర ఆరోగ్యంలో ఆకస్మిక మార్పులు ఏర్పడి నచో వెంటనే స్థానిక ఆరోగ్య సిబ్బందిని గాని లేదా ఆరోగ్య కేంద్రాన్ని గాని సంప్రదించి క్షయ వ్యాధి పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. నిక్షయ శిబిరాలను ప్రతి గ్రామంలో నిర్వహిస్తామని ఆ గ్రామంలోని ప్రమాదకర సమూహము (హైరిస్క్ గలవారు) అంటే పూర్వము క్షయ వ్యాధి సోకి తగ్గిన వారు, క్షయ వ్యాధి సోకిన వారి కుటుంబ సభ్యులు, పోషకాహార లోపం గలవారు, మధుమేహం కలవారు, హెచ్ఐవి సోకిన వారు మరియు 60 సంవత్సరముల వయసు పడిన వారందరికి క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తామని అన్నారు.క్షయ వ్యాధి సోకినవారు ప్రోటీన్ ఎక్కువగా ఉండే పోషకాహారాలు పప్పు దినుసులు, చిక్కుడు, కోడి గుడ్డు ముఖ్యంగా మైసూర్ పప్పు లాంటివి ఆహారంగా తీసుకోవాలని అన్నారు.ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, చైర్మన్, కన్వీనర్ శ్రీ కావేటి రాజగోపాల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీ వెంకటేశ్వరరావు మరియు ఎక్స్ క్యూటివ్ మెంబర్, శ్రీ డి.వి.ఎస్ మూర్తి గారు మాట్లాడుతూ గతంలో క్షయ వ్యాధి సోకిన (37) మందికి పోషక ఆహార బాస్కెట్స్ (6) నెలలు అందించామని ఇప్పుడు కూడా సహకరిస్తామని అన్నారు.డబ్లు. హెచ్. ఓ. కన్సల్టెంట్ డాక్టర్ విష్ణు మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యం క్షయ వ్యాధి నివారణకు అవసరమని మరియు నిక్షయ్ వాహనం తెమడ పరీక్షలను టి-హబ్ కు తరలించుటకు మరియు అవసరమైన వారిని ఎక్స్-రే కేంద్రమునకు తరలించుటకు నిక్షయ వాహన సేవలను వినియోగించుకొని టిబి రహిత సమాజాన్ని నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్షయ వ్యాధి నిర్మూలన ప్రోగ్రాం అధికారి డా. కె. వి. సుధాకర్ రెడ్డి, డిప్యూటీ డి. ఎం. హెచ్. ఓ. లు డా. రవిసింగ్, డా. బి. శ్రీరాములు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గర్రెపల్లి, వైద్యాధికారి డాక్టర్ అనుదీప్ మరియు సూపర్వైజర్లు, ఏ. ఎన్. ఎం. లు, ఆశాలు క.జి.బి.వి. ఒకేషనల్ విద్యార్థులు మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

పే స్కేల్ ను అమలు చేయాలి.



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ డిసెంబర్ 7.**

సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని తక్షణమే పే స్కేల్ ను అమలు చేయాలని సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మహంకాళి వీరన్న ప్రభుత్వాన్ని కోరారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ శనివారం జిల్లా కేంద్రంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట రిలేదీక్ష చేపట్టారు. వారి దీక్షలకు తెలంగాణ రాష్ట్ర యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఏ మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శి యాకోబు లు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి. గతంలో చెప్పిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నెల రోజుల్లో ఎస్ ఎస్ ఏ ఉద్యోగుల సమస్య పరిష్కరించి వారి కుటుంబాల్లో వెలుగులు నింపుతాము అని చెప్పిన ముఖ్యమంత్రి పదవి చేపట్టి ఒక ఏడాది కాలం పూర్తి అయ్యింది, అయినా ఇంకా వారి సమస్యకు పరిష్కారం చూపించలేదు.విద్యావ్యవస్థలో కీలంగా ఉంటూ క్షేత్ర స్థాయిలో కీలక పాత్ర పోషిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల కు ఖచ్చితంగా న్యాయం జరిగే వరకు అండగా ఉంటాం అని హామీ ఇచ్చారు. రాష్ట్రం లో అన్ని సమస్యలు పరిష్కరిస్తున్న ముఖ్యమంత్రి విద్యావ్యవస్థలో కీలకంగా ఉన్న వీరిని ఎందుకు పట్టించుకోవట్లేదు ప్రశ్నించారు. అతిత్వరలో ఎస్ ఎస్ ఏ ఉద్యోగుల సమస్యను పరిష్కరించకుంటే భవిష్యత్తులో వీరికి అండగా ఉంటూ పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. రెండవ రోజు దీక్షలో వివిధ శాఖలలో విధులు నిర్వహిస్తున్న ప్రైవేట్ ఉద్యోగుల సంఘం నాయకులు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ఒక సంవత్సరంలో వందల కోట్ల అభివృద్ధి పనులు ఇంతవరకు ఎవరైనా చేశారా...

### ఎమ్మెల్యే మక్కాన్సింగ్ ప్రశ్న ఇద్దరు వచ్చారు పోయారు... ఇల్లు మాత్రం రాలేదులబ్ధిదారులు సంబరాలు చేసుకున్నారు... ఏళ్ల తరబడి ఏడుస్తూ ఉన్నారు



జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు శనివారం ఎన్టిపిసి లక్ష్మీనరసింహ గార్డెన్ లో లక్కీ డ్రా ద్వారా ఇల్లు కేటాయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ హాజరయ్యారు. 660 ఇళ్ళను ఎంపికైన లబ్ధిదారులకు వారి సమక్షంలో లక్కీ డ్రా తీసి ఇంటి నెంబర్లు అందజేశారు. మల్కాపూర్ లో పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ను తొలుత 23 మంది వికలాంగులకు గ్రౌండ్ ఫ్లోర్లో లక్కీ లాటరీ ద్వారా ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ మాట్లాడుతూ ఇల్లు కేటాయిస్తున్నామని అంటూ గతంలో ఇద్దరు చిట్టీలు తీయడం లబ్ధిదారులు తమ పేర్లు రాగానే సంబరాలు చేసుకోవడం.. అవి ఏమాత్రం రాకపోవడంతో ఏడుస్తూ కూర్చోవడం పరి పాట అయిందని అన్నారు. అహనా పెళ్ళంట సినిమాలో కోడి వేలాడదీసి చికెన్ తింటున్నట్టుగా లబ్ధిదారులను మోసగించారని అన్నారు. గత పది సంవత్సరాలలో ఈ ఇళ్ల నిర్మాణం పూర్తి చేయడంలో గత ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. వచ్చే ఏడాదికి 1000 ఇల్లు అందజేసే కార్యక్రమం తీసుకుంటానని అన్నారు. ఇప్పటికే ఒకటి రెండు ఇండ్ల ఉన్నవారికి ఇవ్వడం కుదరదని నిజంగా ఇల్లు లేని నిరుపేదలకే ఈ ఇల్లు దక్కాలని అన్నారు. ఇప్పటికైనా ఎవరైనా నెంబర్లు కేటాయించిన వారి వద్దకు వచ్చి డబ్బులు అడిగితే ఇవ్వరు ఇవ్వవద్దని అలాంటి వారిపై పోలీస్ ఫిర్యాదు చేయాలని సూచించారు. 30 వేల కోట్లతో ఎన్ టి పి స లో 2400 మెగావాట్ల మూడు యూనిట్లు తీసుకొస్తున్నామని చెప్పారు. రామగుండం నియోజకవర్గం లో అటు ఎఫ్సీఐ ఎన్టిపిసి సింగరేణి జెన్కో పరిశ్రమలు భూములు వేల ఎకరాలు తీసుకోవడం వల్ల ప్రభుత్వ భూమి ఏమీ మిగలలేదని అన్నారు. ప్రైవేట్ గా ఉన్న కొంచెం భూమి హైదరాబాద్ తరహాలో గజానికి 20 30 వేలు పలుకుతున్నదని చెప్పారు. ఇలాంటి తరుణంలో సామాన్యులకు ఇల్లు కట్టుకోవడం దుర్భరంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. క్రమక్రమంగా కాంగ్రెస్ పార్టీ అందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇస్తుందని హామీ ఇచ్చారు. రామగుండంలో రోడ్ల వెడల్పు, బిల్డింగ్లు విద్యాలయాలు ఉపాధి సంస్థలు విద్యుత్ పరిశ్రమలు తీసుకువస్తూ వందల కోట్ల అభివృద్ధి పనులు చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీది అని అన్నారు. రోడ్ల కోసం 61 కోట్ల 50 లక్షలు రూపాయలు ఆర్ఆర్బీ నుంచి తీసుకువచ్చానని అన్నారు. ప్రైవేటుకు వెళ్లకుండా ప్రభుత్వ ఆసుపత్రిని ఆధునికరిస్తున్నామని నర్సింగ్ స్కూల్ తీసుకొచ్చామని అన్నారు. అంతర్గంలో 150 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని చెప్పారు. రామగుండంలో విమానాశ్రయం తెచ్చే ప్రయత్నం జరుగుతుందదని ఈఎస్ఐ హాస్పిటల్ 150 కోట్లతో త్వరలోనే కట్టబోతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఆర్డీవో రామగుండం ఎమ్ఆర్ఓ కుమారస్వామి నగర మేయర్ బంగి అనిల్ కుమార్ గోదావరిఖని ఏసీపీ రమేష్ కార్పొరేటర్లు మహంకాళి స్వామి పెద్దెల్లి ప్రకాష్ తేజస్విని ముస్తఫా శ్రీనివాస్ అసిఫ్ పాషా పాత పెల్లి ఎల్లయ్య దీటి బాలరాజు సుదర్శన్ భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. కాగా ఎలాంటి గందరగోళం జరగకుండా ఫంక్షన్ హాల్ వద్ద గట్టి పోలీసు బందోబస్తు నిర్వహించారు. అడుగడుగునా తనిఖీలు చేస్తూ లబ్ధిదారులను లోపలికి పంపించారు.

## జాతీయ పురస్కారానికి మాజీ ఎంపీటీసీ దేవి స్రవంతి లక్ష్మీ నరసయ్య......

జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్



దళిత సాహిత్య అకాడమీ న్యూఢిల్లీ క్రాంతి కార్ సావిత్రిబాయి పూలే అవార్డుకు..కన్నాల మాజీ ఎంపీటీసీ దేవి స్రవంతి లక్ష్మీ నరసయ్య ఎంపికయ్యారు. గత రెండున్నర దశాబ్దాల నుంచి ప్రజాసేవలో నిమగ్నమై. పేదవారికి ఉచిత విద్య... సంవత్సరం పాటు టీచరుగా ఉచితంగా విద్యార్థులకు అందించారు. పేదవారి పెళ్లిళ్లకు సహాయం చేయడం, దళిత పేద విద్యార్థులకు ఫీజులు కట్టడం.. అంబేద్కర్ ఆలోచన విధానంతో రాజ్యాధికారం అనేది ప్రధాన తాళపు చెవి అని కన్నాలఎంపీటీసీగా సీటులో విజయం సాధించి ప్రజాభిమానం సంపాదించారు... నేత్రదానము పట్ల అవగాహన కల్పించి నేత్రదానం చేసేలా కుటుంబాలను ఒప్పించారు... తన ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపులు నిర్వహించారు. తన అత్తమ్మ మామల పేరు మీద చలివేంద్రములు స్థాపించడం జరిగింది. అన్నదానాలు చేయడం.. అలాగే సాంస్కృతిక సేవా భక్తి రస ప్రధాన కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్న మహిళగా పేరు సంపాదించారు.. తెలంగాణ ఉద్యమంలో తన పాత్ర మరువలేనిది... తన భర్త పోలీస్ ఉద్యోగానికి రాజీనామా చేసినప్పుడు తెలంగాణ ఉద్యమమే గొప్పదని భర్త అడుగుజాడల్లో నడిచిన గొప్ప ధైర్యశాలి... అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం.. ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం.. తన భర్తకు ఉద్యోగం కల్పించకపోయినా కనికరించకపోయిన.. కుటుంబాన్ని ముందుకు తీసుకెళుతున్న నడిపిస్తున్న గొప్ప నాయకురాలికి ఈ అవార్డు రావడం పట్ల బంధువులు మిత్రులు. ప్రజాప్రతినిధులు స్నేహితులు అందరూ చాలా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించాలి



రామగిరి (పెద్దపల్లి జిల్లా) డిసెంబర్ 07 అక్షరం న్యూస్:

యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని డైరెక్టర్ఇ ఎం మరియు ఆపరేషన్స్ డి.సత్యనారాయణ రావు అన్నారు.శనివారం అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ ఆవరణలో 11 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన విశ్రాంతి గదిని, అలాగే నూతనంగా సుమారు 22 కోట్ల రూపాయలతో కొనుగోలు చేసిన జిసిఎల్ 215 కు చెందిన రెండు ఎఫ్ బి ఎల్ (డీజిల్) యంత్రాలను డైరెక్టర్ ఇ%ఢ%ఎం మరియు ఆపరేషన్స్ డి.సత్యనారాయణ రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించుకోవాలని అన్నారు. సింగరేణి సంస్థ ఉద్యోగుల సంక్షేమానికి వెనుకాడదని ఈ విశ్రాంతి గదిని ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని, బొగ్గు ఉత్పత్తికి ఎటువంటి ఆటంకం కలగకుండా చూసుకోవాలని, భద్రతతో కూడిన ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణా సాధించడానికి ఉద్యోగులు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు, కార్పోరేట్ భూగర్భ గనుల విభాగం జనరల్ మేనేజర్ రఘురాం రెడ్డి, గుర్తింపు సంఘం జనరల్ సెక్రటరీ కె.రాజుకుమార్, డిప్యూటి జనరల్ సెక్రటరీ వై.వి.రావు, ప్రాతినిధ్య సంఘం బ్రాంచ్ సెక్రెటరీ సత్రం సమ్మయ్య, ఏరియా ఇంజినీర్ యాదయ్య, ప్రాజెక్ట్ ఆఫీసర్ కొలిపాక నాగేశ్వరరావు, మేనేజర్ కోరెం జనార్ధన్, ప్రాజెక్ట్ ఇంజనీర్ టి.రఘురాం, సివిల్ డిజియం బి.రాజేంద్రకుమార్, అధికారులు వేణు కుమార్, రవిచంద్ర, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల ఫిట్ కార్యదర్శులు కె.శ్రీనివాస్, మందల కొమురయ్య, పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలని డిమాండ్

### చేస్తూ డిసెంబర్ 13న చలో అసెంబ్లీ -అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులు తరలిరావాలని పిలుపులి.

జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్




కొత్తగూడెంలో ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో సింగరేణి వ్యాప్తంగా కాంట్రాక్టు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సుదీర్ఘంగా చర్చించడం జరిగింది.సింగరేణిలో పనిచేస్తున్న 30 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచాలని ఇప్పటికే అనేక సంవత్సరాలుగా అనేక పోరాటాలు సమ్మెలు నిర్వహించాం. గత ప్రభుత్వ కాలంలో ఒక్క పైసా వేతనం కాంట్రాక్ట్ కార్మికులకు పెంచలేదు. గత అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచుతామని అధికారంలోకి వచ్చే నెల రోజుల్లో అమలు చేస్తామని హామీ కూడా ఇచ్చింది. అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయినప్పటికీ నీ వేతనాలు పెంచలేదు. లాభాల్లో మాత్రం 5000 రూపాయలు కాంట్రాక్ట్ కార్మికులకు ఇచ్చి అల్ప సంతోషాన్ని మాత్రమే ఇచ్చింది. సింగరేణిలో 20 సంవత్సరాల కు పైగా పనిచేస్తున్న లోడింగ్ అన్లోడింగ్ నర్సరీ సులభ లాంటి ఎన్నో విభాగాల కాంట్రాక్టు కార్మికులకు ఇప్పటికీ కనీస వేతనాలు వర్తించడం లేదు. వారిని సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులుగా యాజమాన్యం గుర్తించడం లేదు వారికి కనీస వేతనాలు సీఎం పిఎఫ్ బోనస్ లాంటి కనీస హక్కులను సైతం అమలు చేయడం లేదు. ఖాళీగా ఉన్న సింగరేణి క్వార్టర్లను కాంట్రాక్ట్ కార్మికులకు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత అనేకసార్లు ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు కామ్రేడ్ గుమ్మడి నరసయ్య నేతృత్వంలో ప్రభుత్వానికి, గౌరవ మంత్రులకు ఎమ్మెల్యేలకు అనేకసార్లు వినతి పత్రం ఇచ్చాం. వేతనాలు పెంచాలని విజ్ఞప్తి చేశాం. అయినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం వేతనాలు పెంచుతామని అంటున్నావే తప్ప ఇంతవరకు వేతనాలు పెంచే చర్యలు మాత్రం చేపట్టడం లేదు. ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సింగరేణి వ్యాప్తంగా నవంబర్ 24 నుంచి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. స్థానిక ఎమ్మెల్యేలకు స్థానిక అధికారులకు స్థానిక జనరల్ మేనేజర్లకు వినతి పత్రాలు ఇచ్చే కార్యక్రమాలు నిర్వహించాము. వేతనాలు పెంచాలని కింది స్థాయి నుంచి పై స్థాయి వరకు సింగరేణి వ్యాప్తంగా అన్ని విభాగాల అధికారులకు విజ్ఞప్తి చేశాం. లిఈ క్రమంలోనే డిసెంబర్ 13న అసెంబ్లీలి సమావేశాలు నడుస్తున్న సందర్భంగా సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచాలని సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చలో అసెంబ్లీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. ఈ కార్యక్రమానికి సింగరేణి వ్యాప్తంగా అన్ని విభాగాల కాంట్రాక్టు కార్మికులు హాజరై జయప్రదం చేయాలని రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి చేసింది.ఈ సమావేశంలో టి యు సి ఐ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. సూర్యం, రాష్ట్ర అధ్యక్షులు ఎస్కే యాకూబ్ షావలి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి సిహెచ్ సతీష్, రాష్ట్ర కోశాధికారి పుల్లయ్య, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి చంద్రశేఖర్, శరత్, వెంకన్న, కోయ్యడ శంకర్ మాట్ల సమ్మయ్య, పులిపాక రాజేందర్, ఎర్రల సారయ్య తదితరులు పాల్గొన్నారు

## ఎన్ టి పి సి లో భక్తిశ్రద్ధలతో శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారికి అభిషేకం



జ్యోతి నగర్, ఎన్ టి పి సి డిసెంబర్7 : పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

సుబ్రహ్మణ్యం షష్టి సందర్బంగ ఎన్ టి పి సి, పి టి ఎస్ వైకుంఠపురం లోని హరి హర దేవాలయం ప్రాంగణంలోని శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ శ్రీ బ్రహ్మశ్రీ రాంపల్లి వామన శర్మ శనివారం అభిషేకం చేసి ప్రత్యేక పూజలు చేశారు. అని అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ సభ్యుడు జనగామ తిరుపతి తెలిపారు. మార్గశీర్ష మాసంలో శుక్ల పక్షంలో వచ్చే షష్ఠి తిథికి సుబ్రహ్మణ్య షష్ఠి అని పేరు అని వేదపండితులు వామన శర్మ గారు మాట్లాడుతు అన్నారు. శివపురాణంలో వేదవ్యాసుడు, నందీశ్వరుడికి షష్ఠి రోజు కుమారస్వామి ఆవిర్భావ ఘట్టం శ్రవణం చేయడం వల్ల ఎటువంటి సత్ఫలితాలు కలుగుతాయో వివరించారు. ఈపూజా కార్యక్రమంలో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ సభ్యుడు జనగామ తిరుపతి, అయ్యప్ప దేవాలయ మెంబర్ పొలినేని సంపత్ రావు, అయ్యప్ప స్వాములు యార రాము స్వామి, వేణు గోపాల్ స్వామి , భరత్ స్వామి, రజనికాంత్ స్వామి, సూర్య స్వామి తో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఆర్.జి-3, ఎపిఎ ఏరియాలో దివ్యాంగుల దినోత్సవ వేడుకలు



రామగిరి (పెద్దపల్లి జిల్లా) డిసెంబర్ 07 అక్షర న్యూస్

సింగరేణి రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక సి.ఈ.ఆర్ క్లబ్ నందు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని దివ్యాంగుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ వేడుకల్లో భాగంగా గోదావరిఖని మనో చైతన్య సంస్థ, పరిసర గ్రామాలు, పాఠశాలల నుండి హాజరైన దివ్యాంగులకు మ్యూజికల్ చైర్, బాల్ ఇన్ ద బాస్కెట్, త్రో బాల్ మొదలగు ఆటల పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో దివ్యాంగులు పాటలు పాడుతూ, నృత్య ప్రదర్శనలు చేసి అందరినీ అలరించారు.ఇట్టి కార్యక్రమానికి డైరెక్టర్ ఇ,ఎం మరియు ఆపరేషన్స్ డి.సత్యనారాయణ రావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ భగవంతుడు సృష్టించిన ప్రపంచంలో అందరు సమానమని, దివ్యాంగులను చిన్నచూపు చూడకూడదని అన్నారు. వివిధ క్రీడల్లో పాల్గొని గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. అలాగే వేడుకల్లో పాల్గొన్న దివ్యాంగులందరికి కూడా జ్ఞాపికలను అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన భోజన కార్యక్రమం లో భాగంగా దివ్యాంగులందరికి భోజన వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు, కార్పోరేట్ భూగర్భ గనుల విభాగం జనరల్ మేనేజర్ రఘురాం రెడ్డి, రామగుండం-3 ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ గుంజపడుగు రఘుపతి, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు డి.టి.రావు, బి.శ్రీనివాస్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, గౌరవ కార్యదర్శి వడ్లకొండ సునీల్ ప్రసాద్, మనో చైతన్య సంస్థ ఇంచార్జ్ కృష్ణ కుమార్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ నరసింహరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీల ఆత్మ బంధువు బి. డి.శర్మ..



ములుగు/నూగూరు వెంకటాపురం/డిసెంబర్ 7/ అక్షరం న్యూస్:-

ఆదివాసుల హక్కులు,చట్టాలు అమలు చేయా లని ఉద్యమించి ప్రభుత్వ నిర్బంధాలను సైతం ఎదుర్కొని ఆదివాసీల పక్షాన పోరాడిన మహో న్నత వ్యక్తి ఆదివాసీల ఆత్మ బంధువు బ్రహ్మదేవ్ శర్మ అని ఆదివాసీ సంఘాల జేఏసీ నాయకులు అన్నారు.శనివారం ఆదివాసీ సంఘాలజాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో బి.డి.శర్మ 9వ వర్ధంతి వేడుకలను మండల కేంద్రంలోని విశ్రాంతి భవనం ఆవరణలో ఘనంగా నిర్వ హించారు.ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం పూనెం ప్రతాప్ అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో పాల్గొని నాయకులు మాట్లాడారు.ఆదివాసీలకు స్వయం పాలన కావాలని నాటి ప్రభుత్వాలపై సుదీర్ఘ పోరాటం చేశారని అన్నారు.ఆదివాసీల ఆత్మ బంధువును కోల్పోవడం బాధాకరం అన్నారు.మొట్టమొదటి ఎస్సి,ఎస్టీ కమిషన్ చైర్మన్ గా పని చేసి రూపాయి జీతం తీసుకున్న గొప్ప వ్యక్తి అని ఆయన వ్యక్తిత్వాన్ని కొనియా డారు.దేశానికీ స్వాతంత్రం వచ్చిన తర్వాత ఈ దేశంలో ఆదివా సీలు స్వేచ్ఛా,స్వాతంత్ర్యాలు కోల్పోయారని బీడీ శర్మ మాట్లాడారని నాయ కులు గుర్తు చేశారు.బీడీ శర్మ కు ఆదివాసీ సమాజం ఎంతో రుణపడి ఉంద న్నారు.బీడీ శర్మ అడుగు జాడల్లో ఆదివాసీ సమాజం నడ వాలని నాయ కులు పిలుపునిచ్చారు.ఈకార్య క్రమం లో ఏ ఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఉయిక శంకర్,జి ఎస్పీ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి,ఏ ఎన్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి,తుడుం దెబ్బ జిల్లా కార్యదర్శి సిద్దబో యిన సర్వేశ్వర్ రావు,జిల్లా నాయకులు కుచ్చింటి చిరంజీవి,జి ఎస్పీ జిల్లా అధ్యక్షులు రేగా గణేష్,కుంజ మహేష్,గోపినాధ్, మాంతయ్య, సికిందర్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి భారీ వర్షం తడిసి ముద్దయినా వరి ధాన్యం

## వ్యవసాయ మార్కెట్లో కొట్టుకపోయిన ఆరబోసిన ధాన్యం
## రైతులు ఆందోళన పడకండి ఎమ్మెల్యే విజయరమణారావు భరోసా
## తడిసిన మొలకెత్తిన నల్లబడిన చివరి గింజ వరకు కనుగోలు చేస్తానని తేల్చి చెప్పిన ఎమ్మెల్యే






**పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 07 అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో శనివారం మధ్యాహ్నం అకాలంగా కురిసిన వర్షానికి ధాన్యమంతా నీళ్లపాలైంది వ్యవసాయ మార్కెట్ యార్డులో ఆరబోసిన వడ్లన్నీ తడిసిపోయాయి టార్పాలిన్లు కప్పినప్పటికీ కుప్పల్లోకి నీళ్లు చేరాయి మాయిశ్చర్ రాని కారణంగా తూకం వేయడంలో ఆసల్యం కావడం వల్ల అకాల వర్షానికి ధాన్యం తడిసి ముద్దయింది దీంతో రైతులు తడిసిన ధాన్యాన్ని గత నాలుగు రోజులుగా మళ్లీ ఆరబోయాల్సి వస్తుంది ఆర్నెళ్లు అరిగోస పడి పండిస్తే అకాల వర్షం ఆగం చేసిందని రైతులు వాపోయారు తడిసిన వడ్లను ప్రభుత్వం కటింగ్ లేకుండా కోనుగోలు చేయాలని డిమాండ్ చేశారు వ్యవసాయ మార్కెట్లో వరి ధాన్యం ఆరబోసిన రైతులు కోలిపాక సతీష్ నూనె నర్సయ్య మాట్లాడుతూ పెట్టుబడి కూడా వచ్చేటట్టు లేదని సతీష్ రెండు ఎకరాల్లో సన్నవడ్లు పండించినని రెండు ట్రాక్టర్ లోడ్లు అయినయ్ నాలుగు రోజుల కింద మార్కెట్‌కు తెచ్చినని అన్నారు పొద్దున్న ఆరబెట్టినని రేపో మాపో కాంటా పెడుతారనుకున్న కాని ఒకసారిగా భారీ వర్షంతో ఆరబెట్టిన ధాన్యమంతా కొట్టుకపోయి మట్టిలో కలిసిందని ఆవేదన వ్యక్తం చేశారు ఆరుగాలం కష్టపడి పండించిన పంటంతా తడిసిపోయిందని యాసంగి దొడ్డు వడ్లు వేస్తే 3 ట్రాక్టర్ల లోడ్ల వడ్లు పండినయ్ బోనస్‌కు అశపడి సన్న వడ్లు పండిస్తే రెండు ట్రాక్టర్ లోడ్ల వడ్లు వచ్చాయని అవి కూడా తడిసి అకాల వర్షానికి ఆరు ఏడు క్వింటాళ్ల వరకు కొట్టుపోయాయి అన్నారు పెట్టుబడి కూడా వచ్చేటట్టు కనిపిస్తలేదని తడిసిన వడ్లు ఎన్నడు ఆరాలె ఎప్పుడు అమ్ముకోవాలె అటు సర్కారు ఇటు ప్రకృతి రైతుకు కష్టాలు కన్నీళ్లు మిగిల్చినయని ఆవేదన చెందారు రైతులకు ఎమ్మెల్యే విజయరమణారావు భరోసానిచ్చారు శనివారం కురిసిన భారీ వర్షానికి తడిసిన వరి ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని అన్నారు ధాన్యం తడిసిన మొలకెత్తిన నల్లబడిన ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులకు భరోసా ఇచ్చారు రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని అన్నారు

## కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



**ములుగు/నూగూరు వెంకటాపురం/డిసెంబర్ 7/ అక్షరం న్యూస్:-**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్త యిన సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు విజయో త్సవ సంబరాలు చేసుకున్నారు.శనివారం మండల కేంద్రంలోని ర.భ.విశ్రాంతి భవనం ఆవరణలో నాయకులు,కార్యకర్తలు బాణా సంచాకాల్చారు.కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు.కాంగ్రెస్ ఏడాది పాలనలో సాధించిన విజయాలు,అభివృద్ధి సంక్షేమపథకాల అమలు గురించి చర్చించుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, సీనియర్ నాయకులు మన్యం సునీల్, కాల్వ సుందర్రావు,చిడెం సాంబశివరావు,ధనప నేని నాగరాజు,రమేష్,చిడెం నగేష్,మద్దుకూరి ప్రసాద్,ఉప్పల హరిప్రసాద్,యూత్ మండలా ధ్యక్షులు చిట్టెం సాయి,తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ఉచిత కంటి వైద్య శిబిరం..




**ఖమ్మం/ వైరా డిసెంబర్ 7 (అక్షరంన్యూస్)**

వైరా లయన్స్ క్లబ్ లయన్స్ కంటి హాస్పిటల్ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో విజయవంతమైంది కల్లూరు మండలం తాళ్లూరు వెంకటాపురం గ్రామంలో ప్రాథమిక పాఠశాల నందు 72 మంది కి డాక్టర్ జి రవిచంద్ర కంటి పరీక్షలు నిర్వహించారు. అనంతరం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రూరల్ గ్రామాల్లో మంచి స్పందన లభిస్తోందని తెలిపారు శిబిరాన్ని విజయవంతం చేసిన స్థానికులను అభినందించారు ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి మరికంటి రాంగోపాల్, చింతోజు నాగేశ్వరరావు పాఠశాల హెడ్ మాస్టర్ నంద్యాల వెంకటేశ్వరరావు తోటకూర శేషగిరిరావు వై బుచ్చి రామారావు బి రామారావు లయన్స్ కంటి ఆస్పత్రి కాంపౌండర్లు జి నాగేశ్వరరావు కే గోపి ఎం మమత జి రాణి సుమా దేవి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి (స్కూల్ గెమ్స్ ఫేడరేషన్)
## తరలిన తెలంగాణ కరాటే టీం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

స్కూల్ గెమ్స్ ఫేడరేషన్ ఆఫ్ ఇండియా న్యూఢిల్లీ లో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి కరాటే పోటీలకు తెలంగాణ రాష్ట్రం నుండి ఎంపికైనా క్రీడకారులు శనివారం సాయత్రం న్యూఢిల్లీ కి వెళ్లారు. రామగుండం రైల్వే స్టేషన్ లో తెలంగాణ కరాటే టీంకు పెద్దపల్లి జిల్లా విధ్యాధికారి డి.మాధవి, జిల్లా ఎస్ జి ఎఫ్ సెక్రటరీ కొమురోజు శ్రీనివాస్ అభినందనలు తెలుపుతూ విడ్కోలు పలికారు. తెలంగాణ రాష్ట్ర కరాటే బృందానికి డి.ఈ.ఓ ట్రాక్ షూట్ లు అందజేశారు. తెలంగాణ రాష్ట్రం నుండి అండర్ 17 విభాగం నుండి బాలికల విభాగంనుండి సిరిచందన, రూపశ్రీ, తను శ్రీ, శ్రీజ, రక్షిత,హసిని,తగరపు శ్రీహితరాజ్, శ్రీహరిణి, అనుష్క, సిరిచందన, ఐశ్వర్య, బాలుర విభాగం నుండి సాత్విక్, అధిత్యతెజ్, శ్రావన్ అన్వేష్,సూభాష్, శ్రీచరణ్ , ఫైయజోద్దిన్, హర్షవర్ధన్,హర్ష తేజ, ఇస్మాయిల్ మల్లేష్ అబ్దుల్లా ఎంపికైయ్యారు.ఈ సందర్భంగా డి.ఈ.ఓ మాధవి మాట్లాడుతూ... తెలంగాణ కరాటే విద్యార్థులు జాతీయ స్ధాయిలో ప్రతిభ కనబర్చి పతకాలు సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో జిల్లా కరాటే ఆసోసియేషన్ ప్రతినిధులు తగరపు శంకర్ వడ్డెపల్లి సురేష్ కరాటే శ్రీనివాస్ పవన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## పర్యాటక కేంద్రంగా పోచారం ప్రాజెక్టు
### -రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/డిసెంబర్ 7/అక్షరం న్యూస్:**

ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆహ్వానం మేరకు రాష్ట్ర ఎక్సైజ్ -పర్యాట క శాఖ మంత్రివర్యులు జూపల్లికృష్ణారావు ఎంపీ సురేష్ శెట్కార్ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ అధికారులతో కలిసి శనివారం పోచారం ప్రాజెక్టును సందర్శించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రా జెక్టు యొక్క విశిష్టతను మంత్రికివివరించా రుపోచారం ప్రాజెక్ట్ నందుమంత్రిఎంపీ సురే ష్ శెట్కార్ జిల్లాకలెక్టర్ స్థానికఎమ్మెల్యే మ దన్ మోహన్ తో కలిసిబోటు రైడ్ లోపాల్గొ న్నారుఅనం ˊరంమంత్రిమీడియాతోమాట్లాడుతూ పోచారంప్రాజెక్ట్ నుపర్యాటకంగాఅ భివృద్ధిచేయ డానికి అద్భుతంగా ఉంటుం దని అభిప్రాయంవ్యక్తంచేశారు ప్రాజెక్టు ఎ త్తైన ప్రదేశంలోఆహ్లాదకరమైనవాతావరణం లోఉండడంవల్లపర్యాట కులను ఆకర్షిస్తుం దని అన్నారువచ్చేశాసనసభసమావేశాల్లో టూరిజంపాలసీని ప్రవేశపెట్టనున్నట్లు మం త్రి తెలిపారు.

## కంప్యూటర్కు ధీటుగా ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్స్ కు అవకాశాలు గుండాల కృష్ణ.

**యస్.బి.ఐ.టి. లో ఘనంగా ఈ.సి.ఈ., ఈ. ఈ.ఈ. స్వాగత వేడుకలు..**

**ఆనందోత్సాహాల మధ్య నూతన విద్యార్థులకు ఆహ్వానం..**




**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 7 (అక్షరంన్యూస్)**

పెరుగుతున్న కంప్యూటర్ సైన్స్ కోర్సుల ఆదరణ తో రానున్న రోజులలో ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్స్ను విపరీతమైన కొరత ఏర్పడే అవకాశం ఉందని తద్వారా నైపుణ్యం కలిగిన ఈ.సి.ఈ. మరియు ఈ.ఈ.ఈ. విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉన్నట్లు యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. శనివారం కళాశాల ఆవరణలో నిర్వహించిన స్వాగత వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న కృష్ణ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ రోబొటిక్స్, డ్రైవర్స్ కార్ మరియు పారిశ్రామిక రంగాలలో కంప్యూటర్ సైన్స్ కు ధీటుగా ఎలక్ట్రికల్ విద్యార్థులకు మంచి ఆదరణ లభిస్తుందని వారికి సూచించారు.ప్రభుత్వరంగ సంస్థలలో ప్రత్యేకించి జెన్కో, ట్రాన్స్కో, బి.హెచ్.ఈ.యల్, మరియు ఇతర రంగాలలో మెరుగైన ఉద్యోగ అవకాశాలతో పాటు కంప్యూటర్ సైన్స్ సంబందిత కోర్సులను నేర్చుకోవడం ద్వారా రెండు విధాల ఎలక్ట్రికల్ విద్యార్థులకు ఉపాధి సులభతరం అవుతుందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు. జర్మనీ, కొరియా మరియు జపాన్ వంటి దేశాలలో కూడా విపరీతమైన డిమాండ్ కలిగిన ఏకైక కోర్సు ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్స్ అని వారు అభిప్రాయపడ్డారు.ఎలక్ట్రానిక్స్ రంగాలలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్సు అనుసంధానం చేయడం ద్వారా రోబోటిక్స్ మరియు ఎంబడెడ్ ఇంటిలిజెన్స్ వంటి అధునాతన కోర్సుల తో మెడికల్ రోబోటిక్స్, రోబోటిక్స్ సర్జరీలు వంటివి ఆవిష్కరించగలిగామని కళాశాల ప్రిన్సిపల్ డా? జి. రాజ్ కుమార్ తెలిపారు. వి.ఎల్.యస్.ఐ., మరియు ఎంబడెడ్ సిస్టమ్స్ వంటి కోర్సులపై విద్యార్థులు దృష్టి సారించాలని వారు అభిప్రాయపడ్డారు. తదనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు నృత్యాలతో నూతన విద్యార్థులను ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో ఈ.సి.ఈ. మరియు ఈ.ఈ. ఈ. విభాగ అధిపతులు డా" అమిత్ బింధాజ్, డా" టి. చరణ్ సింగ్ మరియు కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా" ఎ.వి.వి. శివ ప్రసాద్, డా" జె. రవీంద్రబాబు. డా" యన్. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## తడి చెత్త, పొడి చెత్త వేరువేరుగా సేకరించి కొత్తగా నిర్మాణం చేసిన డంపింగ్ యార్డులోనే వేయాలి

**ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి మరియు గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ బి. రాహుల్**



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 7/ అక్షరం న్యూస్ :**

భద్రాచలం పట్టణం మరియు వార్డులలో సేకరిస్తున్న తడి చెత్త, పొడి చెత్త వేరువేరుగా సేకరించి కొత్తగా నిర్మాణం చేసిన డంపింగ్ యార్డులోనే వేసే విధంగా గ్రామపంచాయతీ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి మరియు గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ బి. రాహుల్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. శనివారం నాడు భద్రాచలంలోని మానుబోతుల చెరువు దగ్గర కొత్తగా నిర్మాణం చేపట్టి పూర్తయిన డంపింగ్ యార్డ్ ను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే పేరు గాంచిన శ్రీ సీతారామచంద్ర స్వామి కొలువై ఉన్న భద్రాచలానికి, ఇతర రాష్ట్రాల నుండే కాకుండా వివిధ జిల్లాల నుండి ప్రతిరోజు భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారని, అటువంటి దేవస్థానం ఉన్న మన భద్రాచలం ఎప్పుడు పరిశుభ్రంగా ఉండే విధంగా చూడవలసిన బాధ్యత సంబంధిత గ్రామపంచాయతీ సిబ్బందిపై ఉన్నందున, ఎప్పటికప్పుడు చెత్తని సేకరించి ఎక్కడపడితే అక్కడ పడేయకుండా డంపింగ్ యార్డులోనే వేసే విధంగా చూడాలని, గ్రామపంచాయతీ అధికారులు ప్రతిరోజు గ్రామపంచాయతీ సిబ్బంది ఉదయం, సాయంత్రం తప్పనిసరిగా వార్డులలో తిరిగి చెత్తని ఏ విధంగా సేకరిస్తున్నది, సంబంధిత ఈవో, జూనియర్ పంచాయతీ సెక్రెటరీ, ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని , ఏమాత్రం నిర్లక్ష్యం వహించిన చెత్త అత్యధిక శాతం పేరుకుపోయే అవకాశం ఉండి దోమలు ప్రబలి అంటువ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున భద్రాచలం పట్టణంలోని మరియు వార్డులలోని డ్రైనేజీలలోని పూడికను ఎప్పటికప్పుడు తొలగిస్తూ ఉండాలని ఆయన అన్నారు. అలాగే డంపింగ్ యార్డ్ కు తరలించిన పొడి చెత్త రీసైక్లింగ్ చేయాలని, తడి చెత్త ట్రఫర్ లో వేసి ఎండబెట్టి పౌడర్ చేసి వంట చెరుకు కోసం ఉపయోగించే విధంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. గ్రామపంచాయతీ పరిధిలో తడి చెత్త ,పొడి చెత్త సేకరణ విషయంలో సిబ్బంది అలసత్వం వహించకుండా ప్రతిరోజు సేకరించే విధంగా సిబ్బంది ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే ముక్కోటి ఏకాదశి దగ్గర పడుతున్నందున గ్రామ పంచాయతీకి సంబంధించిన పనులు ఏమైనా ఉంటే త్వరగా పూర్తిచేయాలని, భద్రాచలం కు వచ్చే భక్తులకు మాత్రం ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చెత్త సేకరణ విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రజా వాణిని సద్వినియోగం చేసుకోవాలి




**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /డిసెంబర్ -08(అక్షరం న్యూస్ )**

విద్యుత్ వినియోగదార్లకు చేరువయ్యే కార్యక్రమంలో భాగంగా వారి ఫిర్యాదులు తీసుకొని సకాలంలో పరిష్కరించేందుకు సెస్ ముస్తాబాద్ సెక్షన్ కార్యాలయంలో ప్రతి సోమవారం ఉదయం 10.30 గం // నుండి 1.00 గం // వరకు "విద్యుత్ ప్రజావాణి" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లుముస్తాబాద్ సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజి రెడ్డి, ఏ.ఇ. విష్ణు తేజ ఒక ప్రకటనలో తెలిపారు మండల పరిధిలోని అన్ని గ్రామాల వినియోగదారులందరు ఈ సదా అవకాశంన్ని వియోగించుకోవలని కోరారు

## ఈనెల 9-11 తేదీల్లో ఈ ఇష్యూకు

# దరఖాస్తు చేసుకోవచ్చు




ఈ వారం స్టాక్ మార్కెట్‌లో తొలి పబ్లిక్ ఆఫర్ల (ఐపీఓల) సందడి ఉండబోతోంది. 4 కంపెనీలు ఐపీఓల ద్వారా సుమారు రూ.1,100 కోట్ల నిధుల్ని సమీకరించబోతున్నాయి.జ్యోతి సీఎన్‌సీ ఆటోమేషన్, న్యూ స్వాన్ మల్టీటెక్, ఆస్ట్రేలియన్ ప్రీమియం సోలార్, ఐఎఫ్‌బీ ఫైనాన్స్ కంపెనీలు ఈ జాబితాలో ఉన్నాయి.జ్యోతి సీఎన్‌సీ ఆటోమేషన్: కొత్త ఏడాదిలో మెయిన్‌బోర్డ్ విభాగంలో వస్తున్న తొలి ఐపీఓ ఇదే. ఈనెల 9-11 తేదీల్లో ఈ ఇష్యూకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఒక్కో షేరుకు ధరల శ్రేణిని రూ.315-331గా నిర్ణయించారు. రూ.1,000 కోట్ల నిధుల్ని ఈ ఐపీఓ ద్వారా కంపెనీ సమీకరించబోతోంది. పూర్తిగా తాజా షేర్లు జారీ చేయనున్నారు. కంప్యూటర్ న్యూమరికల్ కంట్రోల్ (సీఎన్‌సీ) మెషీన్ల తయారీ సంస్థ అయిన జ్యోతి సీఎన్‌సీ, తాజా ఐపీఓ ద్వారా సమీకరించబోయే మొత్తంలో రూ.475 కోట్లు అప్పులు తీర్చేందుకు, రూ.360 కోట్లు దీర్ఘకాలిక వర్కింగ్ క్యాపిటల్ కోసం, మిగతాది ఇతర కార్పొరేట్ అవసరాల కోసం కేటాయించనుంది.న్యూ స్వాన్ మల్టీటెక్: రూ.33.11 కోట్ల సమీకరణ లక్ష్యంతో ఈ ఐపీఓ 11-15 తేదీల మధ్య ఉండనుంది. ఒక్కో షేరుకు ఇష్యూ ధరను రూ.62-66 గా నిర్ణయించారు. పూర్తిగా తాజా షేర్ల జారీ ద్వారా ఐపీఓ ఉండనుంది. కంపెనీ సేకరించిన నిధుల్లో కొంత భాగం లుధియానాలోని తయారీ యూనిట్ మెషినరీ కోసం, మిగతాది రుణాల చెల్లింపు, వర్కింగ్ క్యాపిటల్, సాధారణ కార్పొరేట్ అవసరాల కోసం వినియోగించనుంది. ఆస్ట్రేలియన్ ప్రీమియం సోలార్: మోనోక్రిస్టలిన్, పాలీక్రిస్టలిన్ సోలార్ మాడ్యూళ్లు తయారు చేసే ఈ సంస్థ, రూ.28 కోట్ల సమీకరణ లక్ష్యంతో ఐపీఓకు వస్తోంది. ఈ నెల 11-15 తేదీల్లో ఇష్యూ ఉండనుంది. ఒక్కో షేరుకు ధరల శ్రేణిగా రూ.51-54ను నిర్ణయించింది. పూర్తిగా తాజా షేర్లు జారీ చేయనున్నారు. మూలధన వ్యయాలు, వర్కింగ్ క్యాపిటల్, సాధారణ కార్పొరేట్ అవసరాల కోసం ఈ నిధులను వినియోగించనుంది. ఐబీఎల్ ఫైనాన్స్: చిన్న, మధ్య తరహా సంస్థల (ఎస్ఎంఈ) విభాగంలో ఈ ఏడాది రాబోతున్న తొలి ఐపీఓ ఇదే. ఈనెల 9-11 తేదీల మధ్య ఇష్యూ ఉండనుంది. రూ.33.4 కోట్ల నిధుల సమీకరణ లక్ష్యంతో ఐపీఓకు వస్తోంది. ఒక్కో షేరు ధరను రూ.51గా నిర్ణయించింది. 65.5 లక్షల ఈక్విటీ షేర్లను తాజాగా జారీ చేయనుంది. భవిష్యత్ వర్కింగ్ క్యాపిటల్ అవసరాల కోసం ఐపీఓ నిధులను వినియోగించనుంది.కౌసల్య లాజిస్టిక్స్ షేరు నమోదు నేడు: కౌసల్య లాజిస్టిక్స్ షేరు, ఎన్ఎస్ఈ ఎమర్జ్ మార్కెట్‌లో నేడు నమోదు కానుంది.చెన్నై: బ్రూక్‌ఫీల్డ్ భాగస్వామ్యంతో రిలయన్స్ ఇండస్ట్రీస్ చెన్నైలో నెలకొల్పిన డేటా కేంద్రాన్ని వచ్చే వారం ప్రారంభించనున్నట్లు ఆర్ఐఎల్ ఛైర్మన్ ముకేశ్ అంబానీ తెలిపారు. బ్రూక్‌ఫీల్డ్, అమెరికా సంస్థ డిజిటల్ రియాల్టీ భాగస్వాములుగా ఉన్న సంయుక్త సంస్థలో భాగస్వామిగా చేరేందుకు ఆర్ఐఎల్ గతేడాది జులైలో రూ.378 కోట్ల పెట్టుబడులు ప్రకటించింది. ఈ మూడు కంపెనీలకు సంయుక్త సంస్థలో తలో 33% వాటాలు ఉన్నాయి. తమిళనాడు గ్లోబల్ ఇన్వెస్టర్స్ సదస్సు నుద్దేశించి, దృశ్యమాధ్యమ విధానంలో ప్రసంగించిన అంబానీ ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ సదస్సును తమిళనాడు సీఎం స్టాలిన్ ప్రారంభించారు. కేంద్ర మంత్రి పీయూశ్ గోయల్ సహా పలువురు పాల్గొన్నారు. మొబైల్ ఫోన్ అసెంబ్లింగ్ కార్యకలాపాల కోసం తమిళనాడు ప్రభుత్వంతో రూ.12,082 కోట్ల అవగాహనా ఒప్పందాన్ని టాటా ఎలక్ట్రానిక్స్ కుదుర్చుకుంది. జేఎస్‌డబ్ల్యూ రెన్యూవబుల్ రూ.12,000 కోట్లు, టీవీఎస్ గ్రూప్ రూ.5,000 కోట్లు, మిత్సుబిషి ఎలక్ట్రిక్ రూ.6,180 కోట్లు, పెగాట్రాన్ రూ.1,000 కోట్ల పెట్టుబడులను ప్రకటించాయి.




## లాభాలతో ప్రారంభమైన మార్కెట్లు..

## 21,700 పైన నిఫ్టీ




దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం లాభాలతో ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని మిశ్రమ సంకేతాలు మన సూచీలపై ప్రభావం చూపుతున్నాయి.ఉదయం 9:21 గంటల సమయంలో సెన్సెక్స్ 90 పాయింట్లు పెరిగి 72,116 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ 13 పాయింట్లు పుంజుకొని 21,724 వద్ద కొనసాగుతోంది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ.83.10 వద్ద ప్రారంభమైంది.సెన్సెక్స్-30 సూచీలో టైటన్, టాటా మోటార్స్, ఎల్అండ్‌టీ, టాటా స్టీల్, హెచ్‌సీఎల్ టెక్, మారుతీ, రిలయన్స్, భారతీ ఎయిర్‌టెల్, బజాజ్ ఫిన్‌సర్వ్, సన్‌ఫార్మా షేర్లు లాభాల్లో కొనసాగుతున్నాయి. బజాజ్ ఫైనాన్స్, టీసీఎస్, ఇన్ఫోసిస్, ఐటీసీ, ఇండస్‌ఇండ్ బ్యాంక్, హెచ్‌యూఎల్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, నెస్లే ఇండియా, టెక్ మహీంద్రా, కోటక్ మహీంద్రా బ్యాంక్ షేర్లు నష్టాల్లో ఉన్నాయి.అమెరికా మార్కెట్లు గతవారాన్ని నష్టాలతో ముగించాయి. ఐరోపా సూచీలూ అదే బాటలో పయనించాయి. ఈవారాన్ని నేడు ఆసియా- పసిఫిక్ మార్కెట్లు స్వల్ప లాభాలతో ప్రారంభించాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్ బ్రెంట్ చమురు ధర గత 24 గంటల వ్యవధిలో 1.13 శాతం తగ్గి 77.87 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. విదేశీ సంస్థాగత మదుపర్లు శుక్రవారం రూ.1,696.86 కోట్ల విలువ చేసే షేర్లను కొనుగోలు చేశారు. దేశీయ సంస్థాగత మదుపర్లు (%ఐ××ం%) రూ.3,497.62 కోట్ల విలువ చేసే షేర్లను విక్రయించారు.భౌగోళిక ఉద్రిక్తతల నేపథ్యంలో ముడిచమురు ధరలపై మదుపర్లు దృష్టి సారించే అవకాశం ఉంది. టెక్ దిగ్గజాలైన టీసీఎస్, ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌సీఎల్ టెక్ ఈవారంలోనే ఫలితాలను ప్రకటించనున్నాయి. డిసెంబరు రిటైల్ ద్రవ్యోల్బణం, నవంబరు పారిశ్రామికోత్పత్తి గణాంకాలు వెలువడనున్నాయి. ఈ వారం స్టాక్ మార్కెట్‌లో 4 కంపెనీలు ఐపీఓల ద్వారా సుమారు రూ.1,100 కోట్ల నిధుల్ని సమీకరించబోతున్నాయి. కౌసల్య లాజిస్టిక్స్ షేరు ఎన్ఎస్ఈ ఎమర్జ్ మార్కెట్‌లో నేడు నమోదు కానుంది.

# ఇంతా చదివి..ఇదేం పనన్నారు?



పదహారేళ్లప్పుడు తండ్రి చనిపోతే తల్లి అండతో చదువుకున్నారు. వ్యాపారం ప్రారంభించిన ఆరునెల్లకే భర్త దూరమైతే స్వశక్తినే నమ్ముకొని మరో ఇరవై కుటుంబాలకి అండగా నిలిచారు.

చీరలపై ప్రింటింగ్ చేస్తూ ఆ రంగంలో ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు 57 ఏళ్ల మంజులారాణి..మాది గుంటూరు జిల్లా కొండపాటూరులోని వ్యవసాయ కుటుంబం. నాన్న పమిడి వెంకట్రావు. అమ్మ అరుణాదేవి. మేం ఐదుగురు సంతానం. ఓ రోజు హఠాత్తుగా గుండెపోటుతో నాన్న చనిపోయారు. అప్పటికి నాకు పదహారేళ్లు. అమ్మే కష్టపడి.. మా అయిదుగుర్నీ డిగ్రీ వరకూ చదివించింది. నేను బీఎల్, ఎమ్మే పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ చదివాక పెదగొట్టిపాడుకు చెందిన గుంటుపల్లి వీరయ్య చౌదరితో వివాహమైంది. వాళ్లది విద్యావేత్తల కుటుంబం. అందరికీ మంచి విద్యను అందించాలని మావారు.. అత్తగారి పేరిట పుష్ప పబ్లిక్ స్కూలు నడిపేవారు. నాలుగేళ్లు నడిపాక కొన్ని కారణాల వల్ల విద్యా సంస్థను మూసేసి 1992లో హైదరాబాద్ వచ్చాం. అక్కడ మావారు ఇన్సూరెన్స్ సర్వేయర్‌గా పని చేసేవారు. నేను స్థానిక పాఠశాలలో టీచరుగా చేసేదాన్ని. నాకు స్క్రీన్, బ్లాక్, బాతిక్, కలంకారీ ప్రింట్ చేసిన నేత చీరలంటే ఇష్టం. కాటన్ చీరలపై ఎంబ్రాయిడరీ, జర్దోసీ పనులు, మిర్రర్, థ్రెడ్ వర్కులను ఇష్టంగా చేయించుకునేదాన్ని. అవిచూసి తోటి ఉపాధ్యాయినులంతా ముచ్చటపడేవారు. మాకూ అలాంటి చీరలు కొనుక్కుం ˇమ్మనేవారు. దాంతో భారతీయత ఉట్టిపడే సంప్రదాయ, కళాత్మక చీరలు తయారు చేయించాలనే కోరిక కలిగింది. మావారితో అంటే... 'ఇంత చదువుకుని చీరల వ్యాపారమా?' అన్నారు. ఆయన ఉత్సాహం చూపించలేదు. కానీ నా ఆసక్తిని కాదనలేకపోయారు.

**రూ.30వేల పెట్టుబడితో...**

'ఎంప్రెస్' పేరుతో ఈసీఐఎల్‌లో 2002లో బొటిక్ తెరిచా. రూ.30వేల పెట్టుబడి. సూరత్, కోల్‌కతా, కోయంబత్తూరు, చీరాల నుంచి ముడిసరకు తెప్పించి స్థానిక కళాకారులతో జర్దోసీ పని చేయించేదాన్ని. టైలర్లను కూడా నియమించుకుని వినియోగదారులకు నచ్చినట్టుగా కుట్టించడంతో మంచి పేరొచ్చింది. దుకాణం ప్రారంభించిన ఆర్నెల్లకే వ్యాపారం పుంజుకుంటే చాలా సంతోషించా. అది కాస్తా.. మావారు హఠాత్తుగా కామెర్లతో చనిపోవడంతో ఆవిరైపోయింది. అప్పటికి బాబుకి పదకొండేళ్లు. బాధను గుండెల్లో దాచుకుని బొటిక్ కొనసాగించా. పెళ్లి, శుభకార్యాలకు పెద్దఎత్తున ఆర్డర్లు వచ్చేవి. ఆ సమయంలో తీరిక ఉండేది కాదు. 2011లో డైయింగ్, ప్రింటింగ్ యూనిట్‌ను అమ్ముతామంటూ ఒకరు సంప్రదించారు. అందులో శిక్షణ ఇస్తానంటే కొంటానని షరతు పెట్టి కొనుగోలు చేశా. అలా 'సాయి ముద్రిక డిజైనర్స్' ప్రారంభించా. వాళ్లు పది రోజులు ట్రైనింగిచ్చి వెళ్లి పోయారు. దాంతో మరింత నైపుణ్యం కోసం చేనేత భవన్‌లో సంప్రదించి ట్రైనర్‌ను తీసుకొచ్చి మా సిబ్బందికి మళ్లీ శిక్షణ ఇచ్చా. కానీ రంగుల వల్ల ఇళ్లు అద్దెకిచ్చిన వాళ్లు పదేపదే ఖాళీ చేయించేవాళ్లు. ప్రస్తుతం చౌటుప్పల్ మండలం మల్కాపురంలోని టెక్స్‌టైల్ పార్కులో ఓ షెడ్డు అద్దెకు తీసుకుని యూనిట్‌ని కొనసాగిస్తున్నా. ప్రస్తుతం మా సంస్థలో 20 ఉపాధి పొందుతున్నారు.

# ఈ పండ్లు ఎందుకు తినాలో తెలుసా?

ఆరోగ్యం, అందం, ఫిట్‌నెస్.. ఈ మూడు ప్రయోజనాల్ని అందించే పండ్లలో లిచీ ఒకటి. వేసవి కాలంలో విరివిగా లభించే ఈ పండ్లలో ఉండే పోషకాలు రోగనిరోధక శక్తిని పెంచడంతో పాటు బరువునూ అదుపులో ఉంచుతాయి.అందాన్నీ ద్విగుణీకృతం చేస్తాయి. పైగా వీటిలో నీటి శాతం కూడా ఎక్కువే! మరి, ఈ పండు తినడం వల్ల ఇంకా ఎలాంటి ప్రయోజనాలు చేకూరతాయో తెలుసుకుందాం రండి..ప్రయోజనాలు బోలెడు!'సి', 'డి'.. వంటి విటమిన్లతో పాటు మెగ్నీషియం, రైబోఫ్లేవిన్, కాపర్, ఫాస్ఫరస్.. వంటి పోషకాలు అధికంగా ఉండే లిచీ పండును రోజూ తీసుకోవడం వల్ల ఆరోగ్యపరంగా పలు ప్రయోజనాలు చేకూరతాయంటున్నారు నిపుణులు. అవేంటంటే..! హైపర్‌టెన్షన్ సమస్యకు లిచి మంచి విరుగుడు అంటున్నారు నిపుణులు. ఇందుకు దీనిలో ఉండే పొటాషియమే కారణం. ఇది బీపీని అదుపు చేయడంలో సహకరిస్తుంది. వేసవిలో చాలామంది కడుపుబ్బరం సమస్యతో బాధపడుతుంటారు. దీనికి చెక్ పెట్టాలంటే ఫైబర్ అధికంగా ఉండే లిచీ పండును తీసుకోవాల్సిందే! ఇది జీర్ణ వ్యవస్థ పనితీరును మెరుగుపరిచి.. కడుపుబ్బరంతో పాటు పలు జీర్ణ సంబంధిత సమస్యల్ని తగ్గిస్తుంది. లిచీలో ఫైబర్, నీటి శాతం ఎక్కువ.. కొవ్వులు, క్యాలరీలు తక్కువ. ఈ సుగుణాలే బరువును అదుపులో ఉంచేందుకు దోహదం చేస్తాయి. తద్వారా ఫిట్‌గా, ఆరోగ్యంగా ఉండచ్చు. లిచీలో ఉండే విటమిన్ 'సి' రోగనిరోధక శక్తిని పెంచడంలో సహకరిస్తుంది. తద్వారా వివిధ రకాల అనారోగ్యాలు, ఇన్ఫెక్షన్లకు దూరంగా ఉండచ్చు. లిచీ పండులో ఉండే ఫ్లేవనాయిడ్స్‌లో యాంటీ-ఇన్‌ఫ్లమేటరీ గుణాలుంటాయి. ఇవి ఫ్లూ, ఇతర ఇన్ఫెక్షన్ల నుంచి రక్షణ కల్పిస్తాయి. ఇతర పండ్లతో పోల్చితే లిచీలో పాలీఫినోల్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, క్యాన్సర్-మధుమేహ ముప్పును తప్పించడంలో సహకరిస్తాయి. ఈ పండులో ఉండే మెగ్నీషియం, ఫాస్ఫరస్, ఐరన్, కాపర్, మాంగనీస్.. వంటి ఖనిజాలు.. మనం తీసుకున్న ఆహారం నుంచి క్యాల్షియంను శరీరం సులభంగా గ్రహించేందుకు తోడ్పడతాయి. ఫలితంగా ఎముకలు దృఢమవుతాయి. ఆరోగ్యానికే కాదు.. అందానికీ లిచీ ఎంతో మేలు చేస్తుంది. ఇందులో ఉండే విటమిన్ 'సి'.. చర్మ ఆరోగ్యాన్ని పెంపొందించి, వృద్ధాప్య ఛాయలు దరిచేరకుండా కాపాడుతుంది. కాలుష్యం నుంచి జుట్టును కాపాడి కుదుళ్లకు పోషణనందిస్తుందీ పండు. తద్వారా జుట్టు ఒత్తుగా పెరుగుతుంది. ఇందుకోసం లిచీ రసంలో కలబంద గుజ్జు కలుపుకొని కుదుళ్లు, జుట్టుకు పట్టించచ్చు.. లేదంటే పండు తిన్నా, లిచీ జ్యూస్ తాగినా ప్రయోజనం ఉంటుంది.

**తొక్కలూ వృథా కావు!** పండ్లే కాదు.. వాటిపై ఉండే తొక్కలూ వృథా కావంటున్నారు నిపుణులు. అదెలాగంటే..!? లిచీ తొక్కల్ని స్క్రబ్‌గా ఉపయోగించుకోవచ్చు. ఈ క్రమంలో లిచీ తొక్కల్ని ఎండబెట్టి పొడిచేసుకోవాలి. ఇందులో బియ్యప్పిండి, కలబంద గుజ్జు వేసి.. బరకగా పేస్ట్ చేసుకోవాలి.





# వెనిగర్‌తో శుభ్రం చేయండి

నేల, వంటగట్టు, స్నానాలగది.. ఇలా ఒక్కోదాన్నీ శుభ్రం చేయడానికి ఒక్కో లిక్విడ్ వాడుతుంటాం. వాటిల్లోని రసాయనాలతో ప్రమాదం కదా..బదులుగా వైట్ వెనిగర్ ప్రయత్నించి చూడండి.లి ఒక వంతు నీళ్లకు, రెండు వంతుల వెనిగర్ కలిపి, స్ప్రే బాటిల్‌లో పోయండి. దాంతో అద్దాలు, కిటికీలను తుడిస్తే దుమ్ము, మరకలు పోవడమే కాదు.. మెరుస్తాయి కూడా!లి వంటగట్టు పదే పదే తుడుస్తుంటాం. శుభ్రంగా కనిపించడానికే కాదు.. బ్యాక్టీరియా వగైరా చేరతాయన్న భయమూ దానికి కారణమే. అరగ్లాసు చొప్పున వెనిగర్, నీళ్లు తీసుకుని, దానికి కొన్ని చుక్కల లిక్విడ్ సోప్ కలిపి తుడవండి. మొండి మరకలు పోతాయి. ఇంకా దుర్వాసనలూ, కీటకాల బెడదా ఉండదు. రెండు టేబుల్ స్పూన్ల వెనిగర్‌కి చెంచా ఉప్పు కలిపి వాటర్ ట్యాప్‌లకు పట్టించి, రాత్రంతా వదిలేయాలి. ఉదయాన్నే నీటితో కడిగేస్తే సరి. నీటి మరకలు, వాటిపై పేరుకున్న తుప్పు వంటివన్నీ పోతాయి. స్నానాలగది గోడంతా సబ్బు మరకలతో నిండి, త్వరగా వదలవు. వైట్ వెనిగర్‌కు బేకింగ్ సోడా కలిపి, స్పాంజ్‌తో రుద్దండి. కొద్దిసేపయ్యాక రుద్ది కడిగితే మరకలు మాయం. టాయ్‌లెట్ కొద్దిరోజులకే రంగు మారడం గమనిస్తుంటాం కదా! దానిమీద వెనిగర్‌ని నేరుగా పోసి.. 2, 3 గంటలు వదిలేయండి. తర్వాత నీటితో రుద్ది కడిగేస్తే సరి. అయితే వెనిగర్ గాఢత పోవడానికి మాత్రం కొంత సమయం పడుతుంది. త్వరగా వదలాలంటే ఏదైనా ఎసెన్షియల్ ఆయిల్‌ని చల్లడం మేలు. గచ్చు తుడిచాక నేలమీద ఎండిన నీటి మరకలు కనిపిస్తుంటాయి. అరబకెట్ నీళ్లకి పావుకప్పు వెనిగర్ కలిపి తుడిచి చూడండి.



# సారధి నగర్ రైల్వే అండర్ బ్రిడ్జిని ప్రారంభించిన తుమ్మల..





ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 7 (అక్షరంన్యూస్

నెరవేరిన ఈ ప్రాంత ప్రజల కల

సుదీర్ఘకాలంగా ఖమ్మం నగరవాసులు ఎదురుచూస్తున్న సారధి నగర్ మామిళ్లగూడెం రైల్వే అండర్ బ్రిడ్జి మంత్రి తుమ్మల కృషితో ప్రజలకు అందుబాటులోకి వచ్చి వారి చేతుల మీదగా ప్రారంభోత్సవం జరుపుకోవడం శుభ పరిణామం, అనంతరం ఖమ్మం నియోజకవర్గ

ఏ బ్లాక్ అధ్యక్షులు ఎర్రం బాలగంగాధర్ తిలక్ అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రసంగిస్తూ దాదాపు నాలుగు దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న సమస్య పరిష్కారమై ఈరోజు ఈ ప్రాంత ప్రజలు సమక్షంలో ప్రారంభించుకోవడం శుభపరిణామం అన్నారు అదేవిధంగా మీ అందరి సహకారంతో జిల్లా అధికార యంత్రాంగంతో ఖమ్మం జిల్లా మరియు ఖమ్మం నియోజకవర్గ అభివృద్ధికి మౌలిక వసతులు రూపకల్పనకు ప్రజల కోసం సంక్షేమ పథకాల అమలుకు అహర్నిశలు కృషి చేస్తానన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజుముల్ ఖాన్ ,నగర పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ రాష్ట్ర డ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు , నగర మేయర్
పూనకొల్లు నీరజ ,మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ , మున్సిపల్ కమిషనర్ అగస్త్య , నగర పాలక సంస్థ ఉప మేయర్ ఫాతిమా జోహార్ ,స్థానిక కార్పొరేటర్ కన్నం వైష్ణవి, దుదుకూరి వెంకటేశ్వర్లు, మాజీ కార్పొరేటర్లు నాగండ్ల దీపక్ చౌదరి , వద్దే బోయిన నరసింహారావు , మాజీ కౌన్సిలర్ సింగం అంజయ్య, నగర బీసీ సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్‌లి , స్థానిక నాయకులు ఎస్కే



రజ్జి, బోజడ్ల సత్యనారాయణ , నరసింహారావు తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, నగర ప్రముఖులు, కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ శ్రేణులు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పెద్ద మునగాలలో సీఎం కప్ ఆటల పోటీలు ప్రారంభం..

### కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ మండల కార్యదర్శి వేములకొండ రమేష్ మాజీ సర్పంచ్ పరికపల్లి శ్రీను




ఖమ్మం/వైరా డిసెంబర్ 7 (అక్షరంన్యూస్)

కొణిజర్ల మండలం పెద్ద మునగాల గ్రామంలో ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సీఎం కప్ ఆటల పోటీల సందర్భంగా పెద్ద మునగాల గ్రామంలో సీఎం కప్ ఆటల పోటీలు ప్రారంభోత్సవం జరిగింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుధీర్ సిపిఐ మండల కార్యదర్శి వేములకొండ రమేష్ మాజీ సర్పంచ్ పరికపల్లి శ్రీనివాస్ ఎస్ఎంసి మాజీ చైర్మన్ పరికిపల్లి అంజయ్య ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య పి ఈ టి రాంబాబు ఫీల్డ్ అసిస్టెంట్ గోపయ్య గ్రామ పెద్దలు గన్నారపు వెంకయ్య, పసుపులేటి వెంకటేశ్వర్లు, బైరం బాలరాజ్, భూమా శీను, పాఠశాల ఉపాధ్యాయులు, పంచాయతీ పారిశుధ్య కార్మికులు, గ్రామ ఆశా వర్కర్లు, పాల్గొని గ్రామంలో సీఎం కప్ ఆటోల పోటీల భాగంగా గ్రామంలో కబడ్డీ, వాలీబాల్, కోకో, అథ్లెటిక్స్, మొదలగు ఆటలను ప్రారంభించి గ్రామంలో నూతన ఉత్సాహాన్ని, ఉల్లాసాన్ని, శారీరిక దృఢత్వాన్ని, ఐక్యమత్యాన్ని, నింపారు గ్రామంలో ప్రజలంతా

ఈ కార్యక్రమంలో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్నటువంటి క్రీడా ప్రావీణ్యాన్ని పెంపుదల కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా వచ్చిన అధికారులు రాజకీయ నాయకులు గ్రామ పెద్దలు కోరారు.

# ఖమ్మం జిల్లా యాదవుల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి చిత్తారు శ్రీహరి యాదవ్...

### చిత్తారు శ్రీహరి యాదవ్ 13వ వర్ధంతి కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య



ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 7 (అక్షరంన్యూస్)

చిత్తారుశ్రీహరి యాదవ్ సేవలు మరువలేనివని, వారు లేని లోటు ఇప్పటికీ అలాగే మిగిలి ఉందని, వారి ఆశయ సాధన కోసం కృషి చేస్తామని, వారు చేసిన సేవలకు గుర్తింపుగా అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో నిర్మించిన ఖమ్మంలో ఉన్న గోకుల కృష్ణ సేవా సమితి భవనానికి చిత్తారు శ్రీహరి యాదవ్ స్మారక భవనంగా నామకరణం చేయాలని, గతంలో కొంతమంది వ్యక్తులు అడ్డుకోవడం వలన నామకరణం చేయలేకపోయామని, నామకరణం చేయాల్సిన అవసరం ఉందని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య డిమాండ్ చేశారు.ఖమ్మం జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ అధ్యక్షతన ఖమ్మం జిల్లా యాదవ సంఘం నాయకులు దివంగత కీర్తిశేషులు చిత్తారు శ్రీహరి యాదవ్ 13వ వర్ధంతి కార్యక్రమం వైరా మండలం అష్టగుర్తి గ్రామంలో ఘనంగా జరిగింది.



అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ తదితర యాదవ ప్రముఖులు చిత్తారు శ్రీహరి యాదవ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదవుల సమస్యల పరిష్కారానికి కృషి చేసిన గొప్ప మహానాయకుడు, వారి ఆశయ సాధనకు మనమంతా కృషి చేయాల్సిన అవసరం ఉందని, యాదవులంతా ఏకమైతే మనకు రాని పదవి అంటూ ఉండదని, మన యాదవుల కోసం ఏదో ఒకటి చేయాలని ప్రతిసారి, ప్రతి సందర్భంలో శ్రీహరి అనేవాడని వక్తలు గుర్తు చేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో తెల్లబోయిన రమణ, బమ్మిడి శ్రీనివాస్, లింగరాజు యాదవ్, రాచబంటి వంశీ, దుద్దుకూరి చందర్రావు, చిత్తారు నాగరాజు, వాకదాని కోటేశ్వరరావు చిత్తారు పుల్లయ్య యాదవ్, చెప్తారు మల్లేశం బొమ్మ వెంకటేశ్వర్లు, చిత్తారు కృష్ణయ్య చిత్తారు నాగేశ్వరరావు, గుమ్మ కృష్ణమోహన్ వీరభద్రం, కన్నె పైన రవి యాదవ్ మేడిదల మల్లేశం, మొరి మేకల కోటయ్య నన్నెబోయిన పద్మ, బండారు ప్రభాకర్, చిత్తారు గోవిందు, చిర్ర సూర్యనారాయణ, కంచర్ల నాగేశ్వరరావుమరియు తదితరులు పాల్గొన్నారు.

# రెండు తలల పాము (శిఖండి) ని ఫారెస్ట్‌సిబ్బందికి అప్పగింత..



ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 7 (అక్షరంన్యూస్)

తల్లాడలోని ముస్లిం బజార్ లో రెండు తలల పాము (శిఖండి), సంచరిస్తుంది. ఈ పాము , స్థానికులు తల్లాడ మాజీ వీడిసి చైర్మన్ దగ్గుల శ్రీనివాసరెడ్డి కంటపడింది. దీంతో శ్రీనివాసరెడ్డి స్థానికుల సహకారంతో శిఖండిని పట్టుకొని అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. దీంతో వెంటనే అటవీ శాఖ తల్లాడ రేంజ్ అధికారి ఉమా ఆదేశాల మేరకు బీట్ ఆఫీసర్ డి సైదులు వచ్చి శిఖండిని బస్తాలో భద్రపరిచి తీసుకెళ్లారు. రెండు తలల సెకండ్ ని అడవిలో వదిలివేయనున్నట్లు రేంజర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట స్థానికులు నన్నేసా, జానీ, రాము తదితరులు ఉన్నారు.

# సంక్రాంతి నాటికి మద్దులపల్లి మార్కెట్ నిర్మాణం పూర్తి..

### మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథబాబు.

### పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ దయాకర్ రెడ్డి తో కలిసి పనుల పరిశీలన..



ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 7 (అక్షరంన్యూస్)

ఖమ్మం రూరల్ : సంక్రాంతి నాటికి మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ నిర్మాణం పూర్తవుతుందని ఆ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథబాబు పేర్కొన్నారు. తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డితో కలిసి శనివారం మార్కెట్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మంత్రి పొంగులేటి ఆదేశాలతో పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. అత్యాధునిక హంగులతో నాణ్యత ప్రమాణాలతో మార్కెట్ అందుబాటులోకి రానుందని పేర్కొన్నారు. మార్కెట్ శాఖ, ఇంజనీరింగ్ అధికారులు నిర్మాణ పనులపై పూర్తి దృష్టిసారించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రూరల్ మండల అధ్యక్షుడు కల్లెం వెంకట్ రెడ్డి, అంబటి సుబ్బారావు తదితరులు ఉన్నారు.

# సైబర్ నేరగాళ్ల వాళ్లకు చిక్కిన విశ్రాంత ఉద్యోగి

ఖమ్మం/ వైరా డిసెంబర్ 7 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లా వైరాలో ఓ విశ్రాంతి ఉద్యోగి సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కుకున్నారు రూ 15 లక్షల సొమ్మును తన బ్యాంకు ఖాతా నుంచి సైబర్ నేరగాళ్ల ఖాతాకు బదిలీ చేశారు. ఆ తర్వాత బంధువులకు తెలియడంతో వెంటనే బాధితుడు ఊటుకూరు నరసింహారావు వైరా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు శుక్ర శనివారాల్లో ఈ సైబర్ నేరగాళ్లు బెదిరింపులతో విశ్రాంతి ఉద్యోగి ఊటుకూరు నర్సిరావును భయంతో తీవ్ర ఆందోళన చెందారు. నరసింహారావు 13వ వార్డు హెచ్ పి పెట్రోల్ బంకు సమీపంలో అద్దెకు ఉంటున్న విశ్రాంతి ఉద్యోగి ఈ నేరగాళ్లకు బాధితుడయ్యాడు ఊటుకూరు నరసింహారావు ఉమ్మడి వరంగల్ జిల్లా కమలాపురం లోని ఓ పేపర్ బోర్డులో ఉద్యోగ పనిచేసి రిటైర్డ్ అయి పెట్రోల్ సమీపంలో నివాసం ఉంటున్నాడు నరసింహారావుకు శుక్రవారం మధ్యాహ్నం వాట్సాప్ ఫోన్ కాల్ వచ్చింది. తాము ఢిల్లీ ఎయిర్ పోర్ట్ నుంచి ఫోన్ చేస్తున్నామని మేము సిబిఐ అధికారులమని బెదిరించారు. మీరు ఐదు టిక్కెట్లు విమానం ఇక్కట్లు బుక్ చేశారని ఎక్కడికి వెళ్తున్నారని ప్రశ్నల మీద ప్రశ్నలు వేశారు.

ఈ విషయం తేడాగా ఉందని మేము సిబిఐ అధికారులకి ఫిర్యాదు అందిందని వాట్సాప్ కాల్ చేసిన వ్యక్తి బెదిరించాడు. ఆ వెంటనే వీడియో కాల్ లోకి వచ్చిన మరో ముగ్గురు కలిసి నరసింహారావుతో మాట్లాడి బెదిరింపులకు పాల్పడ్డారు వీడియో కాల్ లో ఉన్న అగంతకులు నరసింహారావుకు కనిపించకుండా జాగ్రత్త తీసుకున్నారు నరసింహారావు మాత్రం అగంతకులకు కనిపించారు మీ దగ్గర హవాలా డబ్బు ఉందని మీరు మోసంతోనే హవాలా వ్యాపారం చేస్తున్నారని సుప్రీంకోర్టు నుంచి మేరకు సమన్లు వచ్చాయని మిమ్మల్ని అరెస్టు చేయాల్సి ఉంటుందని బెదిరించారు. మిమ్మల్ని అరెస్టు చేయకుండా విచారించాలంటే సుప్రీంకోర్టు సమన్లు మేరకు రూ పదిహేను లక్షలను సుప్రీంకోర్టు ఆడిట్ విభాగానికి జమ చేయాలని ఆదేశించారు.

ఈ విషయాన్ని కానీ మీ బంధువులకి స్నేహితులకు పోలీసులకు ఇతరులకు ఎవరికి చెప్పినా వెంటనే అరెస్ట్ చేస్తాము అని బెదిరించడంతో నరసింహారావు భయపడ్డాడు శుక్రవారం మాదిరిగానే శనివారం కూడా సైబర్ నేరగాళ్లు నర్సింగ్ రావు ఇదే విధంగా వీడియో కాల్ చేసి బెదిరించారు. కోల్కత్తాలోని



బంధన్ బ్యాంకు లోని రామా ఎంటర్ప్రైజెస్ ఖాతాలో రూ 15 లక్షలు జమ చేయాలని లేనట్లయితే అరెస్ట్ చేస్తామని బెదిరించారు. తీవ్ర ఆందోళనకు గురైన నరసింహారావు భయకంపుతుడై శనివారం మధ్యాహ్నం వైరాలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెయిన్ బ్రాంచ్ లో ఉన్న తన ఖాతాలోంచి సైబర్ కేటుగాళ్లు ఆదేశించిన ఖాతా నెంబర్ కు రూ 15 లక్షలు ఆన్లైన్ బదిలీ చేశారు మళ్లీ మరో ఐదు లక్షలు బదిలీ చేయాలని సైబర్ నేరగాళ్లు బెదిరింపులు దిగారు. ఆ తర్వాత కొంతసేపటికి తమకు ఇంటికి వచ్చిన బంధువులకు చెప్పి వణికిపోతూ భయంతో ఈ విషయాన్ని తెలిపాడు వెంటనే బంధువులు ధైర్యం చెప్పి వైరా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు వైరా పోలీసులు కేసు నమోదు చేసి రాష్ట్ర సైబర్ క్రైమ్ విభాగానికి బదిలీ చేశారు.

# మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 07 / అక్షరం న్యూస్ :

మహిళల్లో స్వయం ఉపాధిని పెంపొందించేలా ప్రభుత్వం చొరవ చూపుతుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జువ్వాడి ఇందిరా రావులు అన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా శనివారం నార్సింగి మున్సిపాలిటీలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభోత్సవ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం సంతోషంగా ఉందన్నారు. గత పాలకులు మహిళలకు జీవనోపాధి కల్పించడంలో విఫలమయ్యారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఎంతో ప్రాధాన్యతను ఇస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో టీయూఎఫ్ఐడీసీ చైర్మన్ చల్లా నరసింహ రెడ్డి, నార్సింగి మున్సిపల్ కమిషనర్ కృష్ణ మోహన్ రెడ్డి, నార్సింగి మున్సిపల్ చైర్మన్ నాగపూర్ణ శ్రీనివాస్, వైస్ చైర్మన్ విజయ్ బాబు , కౌన్సిలర్లు, అమరేందర్ రెడ్డి, ఉషారాణి, ప్రవళిక కిరణ్, గండిపేట్ మండల్ అధ్యక్షులు కె. అశోక్ యాదవ్, మాజీ ఎంపీపీ తలారి మల్లేష్, పాపిరెడ్డి, ఏ.ఎం.సి చైర్మన్ కోట వేణు గౌడ్, కిరణ్ యాదగిరి, కైరంకొండ వినోద్, కె.రాము, ప్రదీప్, మస్రత్ జాను, పాల్గొన్నారు.




# వాహనాలకు నంబర్ ప్లేట్ తొలగించిన, ఏర్పడకుండా సగం నంబర్లు తొలగించిన కేసులు తప్పవు.

### సిరిసిల్ల రూరల్ సి.ఐ మొగిలి.

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /నవంబర్ -08(అక్షరం న్యూస్ )

వాహనాలకు నంబర్లు తొలగించిన,ఏర్పడకుండా మార్ఫింగ్ చేసిన చట్ట రీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ముస్తాబద్ పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీ సమయంలో నంబర్ ప్లేట్ కనపడకుండా తొలగించబడిన వాహనదారునిపై చీటింగ్ కేసు నమోదు చేయడం జరిగిందని సి.ఐ మొగిలి తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ముస్తాబాద్ ఎస్.ఐ తన సిబ్బందితో వాహనాల తనిఖీ చేస్తుండగా మహేంద్ర బొల్లెరో వాహనం యొక్క నెంబర్ ప్లేట్ ను ఏర్పడకుండా రెండు అక్షరాలను తీసేసి నా వాహనం వస్తుండగా డ్రైవర్ కొంచెం దూరంలో పోలీస్ వారిని చూసి ఆపి వాహనంను అక్కడే వదిలి పెట్టి పారిపోయాడని తెలిపారు

ఎస్.ఐ ఆ వాహనం తనిఖీ చేసి సిజ్ చేయగా,వాహన నెంబర్ ప్లేట్ ను ఏర్పడకుండా అక్షరాలు తీసేసి నడుపుతు పారిపోయిన డ్రైవర్ పై చీటింగ్ కేసు నమోదు చేసి విచారిస్తున్నాము అని తెలిపారు.వాహనదారులు జిల్లాలో నెంబర్ లేకుండా కానీ నంబర్ ప్లేట్ ఏర్పడకుండా ఏదైనా అడ్డుపెట్టిన, సగం నంబర్లు తొలగించి వాహనం నడిపితే చీటింగ్ కెసులు నమోదు చేయడం జరుగుతుందని సిరిసిల్ల రురల్ సి.ఐ మొగిలి ఒక ప్రకటనలో తెలిపారు .



# బీఆర్ఎస్ పోరాట ఫలితంగానే తెలంగాణకు ఏడు నవోదయ విద్యాలయాలు..

### బీఆర్ఎస్ లోక్‌సభ పక్ష మాజీ నేత నామ నాగేశ్వరరావు

ఖమ్మం /తల్లాడ డిసెంబర్ 7( అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్రానికి ఏడు నవోదయ విద్యాలయాలు మంజూరు కావటం
బీఆర్ఎస్ పోరాట ఫలితమేనని
బీఆర్ఎస్ లోక్‌సభ పక్ష మాజీ నేత నామ నాగేశ్వరరావు స్పష్టం చేశారు. తెలంగాణకు 21 నవోదయ విద్యాలయాలను మంజూరు చేయాలని తాము కోరితే కేంద్రం ఏడు నవోదయ విద్యాలయాలను మాత్రమే మంజూరి చేసిందన్నారు. ఈ మేరకు శనివారం లోక్‌సభ పక్ష మాజీ నేత, ఖమ్మం మాజీ ఎంపి ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలన సౌలభ్యం కోసం, ప్రజల సౌకర్యార్థం 2016 సంవత్సరంలో కొత్త జిల్లాలు ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనలు అనుసరించి నూతనంగా ఏర్పడిన జిల్లాలో నవోదయ విద్యాలయాలు ఏర్పాటు చేయాలని 17వ లోక్‌సభ లో నామ కేంద్ర మంత్రులకు లేఖలు రాయడంతో పాటు పలుమార్లు పార్లమెంట్ సమావేశాల్లో ప్రత్యేకించి మాట్లాడటం, ప్రశ్నలు కూడా సంధించిన సందర్భాన్ని మాజీ ఎంపీ నామ గుర్తు చేశారు. నూతన జిల్లాలు ఏర్పాటుకు ముందు రాష్ట్రం లో కేవలం 9 జిల్లాల్లోనే నవోదయ విద్యాలయాలు ఉండేవని మిగిలిన జిల్లాల్లో కూడా నవోదయ విద్యాలయాలు మంజూరు కావాలని ఆ సమయంలోనే సీఎం కేసీఆర్ కూడా ప్రధానికి లేఖ రాశారని నామ గుర్తుచేశారు.

లిపార్లమెంట్ సాక్షిగా తెలంగాణ గళం వినిపించిన నామలి

పార్లమెంట్ కు ఎన్నిక అయిన నాటి నుండే తెలంగాణ గళం వినిపించిన నామ అందులో భాగంగా 2019 లోక్‌సభలో బోధన సిబ్బంది రిజర్వేషన్ బిల్లు-2019 పై చర్చ సందర్భంగా కూడా నవోదయ విద్యాలయాలు ఏర్పాటు చేయాలని కోరానని గుర్తు చేశారు. 2022 మార్చిలో నూతనంగా ఏర్పడిన జిల్లాలకు నవోదయ విద్యాలయాలు ఏర్పాటు చేయాలని పార్లమెంట్ ఆవరణలోని గాంధీ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేసిన విషయం ఈ సందర్భంగా గుర్తు చేశారు. కొత్త జిల్లాలు ఏర్పడి ఏళ్లు గడుస్తున్నప్పటికీ ఇంకా నూతన జిల్లాలలో కేంద్రీయ, నవోదయ విద్యాలయాలు ఏర్పాటు జరగలేదని అందుకే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం తోపాటుగా ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, రాజన్న సిరిసిల్లా, జగిత్యాల, పెద్దపల్లి, వరంగల్ రూరల్, జనగాం, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, సూర్యపేట, యాదాద్రి భువనగిరి,




మహబూబ్‌నగర్, వనపర్తి, జోగులాంబ గద్వాల, వికారాబాద్, మెడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాల్లో నవోదయ విద్యాలయాల ఏర్పాటు కోసం పలుమార్లు కోరడం జరిగిందన్నారు.

నవోదయ విద్యాలయం ఏర్పాటు ద్వారా వెనుకబడిన ప్రాంతాల విద్యాభివృద్ధి..

ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నవోదయ విద్యాలయం ఏర్పాటు వలన రాష్ట్రంలోనే అత్యధిక షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు జనాభా కలిగిన ఈ జిల్లాలో గిరిజనుల అక్షరాస్యత స్థాయి పెరుగుతుందని, అక్కడి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి రావడం తో పాటు అన్ని వర్గాల విద్యార్థులకు మరింత ప్రయోజనకరంగా ఉంటుందని నామ పేర్కొన్నారు. అంతే కాకుండా సింగరేణి, హెవీ వాటర్ ప్లాంట్, నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వంటి సంస్థల ఉద్యోగుల పిల్లలకు నాణ్యమైన విద్య అవసరమని, కొత్త విద్యాలయాలతో విద్యారంగ అభివృద్ధి సులభమవుతుందని తెలిపారు. ఈ నవోదయ విద్యాలయాల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసి, విద్యార్థులకు అందుబాటులోకి తెస్తే గ్రామీణ, గిరిజన ప్రాంత ప్రతిభావంతుల్కైన విద్యార్థులకు పెద్ద ప్రోత్సాహం లభిస్తుందని నామ అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం మంజూరైన కొత్త ఏడు నవోదయ విద్యాలయాలతో రాష్ట్రంలో వాటి మొత్తం సంఖ్య 16కి చేరిందన్నారు.

# గంజాయి, డ్రగ్స్ వాడకుండా,యువత మంచి మార్గం లో వెళ్ళాలి

**-కరీంనగర్ ఫిల్మ్ మేకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో**
**-చొప్పదండి బాలుర ఉన్నత పాఠశాల లో జరిగిన**
**-గంజాయి డ్రగ్స్ నివారణ సదస్సు**
**-ఫిల్మ్ మేకర్స్ అసోసియేషన్ సభ్యుల నాటక ప్రదర్శన లు అందరినీ**
**-ఎంతో ఆకట్టుకున్నాయి, ఆలోచింప చేసేలా వున్నాయి.**






చొప్పదండి /కరీంనగర్,డిసెంబర్ 07 (అక్షరం న్యూస్ )

సమాజంలో విశృంకలంగా వ్యాపిస్తున్న డ్రగ్స్, గంజాయి ను అరికట్టాలనే ఉద్దేశంతో ఫిలిం మేకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కరీంనగర్ వారు ఉద్యమం తలపెట్టడం జరిగింది.దానిలో భాగంగా శనివారం రోజు చొప్పదండి లోని ప్రభుత్వ బాలుర పాఠశాల లో డ్రగ్స్ అవేర్ నెస్ ప్రోగ్రాం ను చేశారు .

ఇందులో భాగంగా ర్యాలీ, నాటికలు, పాటలు ప్రదర్శించి విద్యార్థులకు డ్రగ్స్, మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్ధాల మీద అవగాహన కల్పించారు.

అలాగే ఈ కార్యక్రమం లో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్ సేవించటం వలన ఎన్నో అనర్ధాలు జరుగుతున్నాయని, రోడ్డు ప్రమాదం లకి గురి అయి చని పోవటం కూడా జరుగుతున్నదని, కుటుంబాలు ఆర్థికంగా దివాలా అవుతున్నాయని, కావున వీటికి దూరంగా ఉండాలని అన్నారు.

ఈ కార్యక్రమములో దీక్షితులు,ప్రొఫెషన్ అండ్ ఎక్సైజ్ సూపర్ ఇండెంట్ కరీంనగర్ శ్రీనివాస్ రావు, మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ, కమిషనర్ నాగరాజు , మున్సిపల్ వైస్ చైర్మన్ విజయలక్ష్మి, మాజీ జడ్పీటీసీ సాంబయ్య,మండల విద్యాధికారి శ్రీనివాస్, హెడ్ మాస్టర్ రాజిరెడ్డి, , మండల పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి ఫిలిం మేకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కరీంనగర్ అధ్యక్షులు దూడం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ముమ్మాడి బ్రహ్మచారి , కోశాధికారి పోతు సత్యం, ఉపాధ్యక్షురాలు సునీత రెడ్డి, కార్యదర్శులు రామ్ మొగిలోజి,మరియు సుమతి , సంఘ సభ్యులందరూ పాల్గొన్నారు.

ఈయొక్క అవగాహనా కార్యక్రమం లో ఫిల్మ్ మేకర్స్ అసోసియేషన్ కరీంనగర్ సభ్యులు వివిధ రకాల నాటకాల ను ప్రదర్శించారు. ఈయొక్క నాటకాలలో గంజాయి, డ్రగ్స్, మందు పదార్థాలను సేవించటం ద్వారా జరిగే అనార్ధాలను, ఆర్థికంగా కుటంబములు ఎదుర్కొనే సమస్యలను, యువకులు, విద్యార్థులు తమ భవిష్యత్ ను ఏ విదంగా నాశనం చేసుకుంటున్నారని, రోడ్డు ప్రమాదం లలో యువకులు గాయల పాలు, మృతి చెండటం జరుగుతుందని తెలిపే నాటక ప్రద్రర్షణలు విద్యార్థులను, ఉపాధ్యాయులను, అందరినీ ఎంతగానో ఆకట్టుకుని, ఆలోచింప చేసే విదంగా వున్నాయి.

ఈయొక్క అవగాహనా సదస్సు లో నాటకం లు ప్రదర్శించిన వారు మొట్టే సంపత్, బ్రహ్మం , శ్రీను, రాం మొగిలోజి రజిత ,రోహిత్ కుమార్ , దేవి లు, రంజిత్ వేముల యాంకర్ గా వ్యవహరించారు.
నాటిక
ప్రసాద్ పుదరి
ప్రసాద్ నంగునూరి
రీతిక
అనిల్ చొప్పరి
సాయిని రంజిత్ లు,
మార్పు నాటిక లో ఉన్నవారు
పోతు సత్యం , సునీత రెడ్డి,
దూలం తిరుపతి,
సుమతి,
రోహిత్ లు చేసిన నాటక ప్రదర్శన లు అందరినీ ఆకట్టు కున్నాయి.

# చొప్పదండి పట్టణం లో గంజాయి కట్టడికి పోలీసులు, ఎక్సయిజ్ అధికారులు ద్రుష్టి పెట్టాలి

**-గంజాయి నివారణ అవగాహనా సదస్సులో**
**-మాజీ జడ్పీటీసీ ఇప్పనపెల్లి సాంబయ్య పోలీసులకు హితవు**

చొప్పదండి /కరీంనగర్,డిసెంబర్ 07( అక్షరం న్యూస్ )
చొప్పదండి పట్టణం లో శనివారం రోజున గంజాయి నివారణ కై అవగాహన సదస్సును చొప్పదండి పట్టణం లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో జిల్లా ఎక్సయిజ్ శాఖ -ఫిల్మ్ మేకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కరీంనగర్ వారు నిర్వహించారు.ఈ కార్యక్రమం కి అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో పాల్గొన్న చొప్పదండి మాజీ జడ్పీటీసీ మాట్లాడుతూ గంజాయి,డ్రగ్స్,మత్తు పదార్తములు వాడటం వలన ఎన్నో అనర్థములు జరుగుతున్నాయని, విద్యార్థులు, యువకులు వీటిని సేవించటం వలన తమ బంగారు భవిష్యత్ ని నాశనం చేసుకుంటున్నారని, తల్లి దండ్రులు, పెద్ద వారు కూడా వీటికి బానిసలు అయి తమ కుటుంబాలని చిన్నాభిన్నము చేసుకుంటున్నారని, ఆర్థికంగా కూడా ఎంతో నష్టపోతున్నారని అన్నారు.అదే విదంగా చొప్పదండి పట్టణం లో ఈయొక్క గంజాయి నివారణ విషయం లో ఎందుకో చొప్పదండి పోలీసులు, ఎక్సయిజ్ పోలీసులు కొంత శ్రద్ధ పెట్టట్లేదు అని అనిపిస్తుంది అని సాంబయ్య అన్నారు. ఎందుకు ఈ మాట అంటున్నాను అంటే గత మూడు సంవత్సరాలనుండి చొప్పదండి పట్టణం లో ఎన్నో రోడ్డు ప్రమాదం లు జరుగుతున్నాయని, ముఖ్యం గా చొప్పదండి నడి బొడ్డున గత రెండు సంవత్సరాలనుండి బైక్ ప్రమాదం లలో 17 నుండి 22 సంవత్సరాల వయస్సు గల యువకులు చనిపోయిన సంఘటన లు వున్నాయని, మరి ఈయొక్క గంజాయి కట్టడి లో పోలీసులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో అర్ధం కావట్లేదు అని ఆయన అన్నారు. ముఖ్యం గా గత కొన్ని నెలల క్రితం చొప్పదండి పట్టణం లోని సాయిబాబా గుడి క్రాసింగ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం లో ముగ్గురు 19 సంవత్సరాల యువకులు చనిపోవటం జరిగిందని అన్నారు. ఈవిదంగా యువకులు చనిపోతే వారి కుటుంబాలకు ఎంతో లోటు అని, వారి కుటుంబాలకు వారి జీవిత కాలం వారు మోయలేని భారం అని అన్నారు. కావున ఇకనుంచి అయినా చొప్పదండి పట్టణ పోలీసులు, ఎక్సయిజ్ పోలీసులు గంజాయి కట్టడి పై ద్రుష్టి పెట్టాలని, ఎంతటి వారు అయినా శాంతి భద్రత విషయం లో రాజీ పడకూడదని అన్నారు.అదే విదంగా నిన్న హైదరాబాద్ లో జరిగిన పోలీస్ డిపార్ట్మెంట్ మీటింగ్ లో ముఖ్యమంత్రి మాటలను సాంబయ్య గుర్తు చేస్తూ ముఖ్యమంత్రి అన్నట్టు ఫ్రెండ్లీ పోలీసులు అంటే మంచి వారికే పోలీసులు ఫ్రెండ్లీ గా వుండాలని, అంతే కానీ ఫ్రెండ్లీ పోలీసులు అంటే అందరికీ ఫ్రెండ్లీ గా ఉండమని కాదు అని అన్నట్టు, నిజంగానే సంఘ విద్రోహ శక్తులకు, చెడు కార్యకలాపాలు చేసే వారి పట్ల పోలీసులు కఠినం గా వుండాలని, ఎవరైనా తప్పు చేయాలనీ అనిపిస్తే భయం పుట్టేలా పోలీసులు ఉండాలని అన్నారు. అదే విదంగా చొప్పదండి పట్టణం లో అర్ధరాత్రి వరకు దాబాలు ఓపెన్ చేసే వుంటున్నాయి అని, అర్ధరాత్రి కూడా యువకులు మద్యం ను ఈ దాబాల్లో సేవించే అవకాశం ఉంటుందని, కావున పోలీసులు ఈ యొక్క దాబాల లలో ఎవరూ మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని, అర్ధరాత్రి వరకు ఉండకుండా చర్యలు తీసుకోవాలి అని అన్నారు.

ఈయొక్క బాలుర ఉన్నత పాఠశాల మైదానం లో కూడా రాత్రుళ్ళు మద్యం సేవిస్తున్నారని, మద్యం సీసాలు మైదానం లో పగులగొడుతున్నారని, కొన్ని రోజుల క్రితం ఇదే పాఠశాల గది తలుపులు రాత్రి పగులగొట్టారని అన్నారు.

శాంతి భద్రత ల విషయం లో కఠినంగా ఉండాలని సాంబయ్య అన్నారు.

ఫిర్యాదుల విషయం లో కూడా ఏదయినా గొడవ జరిగినప్పుడు దాడిలో గాయపడ్డ వ్యక్తి ఫిర్యాదు ఇచ్చిన తర్వాత దాడి చేసిన వ్యక్తి కూడా ఫిర్యాదు ఇవ్వటం తో అప్పుడప్పుడు ఏదయినా దాడిలో గాయపడ్డ వ్యక్తికీ అన్యాయం జరుగుతుందని, ఇటువంటి విషయం లలో పోలీసులు ఆచీ తూచీ సమగ్ర మైన విచారణ చేసి ఫిర్యాదు లు తీసుకుని కేసు నమోదు చేయాలని అన్నారు.

ఏదయినా గొడవలో దాడి చేసిన వ్యక్తి కూడా తాను కేసు నుంచి ఎలా తప్పించుకోవాలనే ఉద్దేశం తో రాజకీయ నాయకులను ఆశ్రయించి, రాజకీయ నాయకులతో పోలీసు అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చి తమపై కేసు కాకుండా చూసుకుంటున్నారని సాంబయ్య అన్నారు. కావున పోలీసులు ఎవరి ఒత్తిళ్లకు రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు అస్సలు గురి కాకుండ ఉండాలని అన్నారు.

అదేవిదంగా ఈయొక్క అవగాహనా సదస్సులో గంజాయి, డ్రగ్స్ నివారణకు నాటకా ప్రదర్శన లు చేసిన ఫిల్మ్ మేకర్స్ వెల్ఫ్.ర్ అసోసియేషన్ సభ్యుల ప్రదర్శన లు ఎంత గానో ఆకట్టుకున్నాయని, గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్తములు సేవించటం, తీసుకోవటం వలన జరిగే దుష్పరిణామములను కళ్ళకు కట్టినట్లు చూపెట్టినారు అని ఇప్పనపెల్లి సాంబయ్య అన్నారు.



## అప్పులబాధతో ఉరివేసుకొని వ్యక్తి మృతి

**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/డిసెంబర్ 7/అక్షరం న్యూస్:**
ఎల్లారెడ్డి మండలం వెల్లుట్ల గ్రామానికి చెందిన యామగంగారాం( 46) కొన్నిరోజుల క్రితం తన కూతురికి పెళ్లి చేసి కొంతస్థలం కొనుగోలుచేశాడునెలరోజుల క్రి తం తన కూతురు ఇంటికి రాగ ఈనెల6న ఆమెనుతనఅత్తగారిఇంటివద్దవదిలి వద్దా మని ఆయన భార్య వెళ్లగా ఇంట్లో ఎవరూ లేనిది చూసి అప్పుల బాధతో అప్పులు తీ ర్చలేననుకొని జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు భార్య నాగమణి ఫిర్యాదు మేరకు కేసు న మోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పట్టణ ఎస్ఐ బొజ్జ మహేష్ తెలిపారు

# క్షేత్ర స్థాయి డాటా సేకరణలో పొరపాట్లు జరగొద్దు

**ఇందిరమ్మ ఇండ్ల యాప్ పై అధికారులు పూర్తి అవగాహన ఉండాలి.**
**ఈ నెల 20 లోగా దరఖాస్తుల డాటా సేకరణ పూర్తి చేయాలి**
**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**మండల అధికారులకు ఇందిరమ్మ ఇండ్ల యాప్ పై శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**





ఖమ్మం /తల్లాడ డిసెంబర్ 7( అక్షరంన్యూస్)
ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా క్షేత్ర స్థాయి డాటా సేకరణలో పొరపాట్లకు తావులేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో తహసీల్దార్లు, ఎంపిడివో లు, ఎంపీవోలు, మునిసిపల్ కమిషనర్ లకు ఇందిరమ్మ ఇండ్ల యాప్ పై ఏర్పాటుచేసిన శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని, అధికారులకు అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం ఒక బృహత్తర కార్యక్రమమని, తరతరాలుగా కుటుంబంలో మార్పు తెచ్చే కార్యక్రమమని అన్నారు. రొటీన్ కార్యక్రమంలా భావన వద్దని, ఒక పేదవారికి శాశ్వత ఇంటి హక్కు ఇస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.దరఖాస్తుల పరిశీలనలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కుటుంబం బిపిఎల్ కేటగిరి కి చెందినదై ఉండాలని, లబ్దిదారు స్వంత స్థలం కానీ, ప్రభుత్వం అందించిన స్థలం కానీ కల్గి ఉండాలన్నారు. లబ్దిదారు సదరు గ్రామం, యుఎల్బి లో నివాసం కల్గి ఉండాలన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల్లో సూచించిన మార్గదర్శకాల మేరకు ప్రాధాన్యత క్రమం చూపాలన్నారు. పేర్లు, ఇంటి నెంబర్లు, డాక్యుమెంట్ల నమోదులో స్పెల్లింగ్ తప్పులు దొర్లకుండా ఖచ్చితమైన డాటా పొందుపర్చాలన్నారు. ఏ ఏ ఆధారాలు తనిఖీ చేయాలో, ఏవి పొందుపర్చాలో పూర్తి అవగాహన ఉండాలన్నారు.దరఖాస్తుదారులకు ముందస్తుగా సమాచారం ఇచ్చి, ఏ ఏ వివరాలు, ఆధారాలు సిద్ధంగా ఉంచుకోవాలో అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామ పంచాయతీ, వార్డు కార్యాలయాల్లో ఇట్టి ఫ్లెక్సీలు ప్రదర్శించాలన్నారు. ముందస్తుగా రోజువారి, వారం వారి షెడ్యూల్ రూపొందించి, విస్తృత ప్రచారం చేయాలని ప్రజల్లో షెడ్యూల్ చేరుకునేలా చూడాలని అన్నారు. ప్రతి రోజు కనీసం 30 దరఖాస్తుల పరిశీలన పూర్తయ్యేలా లక్ష్యం పెట్టుకోవాలని, ఈ దిశగా లక్ష్య సాధనకు కార్యాచరణ చేయాలని కలెక్టర్ తెలిపారు. ఆయా ప్రాంతాల్లో నెట్ వర్క్ బాగా ఉన్న సర్వీస్ ప్రొవైడర్ ను ఎంచుకొని, నెట్ వర్క్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. లక్ష్యాలను ప్రతిరోజూ మానిటరింగ్ చేయాలని కలెక్టర్ అన్నారు. శిక్షణ పొందిన మండల అధికారులు, వెంటనే తమ తమ మండలాలకు చేరుకొని క్షేత్ర స్థాయి అధికారులకు శిక్షణ ఇవ్వాలని, క్షేత్ర స్థాయి దరఖాస్తుల పరిశీలన శనివారం నుండే ప్రారంభం అవ్వాలని కలెక్టర్ తెలిపారు.శిక్షణ లో ఇడిఎం దుర్గాప్రసాద్, యాప్ ఇష్టలెషన్, యాప్ ఉపయోగ విధానం, లైవ్ ఉదాహరణ లతో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, డిఆర్వో రాజేశ్వరి, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, ఆర్డీవోలు నర్సింహారావు, ఎల్. రాజేందర్, హౌజింగ్ ఇఇ శ్రీనివాసరావు, తహశీల్దార్లు, ఎంపిడివో లు, మునిసిపల్ కమీషనర్లు, ఎంపీవోలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన విద్యార్థులకు చదువు, నాణ్యమైన భోజనంతో పాటు పరుపులు, దిండ్లు



భద్రాచలం డిసెంబర్ 7( అక్షరంన్యూస్)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న ఆశ్రమ పాఠశాల, వసతి గృహాల్లో చదువుతున్న గిరిజన విద్యార్థులకు చదువు, నాణ్యమైన భోజనంతో పాటు వారికి మంచాలతో పాటు మెత్తనైనా పరుపులు, దిండ్లు అందించడంతో పాటు అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ అన్నారు. శనివారం తన చాంబర్ లో 50 ఆశ్రమ పాఠశాలలు మరియు13 వసతి గృహాలకు పరుపులు, దిండ్లు సరఫరా చేయుటకు టెండర్ బాక్స్ తెరిచి టెండర్ ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలకు, వసతి గృహాలకు పరుపులు, దిండులు సరఫరా చేయడానికి భద్రాచలం, ఖమ్మం, నల్గొండ, హైదరాబాద్, అదిలాబాద్ నుండి పదిమంది ఏజెన్సీదారులు టెండర్లు దాఖలు చేశారని, టెండర్లలో చూపిన రేట్లు కాక అతి తక్కువ ధర కోడ్ చేసిన ఏజెన్సీలకు పరుపులు, దిండులు సరఫరా చేయడానికి కమిటీ సభ్యుల సమక్షంలో ఆమోదించడం జరిగిందని, టెండర్ సమయంలో చూపిన పరుపులు, దిండులు మాత్రమే ఆశ్రమ పాఠశాలలకు, వసతి గృహాలకు సరఫరా చేయాలని, నాసిరకమైన పరుపులు, దిండ్లు సరఫరా చేసినట్లు మా దృష్టికి వస్తే ఏజెన్సీలను రద్దు చేయడమే కాక శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, డిఎంజిసిసి సమ్మయ్య, భద్రాచలం ఏటిడిఓ ఇంచార్జ్ నరసింహారావు, దమ్మపేట ఏటిడిఓ చంద్రమోహన్, ఇల్లందు ఏటిడివో రాధమ్మ, డిఈ హరీష్ సిబ్బంది వెంకటరమణ, అశోక్, ఏజెన్సీల యజమానులు తదితరులు పాల్గొన్నారు.



# సంస్కృతి, సాంప్రదాయాలు ప్రతిబింబించేలా స్టాల్స్ ఏర్పాటు



ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్



భద్రాచలం డిసెంబర్ 07 (అక్షరం న్యూస్)

గిరిజన తెగలకు సంబంధించి సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా స్టాల్స్ ఏర్పాటు చేసి వారి కళాకృతులు అమ్మకాలు చేసుకొని జీవనోపాధి పెంపొందించుకోవడానికి మ్యూజియంను అన్ని హంగులతో తయారు చేయడానికి జరుగుతున్న పనులు ఈనెల చివరికి పూర్తి చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శనివారం ఐటీడీఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియం అభివృద్ధికి జరుగుతున్న పనులు, మట్టి నిర్మాణాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసి గిరిజనుల ఆచార, వ్యవహారాలు సంస్కృతి ,సంప్రదాయాలు మరియు వారి యొక్క సాంప్రదాయకమైన గిరిజన వంటకాలు తయారుచేసి మ్యూజియం తిలకించడానికి వచ్చే యాత్రికులకు అందించడానికి నిర్మాణం చేపడుతున్న కుటీరాలు, పిల్లలు సరదాగా ఆడుకోవడానికి క్రీడాస్థలం ఏర్పాట్ల పనులు మరియు బోటింగ్ సౌకర్యం కొరకు పనులు తొందరగా పూర్తి చేయాలని అన్నారు. యాత్రికులు గిరిజనులకు సంబంధించిన వివిధ కళాకృతులతో సెల్ఫీలు, ఫోటోలు దిగడానికి ప్రత్యేకంగా హాలు ఏర్పాటు చేయాలని, అలాగే బయటివారు మ్యూజియం వచ్చే జనాలకు వివిధ రకాల ఆహార పదార్థాలు అమ్మకాలు జరుపుకోవడానికి వారికి సపరేటుగా స్టాల్స్ ఏర్పాటు చేయాలని, మ్యూజియం వెనుక భాగాన వెదురు యొక్క ప్లాంటేషన్ నిర్మాణం చేపట్టాలని అన్నారు. అలాగే గిరిజనుల యొక్క పాతకాలపు వేటాడే వస్తువులను మరియు ఆర్చరీ, ఇతర వస్తువులు చిన్నపిల్లలు ఆడుకోవడానికి అణువుగా ఉండేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. భక్తులకు సులభంగా తెలిసే విధంగా మ్యూజియం ఎంట్రెన్స్ నుండి మ్యూజియం వరకు పూర్తిస్థాయిలో విద్యుత్ లైట్లు అమర్చాలని చూపరులకు కనువిందు కలిగేలా మ్యూజియంను అందంగా తీర్చిదిద్దాలని ఆయన అన్నారు. అనంతరం ట్రైబల్ మ్యూజియంను సందర్శించి యాత్రికులకు అనుకూలంగా ఉండేలా గిరిజన వంటకాలు తయారు చేసే మట్టితో కట్టే వంట ఇల్లు, ప్లాంటేషన్ ఏర్పాట్లు, కూర్చోవడానికి కుర్చీలు, సోఫాలు, పిల్లలు ఆడుకునే ఆట వస్తువుల ఏర్పాట్ల పరిసరాలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఎఫ్ డి సి ఉదయ్ కుమార్, డి ఈ హరీష్, గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాస్, మ్యూజియం ఇంచార్జ్ వీరాస్వామి, మట్టి, వెదురుతో వివిధ స్టాల్స్ ఏర్పాటు చేసే డిజైనర్లు శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా శక్తి భవనాలకు స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్.



భద్రాచలం డిసెంబర్ 07 (అక్షరం న్యూస్)

మహిళా శక్తి భవన సముదాయాల నిర్మాణం కోసం లక్ష్మీదేవిపల్లిలోని ఇల్లందు క్రాస్ రోడ్ లో కేటాయించిన స్థలాన్ని శనివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీర్ శ్రీనివాస్ రావును అక్కడ చేపట్టబోయే నూతన భవన నిర్మాణ అంచనాలను అడిగి తెలుసుకున్నారు. మహిళా శక్తి భవనాలకు రూ 5. కోట్ల వ్యయ అంచనాలను రూపొందించినట్లు తెలిపారు. అత్యంత విశాలమైన భవనాన్ని ఏర్పాటు చేయాలని అధికారుల ఆదేశించారు. మహిళా శక్తి భవనాలు అందుబాటులోకి వస్తే స్వయం సహాయక సంఘాలకు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. కలెక్టర్ వెంట పంచాయతీ రాజ్ ఏఈ శివలాల్,సిబ్బంది శ్రీనివాస్ తదితరులు ఉన్నారు..

## సోలార్ యూనిట్ల ఏర్పాటుకు అనువైన గిరిజనుల పంట పొలాలను గుర్తించాలి



భద్రాచలం డిసెంబర్ 07 (అక్షరం న్యూస్)

పీఎం కుసుమ పథకాన్ని స్వయం సహాయక సంఘాల మహిళలను భాగస్వామ్యం చేస్తూ తెలంగాణ ప్రభుత్వం సోలార్ విద్యుత్ యూనిట్లను నెలకొల్పడానికి అనువైన గిరిజనుల పంట పొలాలను గుర్తించాలని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ సెక్రెటరీ డి.ఎస్ లోకేష్ కుమార్ అన్నారు. శనివారం హైదరాబాదు నుండి తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ సెక్రెటరీ శరత్ తో కలిసి తెలంగాణ రాష్ట్రంలోని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇందిరా మహిళా శక్తి పథకం కింద స్వయం సహాయక మహిళా గ్రూపులకు సోలార్ విద్యుత్ యూనిట్లను అనువైన ప్రదేశాలలో సబ్ స్టేషన్ల దగ్గరగా ఉన్న గిరిజన భూములలో మెగావాటి విద్యుత్ ప్లాంటుకు ఏర్పాటుకు స్థలాలను గుర్తించాలని అన్నారు. మెగా వాట్ విద్యుత్ ప్లాంట్ నిర్మాణానికి మహిళలకు 90% బ్యాంకు రుణం లభిస్తుందని, 10 శాతం లబ్ధిదారుల వాటా ఉంటుందని, మెగా వాట్ ప్లాంట్ నుంచి ఏడాదికి సగటున 15 లక్షల యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి అవుతుందని, సంవత్సరానికి 45 లక్షల రూపాయలు ఆదాయం వస్తుందని, ప్లాంట్ నిర్వహణ బ్యాంకు రుణం వడ్డీలు కలిపి సుమారు 20 లక్షలు ఖర్చులు పోను మరో 25 లక్షలు మిగులుతాయని ఆయన అన్నారు. ఈ మెగా విద్యుత్ ప్లాంట్ల వలన పర్యావరణ పరిరక్షణతో పాటు గిరిజన గ్రామాలలో విద్యుత్ సౌకర్యం గిరిజన రైతుల పంట పొలాలకు సరిపడా విద్యుత్ అందించి రెండు పంటలు పండించడానికి దోహదపడవచ్చని అందుకు సంబంధిత ప్రాజెక్ట్ అధికారులు మీ పరిధిలోని గిరిజన గ్రామాలలో పోడు పట్టాలు అందించిన గిరిజన రైతుల కుటుంబాలలోని మహిళా సభ్యులు స్వయం సహాయక బృందాలలో గనక ఉంటే కనీసం నాలుగు ఎకరాల పొలం ఉంటే తప్పనిసరిగా మెగా సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. మహిళా సభ్యులకు సొంత పొలాలు ఉండాలని ఫారెస్ట్ వివాదాలు ఉన్న పొలాల జోలికి వెళ్లొద్దని, అవసరమైతే సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు అనువైన భూమిని లీజుకు అయిన తీసుకొని ఏర్పాటు చేయాలని అన్నారు. సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు వలన ఆ గ్రామాలలోని నిరుద్యోగులైన యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని అన్నారు. మారుమూల గిరిజన గ్రామాలలో విద్యుత్ సౌకర్యం కల్పించడానికి ఈ మెగా విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు ఎంతో ప్రాముఖ్యమని దీని వలన ఫారెస్ట్ వారి ఎటువంటి అడ్డంకులు ఉండవని అన్నారు. ఐటీడీఏ పరిధిలోని గిరిజన గ్రామాలలో పోడు భూములకు సంబంధించి కనీసం 1000 ఎకరాలైన సేకరించి మెగా సౌర విద్యుత్ ప్లాంట్ నిర్మాణం చేపట్టి గిరిజన రైతులకు గిరిజన గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించడానికి వెసులుబాటు కలుగుతుందని అన్నారు. అనంతరం పిఓ బి. రాహుల్ మాట్లాడుతూ ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు ఐదు ఎకరాలు ఇచ్చిన గిరిజన రైతులను వైల్డ్ లైఫ్ ఉన్న దగ్గర భూములను అలాగే ఎస్ హెచ్ జి గ్రూపులో ఉన్న మహిళలను గుర్తిస్తామని, నీటి సౌకర్యం సరిగా లేక పంటలు పండని భూములు, బీడు భూములు గుర్తించి వారంలో నివేదికలు సమర్పిస్తామని ఆయన సెక్రెటరీ కి తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఏపీవో పవర్ ఏఈ మునీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి దొంగ విధానాలతోనే మణిపూర్‌లో మళ్లీ హింస

మణిపూర్ లో ఆదివాసీలకు రక్షణ కల్పించకపోతే బిజెపి పతనం ఖాయం

మాజీ ఎంపీ మీడియం బాబురావు




భద్రాచలం డిసెంబర్ 07 (అక్షరం న్యూస్)

భద్రాచలం పట్టణంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సమావేశం గౌరీ నాగేశ్వరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎంపీ మీడియంలో మాట్లాడుతూ ఇంఫాల్ బీజేపీ పాలనలో మణిపూర్ జాతి ఘర్షణలతో రావణకాష్టంలా రగులుతోందని, అక్కడి పరిస్థితి నానాటికీ దిగజారుతోందని, అస్సాంను ఆనుకుని వున్న సరిహద్దు జిల్లా జిరిబామ్‌లోని హమార్ గ్రామంపై సాయుధ మూకలు దాడి చేసి 31 ఏళ్ల కుకీ మహిళపై- కాల్పులు జరిపి, ఆ తర్వాత సజీవ దహనం చేసిన కిరాతకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దాడులను వెంటనే అరికట్టాలని బిజెపి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకి హెచ్చరిక చేశారు. ఈ ఘటన తాజాగా వెలుగులోకి వచ్చిందని, కుకీలు నివసించే ఈ గ్రామంపై కొందరు సాయుధ దుండగులు గురువారం రాత్రి 9 గంటల సమయంలో దాడి చేసి బీభత్సం సృష్టించారని అన్నారు. గంట సేపు విచ్చలవిడిగా కాల్పులు జరిపారని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఆ రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరిచి అక్కడ ప్రజలను కాపాడే విధంగా చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. పలు ఇండ్లను తగలబెట్టారని, భయభ్రాంతులైన స్థానికులు ప్రాణాలు అరచేత పెట్టుకుని సమీపంలోని అడవుల్లోకి పరుగులు తీశారన్నారు. స్థానిక హెర్మోన్ ద్యూ ఇంగ్లీష్ జూనియర్ హైస్కూలులో టీచర్‌గా పనిచేస్తున్న జో సాంగ్కిమ్‌ను సాయుధులు తుపాకీతో కాల్చివేశారని, అనంతరం సజీవ దహనం చేశారని ఇట్లాంటి బిజెపికి తగిన బుద్ధి చెప్పాలని లౌకిక శక్తులందరూ ఏకం కావాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇండిజినస్ ట్రైబల్ లీడర్స్ ఫోరమ్ (ఐటిఎల్ఎఫ్) తెలిపింది. కాల్పుల్లో జో సాంగ్కిమ్ తొడకు గాయమైందని, ఆమెను సజీవంగా ఇంటిలో వేసి తగలబెట్టారని ఆమె భర్త ఎన్‌గర్థన్‌సాంగ్ ఆవేదనతో చెప్పారు. దాడి, విధ్వంసం జరిగిన మాట నిజమేనని , అయితే ఎవరూ చనిపోయినట్టు సమాచారం లేదని, అయినా దీనిపై దర్యాప్తు జరుపుతామని సీనియర్ పోలీస్ అధికారి తెలిపారు. సజీవ దహనానికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో రోజంతా వైరల్ అయిందని, కాలిబూడిదైన మహిళ మృతదేహాన్ని పట్టుకుని కొందరు మహిళలు ప్రదర్శన చేస్తున్న దృశ్యాలు ఆ వీడియోలో స్పష్టంగా కనిపిస్తున్నాయన్నారు. మహిళ మృతి చెందిందా అనేది నిర్ధారించేందుకు ఫోరెన్సిక్ నిపుణుల బృందాన్ని గ్రామానికి పంపినట్లు అధికారులు తెలిపారు. ఆ మహిళను సజీవ దహనం చేయడానికి ముందే నాలుగు నుంచి ఎనిమిదేండ్ల వయసున్న తమ ముగ్గురు పిల్లలను, తల్లి దండ్రులు అక్కడి నుంచి తప్పించుకున్నారు. శుక్రవారం సొంత ఇంటిలో కాలిపోయి వున్న ఆమె మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఐటిఎల్ఎఫ్ తెలిపింది. ఈ దాడిలో 17 ఇళ్లు, మూడు దుకాణాలకు దుండుగులు నిప్పుపెట్టారని పేర్కొంది.. 'కాలిపోయిన అవశేషాలను' కొందరు మహిళలు మోస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. 2023 మే నుంచి మణిపూర్‌లో కొనసాగుతున్న జాతుల వైరంలో ఇప్పటివరకూ 250 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. 60 వేల మందికిపైగా నిరాశ్రయులయ్యారు. ఇప్పటికీ ప్రధాని ఆ రాష్ట్రాన్ని సందర్శించనేలేదు. అల్లర్లను నివారించకుండా ఆజ్యం పోస్తున్న సిఎం బీరేన్‌సింగ్‌ను మార్చే ప్రయత్నం కూడా చేయలేదు. వెంటనే ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు సున్నం గంగ, మడివి రమేష్, పాయం నరసింహారావు, సోయం జోగారావు, కుంజా శ్రీను, దుబ్బ గోవర్ధన్ ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## తడి, పొడి చెత్త డంపింగ్ యార్డులో వేసే విధంగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ బి. రాహుల్



భద్రాచలం డిసెంబర్ 07 (అక్షరం న్యూస్)

భద్రాచలం పట్టణం వార్డులలో సేకరిస్తున్న తడి చెత్త, పొడి చెత్త వేరువేరుగా సేకరించి కొత్తగా నిర్మాణం చేసిన డంపింగ్ యార్డులోనే వేసే విధంగా గ్రామపంచాయతీ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ బి. రాహుల్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. శనివారం భద్రాచలంలోని మనుబోతుల చెరువు దగ్గర కొత్తగా నిర్మాణం చేపట్టి పూర్తయిన డంపింగ్ యార్డ్ ను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే పేరు గాంచిన శ్రీ సీతారామచంద్ర స్వామి కొలువై ఉన్న భద్రాచలానికి, ఇతర జిల్లాల నుండే కాకుండా వివిధ రాష్ట్రాల నుండి ప్రతిరోజు భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారని, అటువంటి దేవస్థానం ఉన్న మన భద్రాచలం ఎప్పుడు పరిశుభ్రంగా ఉండే విధంగా చూడవలసిన బాధ్యత సంబంధిత గ్రామపంచాయతీ సిబ్బందిపై ఉన్నందున, ఎప్పటికప్పుడు చెత్తని సేకరించి ఎక్కడపడితే అక్కడ పడేయకుండా డంపింగ్ యార్డులోనే వేసే విధంగా చూడాలని, గ్రామపంచాయతీ అధికారులు ప్రతిరోజు గ్రామపంచాయతీ సిబ్బంది ఉదయం, సాయంత్రం తప్పనిసరిగా వార్డులలో తిరిగి చెత్తని ఏ విధంగా సేకరిస్తున్నది, సంబంధిత ఈవో, జూనియర్ పంచాయతీ సెక్రెటరీ, ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని ,ఏమాత్రం నిర్లక్ష్యం వహించిన చెత్త అత్యధిక శాతం పేరుకుపోయే అవకాశం ఉండి దోమలు ప్రబలి అంటువ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున భద్రాచలం పట్టణంలోని మరియు వార్డులలోని డ్రైనేజీలలోని పూడికను ఎప్పటికప్పుడు తొలగిస్తూ ఉండాలని ఆయన అన్నారు. అలాగే డంపింగ్ యార్డ్ కు తరలించిన పొడి చెత్త రీసైక్లింగ్ చేయాలని, తడి చెత్త ట్రఫర్ లో వేసి ఎండబెట్టి పౌడర్ చేసి వంట చెరుకు కోసం ఉపయోగించే విధంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. గ్రామపంచాయతీ పరిధిలో తడి చెత్త ,పొడి చెత్త సేకరణ విషయంలో సిబ్బంది అలసత్వం వహించకుండా ప్రతిరోజు సేకరించే విధంగా సిబ్బంది ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే ముక్కోటి ఏకాదశి దగ్గర పడుతున్నందున గ్రామ పంచాయతీకి సంబంధించిన పనులు ఏమైనా ఉంటే త్వరగా పూర్తిచేయాలని, భద్రాచలం కు వచ్చే భక్తులకు మాత్రం ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చెత్త సేకరణ విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నివాస గృహం దగ్ధమై నిరాశ్రయులైన కుటుంబానికి ఆర్థిక సాయం

భద్రాచలం డిసెంబర్ 07 (అక్షరం న్యూస్)

విద్యుత్ త్ షార్ట్ సర్క్యూట్ వల్ల తన యొక్క నివాస గృహం దగ్ధమైపోయి నిరాశ్రయులైన కూరం ప్రశాంత్ కుటుంబానికి ఐటీడీఏ ట్రైబల్ రిలీఫ్ ఫండ్ నుంచి ఆర్థిక సహాయం అందించడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శనివారం తన ఛాంబర్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దుమ్ముగూడెం మండలం, నారాయణపేట గ్రామంకు చెందిన కూరం ప్రశాంత్ తన కున్న కొద్దిపాటి పొలంలో వ్యవసాయం మరియు కూలి పనులు చేసుకుంటూ తన కుటుంబాన్ని పోషించుకునేవారాని, తన రోజువారి కూలీ పనులు మరియు వ్యవసాయం చేసుకోవడానికి పొలం పనులకు వెళ్ళగా అనుకోకుండా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన ఇల్లు పూర్తిగా దగ్ధమై కుటుంబం అంతా నిలువ నీడ లేక నిరాశ్రయులైనరని ఆయన అన్నారు. తమ కుటుంబానికి మరియు పిల్లలకు ఇల్లు కట్టుకోవడానికి తన వద్ద ఆర్థిక స్తోమత లేదని, తన కుటుంబాన్ని ఆదుకోవాలని అర్జీ పెట్టుకోగా, ఐటీడీఏ ట్రైబల్ రిలీఫ్ ఫండ్ నుంచి 25 వేల రూపాయల చెక్కును కురం ప్రశాంత్ కు అందించి వసతి ఏర్పాటు చేసుకోవాలని పిఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడి అగ్రికల్చర్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## మోడల్ పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్

భద్రాచలం డిసెంబర్ 07 (అక్షరం న్యూస్)

గిరిజన విద్యార్థుల విద్యాభ్యాసం అభివృద్ధి కొరకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి నందున 10వ తరగతి వరకు చదివి పై చదువులు చదవడానికి ఇబ్బందులు పడుతున్న విద్యార్థుల కొరకు అనేక వసతి సౌకర్యాలతో మోడల్ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణం త్వరలో చేపట్టడం జరుగుతుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శనివారం కృష్ణ సాగర్ లోని గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల పరిధిలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాన్ని మోడల్ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణం కొరకు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజన విద్యార్థులు పదో తరగతి వరకు చదివి ఇంటర్ చదవకుండా పాలిటెక్నిక్ కోర్సు చేయడానికి సరియైన పాలిటెక్నిక్ మన జిల్లాలో లేనందున పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు కృషివలన ఇక్కడ మోడల్ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ కళాశాల మంజూరు అయిందని, కానీ ప్రస్తుతం ఈ కళాశాల మణుగూరులో నడుస్తుందని, ఇక్కడ కళాశాల నిర్మాణం చేపట్టడానికి ప్రభుత్వ భూమి 10 ఎకరాల అవసరం ఉన్నందున రెవెన్యూ వారితో సర్వే చేయించగా 10 ఎకరాల స్థలం ఒక దగ్గర దొరకలేదని అందువలన కళాశాల నిర్మాణానికి జాప్యం జరిగిందని, ప్రస్తుతం గురుకులం కళాశాల దగ్గర ఉన్న సిబ్బంది నివాసగృహాలు పురాతనమై కూలిపోయే స్థితిలో ఉన్నందున వాటిని పూర్తిస్థాయిలో కూలగొట్టి సిబ్బంది క్వార్టర్స్ ను వేరే దగ్గర నిర్మాణం చేపట్టి ఇక్కడ ఉన్న పది ఎకరాల ప్రభుత్వ భూమిలో అన్ని రకాల సౌకర్యాలతో రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం పనులు అతి త్వరలో చేపట్టి నిర్మాణం పూర్తి కాగానే మణుగూరులో ఉన్న కళాశాలను ఇక్కడ షిఫ్ట్ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. అనంతరం గురుకుల కళాశాల విద్యార్థులతో మాట్లాడుతూ కళాశాలలో మెనూ ప్రకారం పౌష్టికారమైన ఆహారము అందుతున్నది లేనిది తెలుసుకున్నారు. విద్యార్థులు క్రీడల పట్ల ఎక్కువగా మక్కువ చూపుతున్నందున విద్యార్థుల ఆట తీరును గమనించి అన్ని రకాల క్రీడలకు సంబంధించిన క్రీడా పరికరాలను అందజేస్తానని, విద్యార్థులు ఇష్టమైన క్రీడలలో పాల్గొని రాష్ట్రస్థాయిలోనే కాక అంతర్జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొని పథకాలు సాధించి కళాశాలకు, జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తీసుకొని రావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, కళాశాల ప్రిన్సిపాల్ దేవదాస్, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ నాగ ముని నాయక్, పాలిటెక్నిక్ కళాశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609